జి.వి.రెడ్డి అండ్ కో (రజి.)
H.O. గోపాలపురం. తూ.గో.జిల్లా.
బొల్లి వగైరా దీర్ఘచర్మవ్యాధులకు ప్రత్యేక చికిత్స
250 శాస్త్రీయ తీయర్వేదౌషధములు లభించును
కేటలాగు సలహాలకు నేడే వ్రాయండి
బ్రాంచి: గాంధి నగర్, విజయవాడ-3.

ఆంధ్రపత్రిక

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మి జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2.

Regd. No. M. 5745 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 175

ఆదివారం 27-9-1964 ★★★ THE ANDHRAPATRIKA (WEEKLY EDITION) MADRAS 8 పుటలు : 13 పైసలు

వచ్చేప్రణాళికక్రింద పరిశ్రమల అభివృద్ధికార్యక్రమాలు: వివిధరాష్ట్రాలలో సర్వే

జాతీయ ఆర్థిక పరిశోధనా సంస్థచే నిర్వహణ: ఇప్పటికి 2 రాష్ట్రాల్లో సమాప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రాలకు సంబంధించిన పరిశ్రమల అభివృద్ధికార్యక్రమాలను రూపొందించే సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ ఆర్థికప్రయోగపరిశోధనా సంస్థ 'సర్వే'లు ప్రారంభించింది.

రాష్ట్రంలో పరిశ్రమలవ్యవస్థపై ఈ 'సర్వే' కృషి కేంద్రీకరించబడుతుంది. వచ్చే ప్రణాళికలో జాతీయ ఉత్పత్తి, లక్ష్యాలు, ప్రాంతీయ వాంఛలు, ద్రవ్యాధారాల వినియోగాలు, సహసంబంధాల ఏర్పాటు మొదలైన అంశాలను అన్నింటిని దృష్టిలోపెట్టుకొని కొత్తపరిశ్రమలను ఏర్పాటు చేయడానికివున్న అవకాశాలనుగూడా వీరు పరిశీలిస్తారు.

ఇటువంటి సర్వేలు మద్రాసు, మహారాష్ట్ర రాష్ట్రాలలో ఇప్పటికే పూర్తి అయినవి. గుజరాత్‌లో త్వరలో ప్రారంభించబడుతుంది.

వివిధరాష్ట్రాలలో సాంకేతిక–ఆర్థిక సంబంధమైన సర్వేలను ఈ సంస్థ ఇంతకుపూర్వమే పూర్తిచేసింది. ఆ నదులోయల అభివృద్ధిని పురస్కరించుకొని తగు సిఫార్సులుగూడా చేసింది.

ఆయారాష్ట్రాలు తమ తమ రాష్ట్రాలు తాలూకు అభివృద్ధి కార్యక్రమాలను రచించుకొనడంలో ఈ సిఫార్సులను దృష్టిలోపెట్టుకొని వ్యవహరిస్తున్నట్లు తెలుస్తున్నది. (నా ఫే న్)

లెక్చరర్ల జీతాల అభివృద్ధి నిధులు

చాగ్లా దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కళాశాల ఉపాధ్యాయులకు పెంచిన వేతనస్కేళ్ళను యివ్వటానికి విశ్వవిద్యాలయ విరాళాల సంఘం సమకూర్చిన నిధులను కొన్నిచోట్ల కళాశాలల అభివృద్ధి పనులకు మళ్ళించబడుతున్నట్టు వచ్చిన వార్తపై అది 'విభ్రాంతిని గొల్పుతున్న ఘోరమైన విషయ' మని విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా విన్న వ్యాఖ్యానించారు.

కొన్నికళాశాలలు ఈ విధంగా నిధులను మళ్ళించి, ఆ లెక్చర్లను ఆ డబ్బు పూర్తిగా తీసుకున్నట్టు రసీదులపై సంతకాలు పెట్టమంటున్నాయనే సంగతి నిజమేనా అని రాజ్యసభలో శ్రీ ఏ. డి. మణీ ప్రశ్నించారు.

ఈ విషయాలను తాను విన్నామని, ఆ విధంగా జరగకుండా ఎలా నిరోధించబడుతుందో తనకు తెలియటంలేదని శ్రీ చాగ్లా అన్నారు.

కాశ్మీర్ శాసనసభ

అక్టోబర్‌లో సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: పార్లమెంటులోని కాంగ్రెస్ పక్ష కార్యవర్గం ఇవ్వాళ కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ అరెస్టుగురించి ఆ రాష్ట్రం హోం మంత్రి డి. పి. ధార్‌తో చర్చ జరిపారు.

గంటన్నరసేపు జరిగిన ఈ సమావేశానికి శ్రీయుతులు గుల్జారీలాల్ నందా, టి. టి. కృష్ణమాచారి, ఎం. సి. చాగ్లా, మహావీర త్యాగికూడా హాజరైనారు. శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశం రహస్యమైనదనీ, కనుక పత్రికలవారికి చెప్పేదేమీలేదనీ, సోషలిస్టు ప్రతినిధి ఒకరు అనంతరం అన్నారు.

కార్యవర్గ సభ్యులు శ్రీ ధార్‌ను గుచ్చిగుచ్చి ఎన్నో ప్రశ్నలు అడిగినట్లు వేరే తెలిసింది. కొంతమంది బక్షీ అరెస్టును తీవ్రంగా విమర్శించారట కూడాను.

శ్రీ ధార్ ఇంకా రెండుమూడు రోజులు ఇక్కడ ఉంటారనుకొంటున్నారు.

ప్రధానమంత్రి, దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ ధార్ జరిపిన చర్యలదృష్ట్యా ప్రభుత్వంలో ఉన్నతస్థాయినికూడా ఇవ్వాళ ఈ విషయం ఆలోచించబడినట్లు తెలిసింది.

శ్రీ ధార్ ఇవ్వాళ మళ్ళీ శ్రీ లాల్‌బహదూర్‌ను కలుసుకొన్నారు. ఇది రెండవసారి. సదరీ రియాసత్ కాశ్మీర్ శాసనసభ సమావేశాన్ని రద్దుచేయటంలో గల సాధక బాధకాలను వారు చర్చించినట్లు తెలిసింది.

శ్రీ ధార్ శ్రీ స్వరణ్ సింగ్‌నుకూడా కలుసుకొని మాట్లాడారు.

ఇదిట్లా వుండగా, బక్షీని బలపరుస్తున్న 16 మంది కాశ్మీర్ శాసనసభ్యులుకూడా ఇవ్వాళ పలువురు పార్లమెంటు సభ్యులను కలుసుకున్నారు. వారు రేపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రజగోపాలన్‌ను కలుసుకోనున్నారు.

పోతే కాశ్మీర్ ప్రధాని గులాం సాదిక్ శాసనసభ వచ్చేవారం ప్రారంభంలో తిరిగి సమావేశమవుతుందని నేడు శ్రీనగర్‌లో ప్రకటించారు.

ప్రస్తుతం దక్షిణ అమెరికా రాజ్యాలలో పర్యటిస్తున్న ఫ్రాన్స్ అధ్యక్షుడు జనరల్ డిగాల్ ఈ 21వ తేదీన వెనిజూలా రాజధాని కరకాస్ చేరుకున్నప్పుడు, అక్కడ సిమాన్ బొలివర్ ఆలయంవద్ద తమను చూడవచ్చిన వేలాది జనాన్ని చూచి ఆయన చెయ్యి వూపుతున్న దృశ్యం (—యు. పి. ఐ.)

బియ్యం రవాణా నిర్బంధాలు లేవు

ఆంధ్ర ముఖ్యమంత్రి స్పష్టీకరణ: దక్షిణరాష్ట్ర ఆహారమంత్రుల సభ

మద్రాసు, సెప్టెం 26: ఆంధ్రప్రదేశ్ నుండి తక్కిన దక్షిణాది రాష్ట్రాలకు బియ్యం రవాణాపై, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆధికారికంగాగానీ, అనధికారికంగాగానీ ఎలాంటి నిర్బంధాలు విధించలేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

నేడిక్కడ జరుగనున్న దక్షిణాది రాష్ట్రాల ఆహారశాఖమంత్రుల సమావేశానికి హాజరయ్యే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి యిక్కడికి వచ్చారు.

పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఆయన యింకా ఇలా అన్నారు: "బియ్యానికి గరిష్ఠధరల నిర్ణయసభకం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిజాయితీతో పని చేస్తున్నది. ప్రతివక్కలవారి ప్రవారఫలితంగా బియ్యం విషయంలో "కృత్రిమమైనకొఱత" ఏర్పడినది. వినిమయదారులుకూడా బియ్యం నిల్వచేసుకుంటున్నారు."

దక్షిణాదిరాష్ట్రాల ఆహారశాఖమంత్రుల సమావేశానికి హాజరయ్యేనిమిత్తము కేంద్ర ఆహారశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడా ఢిల్లీనుండి నేటిఉదయం యిక్కడికి వచ్చారు. పత్రికావిలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, కేంద్రప్రభుత్వము ఆహారధాన్యాలకు రేషనింగ్‌ను ప్రవేశపెట్టినంతమాత్రాన ఆహారసమస్య పరిష్కారంకాదనీ, ప్రజలందరికీ తమవాటా ఆహార ధాన్యాలు అభించేందుకు వీలుగా రేషనింగ్‌తోపాటు 'కుటుంబ కార్డు' లనుకూడా జారీచేయవలసి వుంటుందని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఆహారమంత్రుల సమావేశానికి హాజరయ్యే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖ మంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డికూడా వచ్చారు.

ఆంధ్రమంచి పట్నాన్ని బియ్యాన్ని మద్రాసు రాష్ట్రంలోని వ్యాపారులు ఎక్కువ ధరలకు కేరళకు ఎగుమతి చేస్తున్నారన్న వార్తలు వినవస్తున్నాయి. ఈ విషయంపై గూడా ఈ సందర్భంలో కొంత చర్చజరిగినట్లు భావించబడుతున్నది.

మద్రాసు, మైసూరు మొదలైన రాష్ట్రాలకు సెప్టెంబరు, అక్టోబరు నెలలో తాను సరఫరా చేయగల బియ్యం విషయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్వమే ప్రకటించివుంది. ఇప్పుడు ఆ సరుకు రవాణా వ్యవహారంపైగూడా మంతనాలు జరిగినట్లు తెలియవస్తున్నది.

బ్యాంకి ఋణాలు

కొత్త వడ్డీరేట్లపై రిజర్వుబ్యాంకి వివరణ

బొంబాయి, సెప్టెంబరు 26: రిజర్వుబ్యాంకి షెడ్యూల్డ్ బ్యాంకులకు కోటా పద్ధతిపై అప్పులు యివ్వడం బదులు నాటి ఆర్థిక, ఋణాది స్థితిగతులకు (లిక్విడిటీ పొజిషన్) వడ్డీరేట్లు ముడిపెట్టే పద్ధతిని అమలుపరుస్తూ రిజర్వుబ్యాంకి నిన్న సాయంకాలం ప్రకటనచేసింది.

బ్యాంకు మొత్తం వగడు, రిజర్వుబ్యాంకు తదితరబ్యాంకుఖాతాలలోవున్న మొత్తం, ప్రభుత్వపు సెక్యూరిటీల రూపేణా వున్నమొత్తం, నేటినుంచి రిజర్వుబ్యాంకి, స్టేట్‌బ్యాంకులలో తీసుకొన్న అప్పు మొత్తం తీసివేస్తే మిగిలేదే 'లిక్విడిటీ పొజిషన్' అనే ఒక వివరణ చెయ్యబడింది.

నికరం లిక్విడిటీ, డిమాండుల యబిలిటీలలో నూటికి 28 వంతులు లేక అంతకుమించి వుంటే బ్యాంకిరేటు ప్రకారం (నూటికి ఐదు వంతులు) రిజర్వుబ్యాంకినుంచి వరవతి లభించగలదు. నికరం లిక్విడిటీ నిష్పత్తిలో నూటికి ఒక్కవంతు తగ్గితే వడ్డీరేటు నూటికి ఆరవంతు పెరుగుతుందని రిజర్వుబ్యాంకి ప్రకటనలో కలదు.

బళ్ళారిలో అల్లరి మూకపై పోలీసు కాల్పులు

ఇద్దరి మృతి: కర్ఫ్యూను ఉల్లంఘించి ఆహారధాన్యాల గిడ్డంగిని లూటీచేసిన ఫలితం

బెంగుళూరు, సెప్టెంబరు 26:

బళ్ళారి పట్టణములో గతరాత్రి అల్లరికి దిగిన జనసమూహాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఇద్దరు చనిపోయారనీ, మరొకరు గాయపడ్డారనీ ఇక్కడి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

అల్లరిగుంపు, గతరాత్రి 8 గంటలనుండి 10 గంటలకాలముపాటు విధించబడిన కర్ఫ్యూను ఉల్లంఘించి, ఆహారధాన్యాల గిడ్డంగిని లూటీచేస్తుండినట్లు, అర్ధరాత్రి సమయంలో పోలీసులు కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది.

డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ నిన్న ఇక్కడినుండి హుటాహుటిన బళ్ళారికి బయలుదేరివెళ్లారు. ఇక్కడినుండి అదనపు సాయుధపోలీసు దళాలను బళ్ళారికి పంపారు.

లూటీలు జరుగుతున్నాయన్న వార్తలు అందినవరువాత బళ్ళారిలోని డిప్యూటీకమిషనరు కర్ఫ్యూను విధించారు. త్వరలో ఇతర జిల్లాలనుండి సాయుధ పోలీసుదళాలు బళ్ళారికి వస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ నిన్న చెప్పారు.

బళ్ళారిలో నిన్న పగలు లూటీలు, అల్లర్లు జరిగినందున అసిస్టెంట్ కమిషనర్ (ఎక్స్‌అఫీషియో ఫస్టుక్లాస్ మేజస్ట్రేటు) 5 మంది, అంతకుమించి ఒకచోట చేరడాన్ని నిషేధిస్తూ 144 వ సెక్షన్‌క్రింద ఉత్తర్వును జారీచేశారు. ఈ ఉత్తర్వు 7 రోజులపాటు అమలులో వుంటుంది.

ఒక్క బళ్ళారిలో తప్ప మైసూరురాష్ట్రమంతటా పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. బెంగుళూరు, మైసూరు, బళ్ళారి, సిర్పిపట్టణాలలో 'భారత్ బంద్' సందర్భంగా పోలీసులు మొత్తం 129 మందిని అరెస్టుచేశారు. చాలా పట్టణాలలో ప్రతిపక్షాలైన వామపక్షాలవారి హర్తాల్ పిలుపుకు ప్రజలు ఏమంతగా సుముఖతను చూపలేదని తెలుస్తున్నది.

బెంగుళూరులో నిషేధపుత్తర్వును ఉల్లంఘిస్తూ ఊరేగింపును జరిపేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు నిమ్ముచేశారు. శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ శివప్ప, ప్రతిపక్షానికి చెందిన శాసనసభ్యుడు శ్రీ కృష్ణగార్లతో సహా 36 మందిని పోలీసులు అరెస్టుచేశారు. కొందరు దుండగులు పోలీసులపై రాళ్లు రువ్వి హోటళ్లలోని కిటికీలను నగులగొట్టారు.

బళ్ళారిలో నిన్నపగలు, 'భారత్ బంద్' సందర్భంగా అల్లరికిదిగిన ప్రదర్శనలపై పోలీసులు రెండుసార్లు భాష్పవాయువును ప్రయోగించారు. లాఠీఛార్జీ కూడా జరిపారు. 18 మందిని కస్టడీలోకి తీసుకున్నారు. ప్రదర్శకులు పోలీసులపై రాళ్లురువ్విన ఫలితంగా పోలీసు సూపరింటెండెంటు, ఇద్దరు కానిస్టేబుల్స్ గాయపడ్డారు.

నిన్న కొందరు రవుడీలు ఒక చౌడిపోతాలూకు గిడ్డంగిని దౌర్జన్యంగా తెలివారనీ, మరొక గిడ్డంగిని కూడా లూటీచేయడానికి ప్రయత్నించగా పోలీసులు భాష్పవాయువును ప్రయోగించారని, దరిమిలా జనసమూహము చెదరిపోయిందని తెలుస్తున్నది.

గతరాత్రి బళ్ళారిలో పోలీసులు రెండు చోట్ల కాల్పులు జరిపారు. ఒకవ్యక్తి కాల్పులకు గురై అక్కడికక్కడే మరణించాడు.

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి ఉల్లంఘనలు

నిరంతర సంఘటనలు: భారతప్రభుత్వ ఆందోళన: పాక్ హైకమీషనర్‌తో చర్చించే యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: కాశ్మీర్ సరిహద్దున పాకిస్తానీ సేనలు యుద్ధవిరమణ శ్రేణిని ఉల్లంఘించటం నానాటికీ హెచ్చుతూవుండటమూ, కాల్పులు నిరంతరం జరుగుతూవుండటమూ ఆందోళనకరంగా వున్నదని రక్షణమంత్రి వై. బి. చవాన్ అన్నారు.

ఈ సంఘటనలను ఎప్పటికప్పుడు అక్కడి సమితి పరిశీలకులదృష్టికి తెస్తున్నామనీ, అయినా పాకిస్తాన్ కమీషనరుతోకూడా వీటి విషయం మాట్లాడవలసివున్నదనీ మంత్రి అన్నారు.

శ్రీ డి. తెంగడిసావధాన్ ప్రతిపాదనకు సమాధానమిస్తూ శ్రీ చవాన్ ఈ నెల 17 వ జరిగిన ఒక సంఘటన వివరాలు తెలియజేశారు. ఒక ఉద్యోగి, నలుగురు సైనికులతో మహనీ దళం ఒకటి పూంచ్‌కి వైబుతిలోను 8½ మైళ్ళదూరంలో వుండగా ఈ సంఘటన జరిగింది. పాకిస్తానీలు యుద్ధవిరమణశ్రేణి దాటి దాదాపు 1000 గజాలు చొచ్చుకువచ్చి, పాంచుండి మనవారిపై దాడిచేశారు. అదే సమయంలో శ్రేణిఅవతల నాలుగుచోట్లనుంచి మనచౌకీలు రెండింటిపైన మధ్యరకం మరతుపాకులతో కాల్పులు జరిపారు. మనసైనికులు ముగ్గురు హతులైనారు. ఉద్యోగి కనుపించలేదు. బహుశా వారు ఖైదీగా పట్టుకువి వుంటారు. మనది ఒక స్టెన్‌గన్, రెండు రైఫిళ్ళు మందుగుండు సామాను కూడా పోయాయి.

మనవాళ్లు పాకిస్తానీసైనికులపిద్దరిని హతమార్చారు. వారిలో ఒకడు సైనికుడు, మరొకడు రజాకార్. వారివద్ద రెండు చేతిబాంబులు, 5 స్టెన్‌మాగజీన్లుగల ఒక పంచీ దొరికింది. యుద్ధవిరమణ ఉల్లంఘనాన్నిగురించి ఫిర్యాదు చేయటం అయింది. ప్రధాన సైనికపరిశీలకుని నిర్ణయం రావలసివుంది.

ఇటువంటి సంఘటనలు ఇక సంభవించకుండా నివారిస్తున్నామని అడుగా శ్రీ చవాన్ తొలుత పేర్కొన్నవిధంగా సమాధానమిచ్చారు.

మరో ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఆయన, సమితి పరిశీలకులసంఖ్య పెంచాలని మనం కోరామనీ, ఆప్రకారం జరిగిందనీ చెప్పారు.

ప్రపంచాన్ని కలచివేస్తున్న చైనా ప్రచ్ఛన్న యుద్ధం

ఆసియా శాంతికి తీరనిముప్పు: లోక్‌సభలో స్వరణ్ సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:

ఇతరదేశాల్లో విప్లవాత్మకయుద్ధాన్ని ప్రేరేపిస్తూను, అణుయుద్ధంయొక్క ప్రకాస్తిని చాటుతూను చైనా ఒక కొత్తరకపు ప్రచ్ఛన్నయుద్ధాన్ని ప్రారంభించిందని విదేశాంగవ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు. దీనివల్ల పరిస్థితి నానాగందరగోళంగా తయారైనదంటూ, చైనా నాయకులు తమ తప్పులను గుర్తించి, తమపద్ధతులను మార్చుకొంటారనే ఆశిస్తున్నానని శ్రీ స్వరణ్ సింగ్ వ్యక్తంచేశారు.

ప్రపంచ అభిప్రాయాన్ని నిర్లక్ష్యంచేస్తూ ముఖ్యంగా ఆసియాలో శాంతికి తీవ్రముప్పు మాటల్లో జేస్తున్న చైనాయొక్క కయ్యానికి కాలుదువ్వే యీ ధోరణి భారతదేశానికి తీరని ఆశాభంగం కలిగిస్తున్నదని మంత్రి నొక్కి చెప్పారు. చైనాచుట్టూ ఉన్నవి శాంతికాముక దేశాలనీ, వారికి చైనాపైన ఏవిధమైన ద్రోహచింతా లేదనీ విదేశాంగమంత్రి విశదంచేశారు.

శ్రీ స్వరణ్ సింగ్, యింతకుముందు రాజ్యసభలో చెప్పిన విషయాలనే దాదాపు యిక్కడగూడా చెప్పారు. అయితే చైనానుగురించి మరికొంత వివరంగా ముచ్చటించారు.

భారత పాకిస్తాన్ మధ్యగల సమస్యలపై చర్చలకు ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలనే భారత విధానాన్ని అనుసరించి, పాకిస్తాన్ విదేశాంగమంత్రి అయ్యూబ్‌ఖాన్‌ను ఆహ్వానించినట్లు శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు. పాకిస్తాన్‌కు సాధ్యమైనంత త్వరలోనే ప్రయాణం కావచ్చునని గూడా అతిస్తున్నానన్నారు. ఈ చర్చల్లో భారత పాకిస్తాన్ సమస్యలన్నిటినీ కూలంకషంగా చర్చించి, ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి, అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్‌ల సమావేశానికి తగు వాతావరణాన్ని సృష్టించటానికి యత్నిస్తానన్నారు. ఈ సమావేశం త్వరలోనే జరుగవచ్చునికూడా విదేశాంగమంత్రి సూచించారు.

భారత పాకిస్తాన్ సంబంధాల విషయంలో, అధ్యక్షుడు అయూబ్, ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఉభయులూగూడా కొన్ని చక్కనిభావాలను వెలిబుచ్చి ఉన్నప్పటికీ పరిస్థితి అంతా బహు ఆప్యాయకరంగా ఉన్నదనిచెప్పటం నాకు యిష్టంలేదు. అక్కడి పత్రికలు, రేడియో, కొందరు పాకిస్తానీ నాయకులు వెనుకటి పంథాకుమళ్ళి, భారత్‌పై వ్యతిరేకప్రచారం సాగిస్తున్నారు. చర్చలకు స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించటానికి యిది ప్రోత్సాహకరంగా లేదు. ఈ ప్రచారం సంగతి అట్లా ఉంచి తూర్పు పాకిస్తాన్‌నుంచి నిర్వాసులు మళ్ళీ జోరుగా రావటం సాగించారు.

పాకిస్తాన్ నాయకులు హామీలు యిస్తున్నప్పటికీ, తూర్పుపాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులు భద్రతలేనట్లే దృష్టభావంతో ఉన్నట్లు కనిపిస్తుంది.

అయినప్పటికీ భారతదేశం, తన పంథా నుంచి వైదొలకుండా, యీ సమస్యలన్నిటికీ ఒక పరిష్కారాన్ని సాధించటానికి పాకిస్తాన్‌తో రాజీపడాలనే భారతదేశం వాంఛిస్తున్నది. వచ్చేవారం ద్వితీయార్ధంలో జరుగనున్న దేశీయాంగమంత్రుల సమావేశం గత ఏప్రిల్ సమావేశంలో నిలిపివేసిన చర్చలదగ్గరనుంచి ప్రారంభం అవుతుంది" అని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

విదేశాంగమంత్రి ప్రసంగిస్తున్నప్పుడు ఎన్.ఎస్.పి. సభ్యుడు శ్రీ హేమ్ బారువా, రాజ్యసభలోచేసిన ప్రసంగాన్నే తిరిగి చేస్తున్నారా? అని అడిగారు. దీనికి విదేశాంగమంత్రి జవాబినూ, మన విధానంలో మార్పులేదనీ భాషలోమాత్రం మార్పు వుంటుందనీ తెల్పారు.

ప్రతిపక్షాలతో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా ప్రప్రథమంగా మాట్లాడుతూ, మన యిరుగుపొరుగు దేశాలతో ముఖ్యంగా పాకిస్తాన్‌తో సత్సంబంధాలను నెలకొల్పుకునే విదేశాంగ విధానానికి ప్రభుత్వం ప్రాధాన్యాన్ని యివ్వాలని గట్టిగా కోరారు. భారతదేశం, చైనా దురాక్రమణను ఒక్కచేతిమీదుగా ప్రతిఘటించగలదా? అన్న ఆశ్చర్యాన్ని శ్రీ రంగా వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ బెంచీలలో మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవియా విభిన్న విధానాన్ని బలపరుస్తూ కాశ్మీర్ ప్రతిపత్తిని మార్చటానికి ఏమాత్రం యత్నించినా దేశంలో తీవ్ర గందరగోళం చెలరేగుతుందని హెచ్చరించారు.

శ్రీ స్వరణ్ సింగ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, చైనా–భారత సరిహద్దు వివాదంపై చైనా విధించే షరతులతో సంప్రతింపులు జరపటానికి భారతదేశం ఎప్పుడూ అంగీకరించదని విదేశాంగమంత్రి స్పష్టంచేశారు. న్యాయ విరుద్ధంగా చైనాచే ఆక్రమించబడిన మన భూభాగంపై హక్కును మనము ఎన్నడూ వదులుకునేదిలేదని శ్రీ స్వరణ్ సింగ్ నొక్కి చెప్పారు.

కొంతకాలం క్రితం ప్రతిపాదనలకు లోబడి భారతదేశం పోగలిగినంతదూరం పోయిందనీ, బంతి యిప్పుడుచైనాకోర్టు–ఆచరణ–లోనే ఉన్నదనీ ఆయన తెలిపారు.

చైనా విశృంఖలవాదాన్ని పెనవరి ధోరణిని ప్రస్తావించి, తాను సంప్రతింపులకు సుముఖంగానే ఉన్నట్లు, భారతదేశమే అందును నిరాకరిస్తున్నట్లు చైనా చేస్తున్న వాదానికి ఎట్టి ఆధారంలేదని విశదం చేశారు.

భూటాన్, నేపాల్, దక్షిణాఫ్రికా విషయంలోభారతదేశం అనుసరిస్తున్న విధానాలను శ్రీ స్వరణ్‌సింగ్ పునరుద్ఘాటించారు.

కైరోలో జరుగనున్న విజంధరాజ్యాలసభకు ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి హాజరుకాకుండటంవల్ల సంయుక్త ఆరబ్‌రిపబ్లిక్‌తో మన స్నేహసంబంధాలు మరింత దృఢతరం కాగలవని ఆశించవచ్చునన్నారు.

బర్మా విడిచివస్తున్న భారతీయులు ఆస్తులను ప్రస్తావించి ఈ విషయంలో న్యాయమైన ఒప్పందం కుదరగలదన్న ఆశాభావాన్ని శ్రీ స్వరణ్‌సింగ్ వ్యక్తంచేశారు.

సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే అక్టోబరు ఆఖరువారంలో ఢిల్లీ వస్తున్నారనీ, ఈ ఉభయదేశాల మధ్యగల సుహృద్భావ సౌజన్యాలతో ఉభయప్రధాన మంత్రుల సమావేశం జయప్రదం కాగలదనే ఆశిస్తున్నానన్నారు.

కాశ్మీర్‌పై సోవియట్ మద్దతు

సోవియట్ యూనియన్‌తోగల స్నేహసంబంధాలను ఉదహరించి, ప్రపంచశాంతి కృషిలో భారతదేశం అనుసరిస్తున్న విజంధ విధానానికి ప్రముఖస్థానం ఉన్నట్లు సోవియట్ యూనియన్ ఆమోదించి ఉన్నదని, కాశ్మీర్‌పై సమితిలో భారత్‌ను ఎన్నో పర్యాయాలు ఆదుకున్నదనీ విదేశాంగమంత్రి తెలియజేశారు. చైనా దురాక్రమణనుగూడా ఖండించి ఉన్నదన్నారు.

గోదావరికి వరదలు

3.7 అ॥ నీటిమట్టం పెరుగుదల

రాజమండ్రి, సెప్టెంబర్ 26: గోదావరికి వరదలొచ్చాయి. గత 24 గంటలలో గోదావరి నీటిమట్టము 3.7 అడుగులు పెరిగింది. ఫ్లడ్ కన్ట్రోలర్ గతరాత్రి రెండవసారి వరదలగూర్చిన హెచ్చరికను జారీచేశారు.

నేటి ఉదయం 10 గంటలకు ధవళేశ్వరమువద్ద అనకట్టపై గోదావరి నీటిమట్టము 11.3 అడుగులు. కైత్లే బ్రిడ్జి దగ్గర 57.5 అడుగులు. (స్వ. వి.)

ఫ్రిగేట్ల నిర్మాణానికి కోటిపౌన్లసహాయం

నవంబర్‌లో బ్రిటన్‌చే మంజూరుకాగల సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: భారత విమాన వాహకనౌక 'విక్రాంత్'కు రక్షగా అంటిపెట్టుకొని ఉండిటానికి అవసరమైన ఫ్రిగేట్లను – ఒకరకపు యుద్ధనౌకలు–తయారుచేయటానికి బ్రిటన్, భారతదేశానికి 1,36,00 వేలపౌన్లు సహాయంగా ఇవ్వనున్నట్లు తెలియవచ్చింది.

నిరాక్రాంత్‌పై శత్రునౌకలు హటాత్తుగా దాడిచేయకుండా రక్షణ ఇవ్వటానికి తోడ్పడే ఈ ఫ్రిగేట్లు 'రిండర్' పేర్లానికి చెందుతవి. ఇవి ఒక్కొక్కటి 2300 టన్నుల తూకం ఉంటుంది.

ఈ ఫ్రిగేట్ల నిర్మాణాన్ని కొనసాగించటానికి బొంబాయిలోని మజగావ్‌డాకుల పునర్నిర్మాణానికి 40 లక్షల పౌన్ల పైచిలుకు ఋణం యిచ్చేవరకే ప్రకటించబడి ఉంది.

రక్షణమంత్రి శ్రీ చవన్ వచ్చే నవంబర్‌లో లండన్ వెళ్లినప్పుడు మిగతా ఋణసహాయంగూడా లభిస్తుంది. (నా ఫెన్)

నాగాశాంతిచర్చలలో ప్రతిష్టంభన

కోహిమా, సెప్టెంబరు 25: నాగభూమిలో శాంతిస్థాపనకు సంబంధించిన చర్చలలో ప్రతిష్టంభన నేడు కూడా కొనసాగింది. ఉభయపక్షాలలో ఎవరూ ముందుకు రాలేదు. చర్చలలో నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ షిలూ ఆవోను చేర్చటంతో ఇవి నిలిచిపోయాయి. శాంతిదూతబృందం శ్రీ జయప్రకాశ్, రెవ. మైకెల్‌స్కాట్, ఎలాగంనా ఈ చర్చలు భగ్నంకాకుండా చూడాలని ప్రయత్నిస్తున్నారు. రెవస్కాట్ నిన్న శ్రీ షిలూ ఆవోతో మాట్లాడారు. శ్రీ ఆవో స్వచ్ఛందంగానే ప్రభుత్వ బృందంనుంచి తప్పుకుంటే మంచిదన్న భావాన్ని శ్రీ స్కాట్ వ్యక్తంచేసినట్లు తెలిసింది. కాని ప్రభుత్వబృందం ఇందుకు నిరాకరించింది. ఆయన నిధిగా తమతో ఉండాలని కోరింది.

స్థాపితం.1920 రెడ్డి అండ్ కో (రిజిష్టర్డు)
"శ్రీ కృష్ణాశ్రమము"
గోపాలపురం. తూ.గో.జిల్లా.(ఆ.ప్ర)
కుష్ఠు, బొల్లి మేహపాద వగైరా దీర్ఘచర్మ; సుఖస్త్రీలకుసుమ వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
మావద్ద శాస్త్రీయసుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములులభించును
నేడే ఉచితసలహా, కేటలాగు నకువ్రాయండి!

రైల్వేసర్వీస్ కమిషన్
మద్రాసు
ఎంప్లాయ్‌మెంటు నోటీసు
నెం. 10/64/10/26

ఈ క్రింద వివరింపబడిన కేటగిరీలలో గల ఉద్యోగాలకు నిర్ణీత ఫారములలో దరఖాస్తులు 26-10-64 తేదీ సా. 5—30 గంటల వరకు (అండమాన్, నికోబార్ నానులకు 9-11-64 తేదీ వరకు) కోరబడుచున్నవి.

ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ

కేటగిరి 1:- అప్రెంటిస్ మెకానిక్ (డిప్లొమా హోల్డర్): స్టయిఫండ్: మూడు సం॥ల శిక్షణ కాలములో స్కేలు రు. 150—5—170 లో వెలకు రు. 150/- వంతున. ఖాళీలు: 10. (2 షెడ్యూల్డు కులములకు కేటాయించబడినది) వయస్సు: 17 - 21 సం॥ముల మధ్య (అనగా అభ్యర్థులు తేదీ 2-10-43 కు ముందుగాను, 1-10-47 కు తర్వాతను జన్మించి యుండరాదు). అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్షలో పాసయి యుండి, మెకానికల్ లేక ఎలెక్ట్రికల్ లేక ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా కలిగియుండవలెను. ఇతర షరతులు: ఎన్నుకొనబడిన అభ్యర్థులు రు. 50/- నగదుగా సెక్యూరిటీ డిపాజిటు చెల్లించవలెను. శిక్షణ విజయవంతముగ ముగిసినవెంటనే అప్రెంటిస్‌గ మన్నవారు రు. 205—280 స్కేలులో చార్జిమెన్ ఉద్యోగములో లభించిన ఖాళీలలో నియమింపబడుదురు.

II. ఫోర్మన్ (ఎలెక్ట్రికల్): స్కేలు: రు. 205—280 (6 నుండి 12 వెలల వరకు గల శిక్షణ కాలములో వెలకు రు. 205 వంతున స్టయిఫండు). ఖాళీ: 1 (షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది) వయస్సు: 20—30 సం॥ల మధ్య (అనగా అభ్యర్థి తేది 2-10-34 నకు ముందును 1-10-44 నకు తర్వాతను జన్మించి యుండరాదు). అర్హతలు: ఎలెక్ట్రికల్ యింజనీరింగ్‌లో డిప్లొమా.

ధనికి రైల్వే

III. కేషికౌంటర్ (స్కేలు: రు.110—180. 13 ఖాళీలు. (2 షెడ్యూల్డు కులములకు, 1 షెడ్యూలు తెగలకు కేటాయించబడినవి) దినజనులు: మద్రాసు: 9 (1 షెడ్యూల్డు కులములు, 1 షెడ్యూల్డు తెగలకు) మరియు తిరుచిరాపల్లి: 4 (1 షెడ్యూల్డు కులము) వయస్సు: 18-25 సంవత్సరములు (అనగా అభ్యర్థి 2-10-39 కి ముందుగను 1-10-46 కు తర్వాతను జన్మించి యుండరాదు) అర్హతలు: V ఫారము లేక సమాన పరీక్ష పాసయుండవలెను. ఇతరషరతులు ఎన్నుకొనబడిన అభ్యర్థులు 10 రోజులపాటు శిక్షణపొందవలయును. మరియు రు. 750 కు నగదు సెక్యూరిటీ డిపాజిటు కట్టవలయును. అభ్యర్థులు ఒకేకట దినజనుని ఎన్నుకొనవలయును. అట్లు ఎన్నుకొన్న దినజను పేరును దరఖాస్తు మొదటిపేజీలో స్పష్టముగ వ్రాయవలయును. కాని ఎన్నుకొనబడిన అభ్యర్థులు తాము పుద్యోగమునకై ఎంచుకొన్న దినజను కాక ఏ యితర దినజనులో పైనను సర్వీసు మార్పులవలన పనిచేయవలసి యుండును.

గమనిక: (i) డిప్లొమా పరీక్షలకు హాజరయి యున్న షెడ్యూలు కులముల అభ్యర్థులు తాము పాసగుదుమని తలచినయెడల అట్టి వారు కూడ దరఖాస్తు చేయవచ్చును. అట్టి దరఖాస్తులను కమిషను వారికే తాత్కాలికముగ గుర్తించబడును. వారు పరీక్ష/ఇంటర్వ్యూ సమయమున తాము పరీక్ష పాసయినట్లు రుజువు చేయు పత్రములను దాఖలు చేయవలసియుండును.

(ii) పై కేటగిరీలకు తెలుపబడిన అర్హతలు కనీసమైన అర్హతలు. కమిషనువారు హెచ్చు అర్హతలు/అనుభవము గల అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వవచ్చును.

(iii) I మరియు III కేటగిరీలకు తగినటువంట షె. కు/షె. తె. ల అభ్యర్థులు లభించినయెడల వారికి కేటాయించబడిన పుద్యోగములకు 'ఇతర తెగలలో' అవసరమైన అర్హతలు గలవారి విషయము ఆలోచింపబడును.

2. ఉద్యోగముల ఖాళీల సంఖ్య తాత్కాలికము. అవసరములను బట్టి యిది మారుచుండును.

3. పోస్టు/ఇంటర్వ్యూలకు పిలువబడిన షె.కు./షె.తె. అభ్యర్థులకు వారి ప్రయాణములకై ఉచిత రైల్వే పాసులు ఇవ్వబడును.

4. ఎన్నిక కాబడిన అభ్యర్థులు అమలులో నున్న నిబంధనల ననుసరించి అలవెన్సులు పొందుటకు అర్హులగుదురు.

5. పోస్టు వయోపరిమితి సడలింపులు: (ఎ) 5 యేండ్ల వరకు (i) షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకున్ను (ii) ఫ్రెంచి భాషలో ప్రథమ దశలో విద్యనభ్యసించు చూపండియాలోని మాజీ ఫ్రెంచి స్థావరములలో (వుంటున్న వారికిన్ని) తరువాత యితర పరీక్షలు, యితర భాషలలో ఉత్తీర్ణులైన వారికిన్ని (బి) రిజర్వ్‌డ్ వులకు ii మరియు iii కేటగిరీలకు 40 సం॥ల వరకున్ను; కేటగిరి i కు 30 సం॥ల వరకున్ను; (సి) ii మరియు iii కేటగిరీలకు వార్ సర్వీస్ అభ్యర్థులకు, వారి యుద్ధకాలపు సర్వీసు, మరియు దాని వెనువెంటనేగల మిలిటరీ సర్వీసులోచేసిన ఉద్యోగము, కలిసినకాలమును, i వ కేటిగరీకి 30 సం॥ల వయోపరిమితిగలవున్ను, గజిటెడ్ ఆఫీసర్లు లేక మేజస్ట్రేట్ల వద్దనుండి సర్టిఫికేటు దాఖలుపర్చిన యెడలను (డి) 3 యేండ్ల వరకు (i) సిలోన్‌నుండి పంపివేయబడినవారు సిలోన్‌పందలి ఇండియా హైకమిషనర్ నుండి ఇట్టి సర్టిఫికేటు దాఖలుపర్చినయెడలను మరియు (ii) ఇండియాలోని మాజీ పోర్చుగీసు స్థావరములైన గోవా, డయ్యు, డామన్ (పాంతములవారికిన్ని; (ఇ) ప్రస్తుతము ఉత్తర్వుల (వరకారము రైల్వే ఉద్యోగములోనున్నవారికిన్ని (అనగా కాజువల్ లేబరర్స్ సర్వీసుమినహా) వయోపరిమితులు పొడిగింపబడును. పై విధంగాను లేక మరేవిధంగాను సడలింపులకు అర్హులైనవారు, ఆ విషయమును తమ దరఖాస్తు ఫారంలోని మొదటిపులుటో 'పుట్టిన తేదీ యెదురుగా తప్పక తెలుపవలెను.

6. నిర్ణీత దరఖాస్తు ఫారములు (ఏరైల్వే సర్వీసుకమిషనుదైనను) ముఖ్యమైన రైల్వే స్టేషనులనుండి స్వయముగా 2రూపాయలు (ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులు యాభై నయాపైసలు) చెల్లించి పొందవలెను. అభ్యర్థులందరు దరఖాస్తు ఫారములపై గల చిరునామాకు (ప్రస్తుతపు స్టాంపులు కుమిడగల రు.1/- లేక రు. 0-25 నయాపైసలు) సక్రమముగా అనిజారీచేయబడు స్టేషనులందు రు. 2/- లేక 50 న.పై. సరవరింపబడి, సంతకము చేయబడి, స్టాంపు వేయబడుట మూడవలెను. రు. 1/-విలువగల ఫారములపై దరఖాస్తు చేయు అభ్యర్థులు, తమ దరఖాస్తులో, తప్పక కొత్త పాత చిరునామాలో తేదా (అనగా రు. 1/-టిని) శక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, మద్రాసు పారి పేర క్రాస్‌డ్ ఇండియన్ పోస్టలు ఆర్డరు తీసిపంపవలెను. ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులు 0-25 నయాపైసలకు కొన్న ఫారములపై దరఖాస్తు చేయుచున్నయెడల, వారు దరఖాస్తుల నెంట 0-25 నయా పైసా విలువగల పోస్టలు స్టాంపు పంపవలెను. అండమాన్, నికోబార్ ద్వీపములందలివారు, విదేశాలలో శిక్షణపొందుతున్నవారు, పాదా కాగితముపై తమదరఖాస్తు పంపుచూ, శక్రటరీకి దరఖాస్తు ఫారం విలువను పంపవలెను.

దరఖాస్తు ఫారములు మద్రాసు సర్వీసు కమిషన్ ఆఫీసులో స్వీకరించబడవు, అమ్మబడవు.

7. అభ్యర్థులు తాము యిచ్చిన పిలుపు కొన్న ఒక అటాచ్డ్ పాస్‌పోర్టు సైజు ఫోటో కాపీపై సంతకముచేసి, దరఖాస్తు ఫారములో III వ అనెక్చరులో పడిన స్థలమునందు తప్పక అతికింపవలెను. ఫారములో యిట్టి అనెక్చరు లేకున్నయెడల ఈ ఫోటోగ్రాఫును ఒక ఖాళీపొట్లాము పై జాగ్రతము యొక్క కుడివేతివైపు అతికింపి, అభ్యర్థి తన పేరు, పుట్టిన తేది తెపి, పూర్తి సంతకము చేసి పదరు కాగితమును దరఖాస్తునకు చేర్చవలెను. మరియు వారు తమ దరఖాస్తులో ఈ క్రింది వానిని జతపర్చవలెను. (i) లోగడ, ప్రస్తుతము యేదైన ఉద్యోగము చేసి యున్నయెడల వాని అనుభవమువివరములు తెలియజేయుచూ నెలటు మెంటు (ii) తమ అభ్యర్థిత్వముయొక్క ఫలితములను తెలియపర్చుటకు అభ్యర్థులు 15 పైసల స్టాంపులు అంటించిన స్వంత అడ్రసు గలకవరున్ను, (iii) అడ్మిషన్ సర్టిఫికేటు పంపుటకై స్వంత అడ్రసు వ్రాసి స్టాంపు వేయని కవరున్నూ, (iv) కావలసిన సర్టిఫికేట్ల కాపీలన్నియు దరఖాస్తు ఫారములో తెలిపినట్లు 'అటెస్టేషన్ ఫారము'నందలి 'గుర్తింపు సర్టిఫికేటు' పై సంతకము చేయు అధికారముగలవారిచే అటెస్టు చేయించి దరఖాస్తు ఫారమునకు జతపర్చి పంపవలెను.

దరఖాస్తు ఫారములోగల ప్రింటెడ్‌కార్డు/షీటుపై స్టాంపులుగాని, లేక భర్తీచేయుట గాని అక్కరలేదు.

8. వార్నింగ్: అటెస్టేషను ఫారములో తప్పు సమాచారమును యిచ్చినను లేక అందులోగల ఎట్టి సమాచారమునైనను కనబరచక పోయినను ప్రభుత్వ ఉద్యోగములకు అర్హులుకారు. అట్టి విషయములు సర్వీసులో నున్నప్పుడు అధికారుల నోటీసుకు వచ్చినయెడల వారు పుద్యోగాలనుండి బహిష్కరింపబడుదురు.

9. ఇదివరకే ప్రభుత్వ ఉద్యోగములో (రైల్వేలో నుగా) శాశ్వతముగా లేక తాత్కాలికముగా సర్వీసులో నుండువారు తమ దరఖాస్తులను తమ అధికార్లద్వారా 26-10-64 తేదీనాటికి లేక అంతకుముందుగా కమిషన్ వారికి చేరునట్లు పంపవలెను. ఇలా పంపబడే దరఖాస్తులు కమిషన్ ఆఫీసునకు చేరుటకు అవసరమగునని వారికి అనుమానమున్న యెడల వారు తమ దరఖాస్తులను నిర్ణీత ఫారములో అన్ని వివరములు పూర్తిచేసి కమిషన్‌కు అఖరు గడువు తేదీలోగా చేరునట్లు పంపుచు, ఈ విషయమును అదే సమయములో తమ అధికారులకు కూడా తెలుపవలెను. ఇట్టి దరఖాస్తులు తాత్కాలికముగా గుర్తించబడును. కాని ఈ దరఖాస్తుదారులు అధికారులనుండి "నిరాక్షేపణ సర్టిఫికేటు" దాఖలు పరచనిదే పరీక్షకు/ఇంటర్వ్యూకు అనుమతింపబడరు.

10. ఒకటికంటె ఎక్కువ కేటగరీలకు దరఖాస్తు చేయగోరువారు, ఒక్కొక్క కేటగరీకి వేరు వేరు దరఖాస్తులు పంపుకొనవలెను. ఈ ఎంప్లాయిమెంటు నోటీసు వెంబరు, ఏ కేటగరీకి దరఖాస్తు చేయుదియు దరఖాస్తుగల కవరుపైన, దరఖాస్తుపైన తప్పక వ్రాసి శక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, తెప్ప డ్లర్‌రోడ్, మద్రాసు-6 వారికి సదరు కవరు పంపవలెను.

11. ఎన్నుకోబడిన ట్రెయినీలు/అప్రెంటిస్ అభ్యర్థులు తమకు మించిన స్థితులలో తప్ప, సాధారణముగా శిక్షణనుండి అప్రెంటిస్‌షిప్ విరమించుకొన అనుమతింపబడరు మరియు ఎన్నుకోబడినవారుతాముచిజయవంతముగాశిక్షణ అప్రెంటిస్‌షిప్ పూర్తిచేసిన తరువాత రైల్వే వారు కోరినప్పుడు కనీసం 5 యేండ్ల కాలము రైల్వేలో పనిచేయుటకైన అట్లు చేయకున్న యెడల, తమ శిక్షణకైన/అప్రెంటిస్ షిప్‌కైన డబ్బునంతయు తిరుగు చెల్లించుకొనవలెను. శిక్షణ అప్రెంటిస్‌షిప్ ప్రారంభించుటకు ముందుగా ఒక ఇన్‌డెమ్నిటీ బాండున్నూ, ఒక సెక్యూరిటీయు ట్రెయినింగ్/అప్రెంటిస్‌షిప్ ప్రారంభించుటకు ముందుగా వ్రాసి యివ్వవలెను.

12. (ఎ) అటెస్టెడ్ సర్టిఫికేట్లు/ఫోటోగ్రాఫులు లేకుండా పంపినవూ, (బి) సంతకము చేయకపంపినను, లేక సక్రమముగా పూర్తిచేయకపంపినను (సి) దిద్దులు, మార్పులు, కొట్టివేతలు వగైరాలు వున్నవు (డి) వేరు వేరుసిరాలతో వ్రాసినవూ అట్టి దరఖాస్తులు నిరాకరింపబడును. వేరుగాని, డిపార్టుమెంటుద్వారాగాని, గడువు తేది తర్వాత దాఖలైనదరఖాస్తులుకూడా నిరాకరింపబడును.

13. అభ్యర్థులలో ఉత్తర ప్రత్యుత్తరాలుజరుపబడవు. కాన్వాసింగ్ యే రూపములో చేసినను అభ్యర్థి అనర్హుడగును

కావలెను

(సఖ్యతిగాంచిన మా భవాని కార్పెట్లకు బెడ్ షీట్లకు చిరలకుకమిషనుపై ఏజెంట్లుకావలె. దరఖాస్తు చేయుండి. G K S. Handloom Textiles, Bhavani. P.O., (S.I.).

మద్రాసు వార్తలు

నగరానికి బియ్యం సరఫరా

మద్రాస్, సెప్టెంబర్ 25: అనుమతింపబడిన ప్రయివేటు వర్తకులకు కేటాయించిన 765 టన్నులు (12 వేల బస్తాలు)లలో ఇతరులకుచేరిన 7467 బస్తాల వెల్లూరు బియ్యంగాక మరో 1209 బస్తాల వెల్లూరు బియ్యం వర కులద్వారా నగరానికి చేరాయి. సహకార సంఘాలు 1050 బస్తాల వర్చి బియ్యాన్ని దింపుకున్నాయి. 1 లెట్రు కచేరీ అజమాయిషీ సిబ్బంది బియ్యం పంపిణీకి అనుమతించబడిన 1052 విల్లర దుకాణాలలో 4% సు తనిఖీ చేశారు. బదిగాక ఉత్తర ఆర్కాటు, దక్షిణ ఆర్కాట్, తిరుచి, తంజావూరులనుండి బియ్యం తెప్పించుటకు కలెక్టరు 17 మంది టోకు వర్తకులకు అనుమతి ఇచ్చారు.

పరిశ్రమల అభివృద్ధి: వెంకట్రామన్ సూచన

మద్రాస్, సెప్టెంబరు 25: మద్రాసు రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి గావాలంటే పరిశ్రమల అభివృద్ధికి స్వీట్జర్లాండ్ అనుసరిస్తున్న పద్ధతిని అనుసరించాలని పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు ఇక్కడ చెప్పారు. చౌక వస్తువులతో పరిశ్రమల సామానులు తయారు చేయాలని గిండీలో ప్రభుత్వ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఆఫీసర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తూ ఆయన సూచించారు. పరిశ్రమల డైరెక్టరు శ్రీ టి. వి. ఎస్. బాలకృష్ణన్ స్వాగతమువెప్పి ఇక్కడ తయారు అయ్యే వస్తువులను వాడకముదార్లకు ఎదుకే పరచుటకుగాను ఈ వుత్సవమును ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

శ్రీ బృహత్త్రోత్ర రత్నాకరం

సర్వజనయోగక్షేమ విద్యాసంపద వివాదిని అభిష్టసిద్ధులకుకష్టనివారణలకుదేవతలుబుషులు మహానుభావులమహాబాలలో అనుగ్రహించిన తి వ్యస్తోత్రములుగణేశ5జవ68విష్ణు70శ్రీరామ 24శిద్ధి 20శ్రీదేవి27 నవగ్రహ36 మొత్తం 264 మేలుజపతి564పేజీలు. కొద్ది ప్రతులు న్నవి. ధరరు7.20తపాలాబుపోస్టేజి ఉచితము

M. G. Subbaraya Sastry & Sons, 18, Krishna Agraharam. Madras-1.

వైద్యము

సత్తియుందా? డా॥ నూరత్‌కర్ "అంటిస్టామర్‌పెట్" వాటి చక్కగా మాట్లాడండి. అనేకులులాభపడ్డారు. Ramakant Bros 480, Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

గ్రంథ - సమీక్ష

జ్యోతి పిక్టోరియల్ డిక్షనరీ ఇంగ్లీషు - ఇంగ్లీషు - తెలుగు ఆంగ్ల శబ్దోచ్చారణ యివ్వబడినది. విద్యకూ, విజ్ఞానానికి కలిపవలసినవి సులభముగా తెలుసుకొనుటకు విద్యార్థులకు ఈ డిక్షనరీ ఎంతయో ఉపయోగపడును. వెల రు. 4-00 ఏ. ఎల్. రెడ్డి అండ్ కో, పబ్లిషర్స్, నెల్లూరు.

కావలెను

"మాథమాటిక్స్ బి.ఇడి. కావలెను. కరస్పాండెంట్, లూథరన్ హైస్కూల్, పెద్దాపురం వారికి దరఖాస్తుచేస్తూ ఒక్కొక్కకాపీ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌వారికి మరియు డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌చేంజి ఆఫీసర్, కాకినాడ వారికి పంపవలెను. అప్లికేషనులు 3-10-64 తేదీకి కరస్పాండెంటువారికి చేరవలెను. డిపార్టుమెంటు నిబంధనల ప్రకారము జీతము, అలవెన్సు ఇవ్వబడును."

కావలెను

అవకాశాల్లో ఆపరేటివ్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, తుమ్మపాల, విశాఖపట్నము జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి:

(1) అన్నిరకముల మందులతో బిళ్ళలు యారుచేయుట దానితోనూ బిళ్ళలకు పూత వేయుటయందు కావలసినంత పరిజ్ఞానము మరియు కావలసినంత అనుభవము కలవ్యక్తులు మా ఫార్మక్యూటికల్ లేబొరేటరీలో బిళ్ళలు యారు చేయుటకు కావలెను. ఫార్మసీయందు డిప్లమో పొంది పైన చెప్పినట్లు అనుభవము కలవారిని ఎంచుకొందురు.

(2) సుగర్ ఫ్యాక్టరీ యందు కావలసినంత తగిన జ్ఞానము, అనుభవము పొందిన వ్యక్తులు మా సుగర్ ఫాక్టరీకి షిఫ్ట్ కెమిస్ట్‌లుగా కావలెను. అర్హత, అనుభవము, జీతము ఎంతకావలసినది తెల్పుచూ, ఇతర వివరములకు వ్రాయుము.

దరఖాస్తులు క్రింద సంతకము చేయబడిన వారికి 5-10-64 వ తేదీనగాని అంతకు ముందుగాగాని చేరవలెను. సెక్రటరీ,

తనబడుటలేదు

వర్ణదేవరాజు 11 సం॥ సి. వ. స్కూలు పోస్టలు, 5వ తరగతి, ఎస్. పి.జి. లోయర్ 4 అడుగులు, ఎరుపు రంగు, గుండ్రనిముఖము, తండ్రి యోసేబు, ఒక్క పద్మావతమ్మ, అక్క మేరమ్మ-పిల్లవానిని గుర్తించి మాకుఅప్పగించిన రుగ్మ0/బహుమతి, ఇర్చులు ఇవ్వబడును.యం.డేవనహాయము, హెడ్మాస్టరు,సి.సి.స్కూలుగిద్దలూరుకర్నూలు

క్రీడారంగం

ఉస్మానియా, వెంకటేశ్వర ఫుట్‌బాల్ జట్లు ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబర్ 25: మద్రాసులో సెప్టెంబర్ 28 వ తేదీనుంచి జరిగే దక్షిణమండలం విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీలలో ఉస్మానియా జట్టుకు వి. ఎమ్. కాంతరాజ్, శ్రీ వెంకటేశ్వరజట్టుకు ఎమ్. కె. నంగప్ప కెప్టెనులుగా ఎన్నికైనారు.

రెండుటీముల ఆటగాళ్ళ పేర్లిని:

ఉస్మానియా: కరంతుల్లా, కె.ఎస్. మహిద్, ఎన్. ఎస్. అజీముల్లా, బి. చక్రపాణి, ఎస్. ఎ. బాసిత్, సుహమ్మద్‌ఉస్మాన్, బర్కత్ అలీ ఖాన్, కె. కృష్ణారావు, దేవేందర్, ఎం. నసీర్ అలీ, ఎస్. ఎ. షేడా. ఎస్. తహిర్, ఎస్. బి. సుహమ్మద్, అబ్దుల్, ముక్సిల్ అహ్మద్, ఎస్. కె. హబీబుద్దీన్.

శ్రీ వెంకటేశ్వరజట్టు: సంగప్ప, ఎల్. భాగారావు. వి. ఈశ్వరరెడ్డి, టి. కృష్ణారావు, ఎస్. సుందరరాజ్, అబ్దుల్‌రహ్మాన్, ఎ. నాగరాజ్ సింగ్, టి. ఎ. అమీర్‌హుస్సేన్, కె. కేశవులునాయుడు, బి. చలపతిరావు (వైస్ కెప్టెన్), ఎ. సెల్వరాజ్, ఎ. రామమోహన్ నాయుడు, బి. ఎ. ఇబ్రహీం, ఎ. పురుషా.

ఆసియా టేబుల్ టెన్నిస్ పోటీలు

సియోల్, సెప్టెంబర్ 25: నేడిక్కడ ఎదవ ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభంకాగా పురుషుల విభాగంలో (బరోడా కప్) జాతీయవైనా (తైవాన్) భారతను థాయిలాండ్‌ను 5-2 మ్యాచీలలో ఓడించింది.

దక్షిణ వియత్‌నామ్ సింగపూర్‌ను (5-1) ఓడించబడింది.

సింగపూర్ పిలిప్పీన్స్‌పై (5-2) గెలుపొందింది.

డేవిస్‌కప్ కట్టకడపటి పోటీ

క్లీవ్‌లాండ్, సెప్టెంబరు 25: అమెరికా (విరుటి విజేతలు), ఆస్ట్రేలియాలకు నేడిక్కడ డేవిస్ టెన్నిస్ ఛాలెంజరుపుడ్ (కట్టకడపటి పోటీ) ప్రారంభంకాగా ఈవార్త అందేటప్పటికి మొదటి మ్యాచీలో మెచెన్లీ (అమెరికా) మేటి అటగాడు) స్టోలెట్ (ఆస్ట్రేలియా) 6-1, 9-7 గేముల ఆధిక్యత వహించివున్నారు.

నాన్‌గెజెటెడ్ ఇంజినీర్ల సమస్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 24: నిన్న జరిగిన నాన్‌గెజెటెడ్ ఇంజినీర్ల సమావేశములో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. నాన్‌గెజెటెడ్ ఇంజినీర్లకు ప్రత్యేకముగా సంఘం ఏర్పాటు గూర్చి సుదీర్ఘంగా చర్చించారు. అనుబంధ సంస్థలలో కలిసి ఈ విషయాన్ని ఇంకా పరిశీలించే విధిత్తము శ్రీ మహమ్మద్ అతీఫుద్దీన్ కన్వీనరుగా ఒక అడ్‌హాక్ సంఘమును ఏర్పాటు చేశారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 26: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	80/85
2. పసి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	74/75
4. వరుసు	120/148
5. కందులు:	103/106
6. ఎర్రకందులు: (విన్నవి)	98/100
7. పెసలు:	72/86 00
8. మినుములు:	72/73.50
9. అంకలు	
10. శనగలు:	108/110
11. ఉలవలు	69/71.00
12. తెల్ల నువ్వు	65/85.00
13. మిర్చి	150/185
14. చింతపండు	80/95
15. ఉల్లిగడ్డ	32/35
16 గోధుమలు	115/135
17. ఎర్రగోధుమలు:	105/110
18. మక్క గోధుమలు	
19. కుసుమలు:	77/78
20. నువ్వులు:	140/170.00
21. ఇలాతి వనుకు: చిన్నది	126/128.00
22. ఇలాతి వస్తు: పెద్ది	165/170
23. ఆముదాలు:	79/83
24. పత్తి గింజలు:	40/47.00
25. నూలినూలు (10కి.గ్రా.)	29.50/30
26. పెద కందివస్తు.	135/140
27. చిన్న కందివస్తు	125 130
28. మినపవస్తు.	90.00
29. పెసరవస్తు	113/115
30. శనగవస్తు:	120/130
31. సిరిశనగవస్తు	130 00
32. అంక వస్తు	
33. ధనియాలు	270/280.00
34. ఇలాతికాయ.	55/60

వెండి మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 26 సమ్రాట్ రావులుగారు చంద్రయ: వెండి బంగారం వర్తకులు, సిద్ధి యూంబల్ బజార్, హైదరాబాదు, పోస్ట్ నంబర్. 40080.

1. వెండి 1 కిలోగ్రాము: రు. 248—00
2. వెండి 10 గ్రాములు రు. 2—56

రాజధాని వార్తలు

ప్రవేటుసంస్థల ఖర్చుతో మంత్రుల యాత్రలు
శ్రీ తెన్నేటి విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 24: శ్రీ తెన్నేటి విశ్వనాథం రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ వి. ఎ. సుబ్బారెడ్డికి ఒక లేఖ వ్రాస్తూ ఒక ప్రవేటుసంస్థ ఖర్చులో పి. డబ్ల్యు. డి. మంత్రి టోయోటా వెళ్లటం సభ్యమైన విషయంగాదని, ఆ సంస్థ ప్రభుత్వముతోనే ఒక కంట్రాక్టరు పంటిదని, అందువల్ల ప్రభుత్వ వ్యయంలోనే ఆయన జపాన్ వెళ్లవచ్చునని సూచించారు.

శ్రీ విశ్వనాథం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ప్రాసిన మరొకలేఖలో మంత్రులు విదేశాలకు వెళ్లడాన్నిగూర్చి తమకు వ్యక్తిగతముగా ఏవిధమైన ఆక్షేపణలేదని కలెక్టరులు, కంట్రాక్టరులమధ్య వచ్చే లావాదేవీలు, కంట్రాక్టులు వచ్చే అవకాశం వారు తీరస్కరించారనీ సూచించారు.

ప్రవేటుసంస్థ అవ్యయాన్ని అంగీకరించి మంత్రులు ఆ సంస్థకి ప్రత్యేముగా ఇందులో ఒరగేది ఏమీలేదనీ, అయినంతలో 200 మైళ్ళు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తోడు ఇంధ పొదుపు ఉత్పత్తిచేసే యంత్రాల విషయమై తమ ఆధ్వర్యములో వున్నదనీ జపాన్‌లోని పరిశ్రమలు, వ్యవసాయమును గురించి ఒక వారంరోజులపాటు పరిశీలించి రాగలమని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలియజేశారు. ఒకటి, రెండురోజులు మినహా మిగతా పర్యటన అంతా తమ స్వంతవ్యయముతోనే చేస్తున్నామనీ పర్యటన అనేకరీతి ప్రభుత్వానికి ఒక నివేదికకూడా సమర్పించగలమని శ్రీ ఎ. సి. అన్నారు.

హైదరాబాద్‌కు ఆఫ్రికన్ నాయకుల రాక

హైదరాబాదు, సెప్టెంబర్ 25: ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జె. బి. మార్క్సు, ఆఫ్రికన్ ఇండియన్ నేషనల్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టరు పి. యం. దాదూ అక్టోబరు 1 న హైదరాబాద్ వస్తున్నారు. దక్షిణాఫ్రికాలో ఆఫ్రికనులు, భారతీయుల అనాటల్సును భారతీయులకు విక్రయము చేసే నిమిత్తము ఈ నాయకులు భారతదేశములో పర్యటిస్తున్నారు.

వారికి ఉచితమైన స్వాగతము చెప్పడానికి మేయరు శ్రీ శ్యామారావు అధ్యక్షుడుగాను, శ్రీ శ్రీనివాలహోటీ కార్యదర్శిగాను ఒక ఆహ్వాన సంఘం ఏర్పడింది. ఆఫ్రో-ఏషియన్ సాలిడారిటీ సంఘం ఈ స్వాగత ఏర్పాట్లు చేస్తున్నది.

ఒంగోలు కాలేజీ విద్యార్థుల సమ్మె

ఒంగోలు, సెప్టెంబర్ 25: స్థానిక సి. ఎస్. ఆర్. శర్మ కళాశాల విద్యార్థులు నేటి ఉదయంనుంచి సమ్మె ప్రారంభించారు. కాలేజి ఫీజులను గత ఏడాదికంటె పెంచారని అంటున్నారు. నేటి సాయంకాలం విద్యార్థులు ఊరేగింపు జరిపారు. వ్యవహారం పరిష్కారం అయ్యేవరకు విద్యార్థులు సమ్మె కొనసాగిస్తారట. (స్వ. వి.)

నెల్లూరు, సెప్టెం 24: వాకాడు గ్రామంలో బి. ఎస్. సి. తరగతితోనూ ఆర్ట్స్ కాలేజీలను స్థాపించడానికి శ్రీ వేరుదుమిల్లి బాలకృష్ణారెడ్డిగారు కృషిచేస్తున్నారు. ఈ కళాశాల ఏర్పాటు జూలైనాటికి ప్రారంభము గావచ్చును. దీనికి కావలసిన ధనమునుకూడా సేకరించుటకు యత్నము చేస్తున్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
[ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

సోమవారం, సెప్టెంబరు 28

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం, 6-45 భక్తిరంజని 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-30 కె. రాజలక్ష్మి 8-15 బృందగానం 8-30 గోవిందరావు రాజా క్కిరీ: ఇయాల్.

మ. 12-15 బి వలె 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 డి. ఆర్. పార్థసారథి: దత్తాత్రేయ వీణ 1-30 చిత్రసీమ 2-00 మరాటీ శ్రోతలకు 2-20 లక్ష్మీ శంకర్.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వలె 7-15 బి వలె 9-30 (మద్రాస్ నుండి రిలే) 9-45 అమరభారతి 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ. వలె 7-45 ప్రసారసమాప్తి.

8-00 ఎ వలె 9-00 ప్రసారసమాప్తి.

(42 02 మీటర్లు)

మ. 11-45 ఎ వలె 12-15 ఎస్. ఎస్ శ్రీనివాస్: వేణువు 12-30 ఎ వలె 1-00 కె. రాజలక్ష్మి 1-30 ఎ వలె 2-10 ఎస్ ఎస్ రాజ్యలక్ష్మి: వేణువు.

(60 12 మీటర్లు)

సా. 6-00 ఎ వలె 7-30 కె. చంద్రమౌళి 8-40 ఎ వలె 9-15 లలిత సంగీతం: 9-30 ఎ వలె 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (హైదరాబాద్‌నుండి రిలే) 7-15 నాట్యరంగం 7-30 కృష్ణ (రామశాస్త్రి: వీణ 8-15 (

దక్షిణ రైల్వే

1964 అక్టోబరు 1 వ తేదీనుంచి రైళ్ళ సర్వీసులలో రాగల ముఖ్యమైన మార్పులు ఈక్రింద తెలుపబడినవి:

I. క్రొత్తగా ప్రవేశపెట్టబడిన రైళ్లు

బ్రాడ్ గేజి

రైలు నెంబరు & వివరము	స్టేషన్	పోక	స్టేషన్	రాక
39 బృందావన్ ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	8–00	బెంగుళూరు సిటీ	15–45
40 బృందావన్ ఎక్స్‌ప్రెస్	బెంగుళూరు	6–00	మద్రాసు సెంట్రల్	13–40
41 మద్రాసు–జోలార్‌పేట్ ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	16–30	జోలార్ పేట్	21–15
42 జోలార్ పేట్–మద్రాసు ఎక్స్‌ప్రెస్	జోలార్ పేట్	5–00	మద్రాసు సెంట్రల్	10–00
448 గూడూరు–రేణిగుంట పాసెంజరు	గూడూరు	15–45	రేణిగుంట	19–40
413 తెనాలి–గుంటూరు పాసెంజరు	తెనాలి	0–30	గుంటూరు	01–30
MS. 11 మద్రాసు సెంట్రల్–పట్టాభిరామ్ మిలిటరి సైడింగ్ లోకల్ పాసెంజర్	మద్రాసు సెంట్రల్	18–10	పట్టాభిరామ్ మిలిటరీ సైడింగ్	19–40
SR. 4 పట్టాభిరామ్ మిలిటరీ సైడింగ్–రాయపురం లోకల్ పాసెంజరు	పట్టాభిరాం మిలిటరీ సైడింగ్	20–25	రాయపురం	21–45

మీటరు గేజి

1169	రేణిగుంట–తిరుపతి లోకల్ పాసెంజర్	రేణిగుంట	16–45	తిరుపతి	17–00
1170	తిరుపతి–రేణిగుంట లోకల్ పాసెంజరు	తిరుపతి	17–20	రేణిగుంట	17–45

II. సర్వీసు విధములో మార్పులు

బ్రాడ్ గేజి

మద్రాసు–న్యూఢిల్లీల మధ్య సదరన్ ఎక్స్‌ప్రెస్ వారములో 5 సార్లుగ నడుపబడుటచే మద్రాసు–న్యూఢిల్లీల మధ్య డెయిలీ సర్వీసు యేర్పడును.

21	మద్రాసు–న్యూఢిల్లీ ఏర్ కండిషన్డ్/ సదరన్ ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	16–00	విజయ వాడ	రాక 0–25 పోక 0–45
22	న్యూఢిల్లీ–మద్రాసు ఏర్ కండిషన్డ్/ సదరన్ ఎక్స్‌ప్రెస్	విజయ వాడ	రాక 2–10 పోక 2–30	మద్రాసు సెంట్రల్	10–55

2. ప్రస్తుతము విజయవాడ–గుంటూరుల మధ్యగల మీటర్‌గేజి మార్గమును మార్చుటచే 1–10–1964 తేది 13–00 గంటలనుండి ప్రారంభించబడును. గావున ప్రస్తుతము మచిలీపట్నం — విజయవాడల మధ్య నడుచుచున్న బ్రాడ్‌గేజి మార్గములోని రైళ్లను గుంటూరువరకు రాక పోకలకు పొడిగించబడును. ప్రస్తుతమున్న విజయవాడ–గుంటూరుల మధ్య కల 8 రైళ్లకు (మీటర్‌గేజి) బదులు గుంటూరు–మచిలీపట్నం ల మధ్య రెండు రైళ్లకును 5 త్రూ రైళ్ళను, మరియు నరసాపూరు–గుంటూరు ల మధ్య 1 రైలును నడుపబడును.

III. రైళ్ల సర్వీసు పొడిగింపు

బ్రాడ్ గేజి

73	బిట్రగుంట–కాకినాడ పాసింజరు	రేణిగుంట	23–45	బిట్రగుంట	05–30
74	కాకినాడ–బిట్రగుంట పాసెంజర్	బిట్రగుంట	23–25	రేణిగుంట	06–55
MAD.1	మద్రాసు సెంట్రల్ – ఆవడి లోకల్ పాసెంజర్ (MT. 3 గ వేరు నెంబరు యివ్వబడినది)	ఆవడి	10–18	తిరువళ్ళూరు	11–05
ADM.2	ఆవడి – మద్రాసు సెంట్రల్ లోకల్‌పాసెంజర్(TM.12 గ వేరు నెంబరు యివ్వబడినది)	తిరువళ్ళూరు	11–25	ఆవడి	12–00

IV. నిలిపివేయబడిన రైళ్లు

బ్రాడ్ గేజి

444	గూడూరు–అరక్కోణం పాసెంజర్	గూడూరు	04 00	రేణిగుంట	07–55
411	రేపల్లె–గుంటూరు పాసెంజర్	తెనాలి	23–00	గుంటూరు	00–10
MR. 3	మద్రాసు సెంట్రల్ రాయపురం లోకల్ పాసెంజర్ (ఏక్ డౌన్)	మద్రాసు సెంట్రల్	18–05	రాయపురం	18–30

V. అదనంగా యేర్పరచిన హాల్టులు

బ్రాడ్ గేజి

రైలు నెంబరు & వివరము	స్టేషనులు
13&14 బొంబాయి–మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌లు	తిరుత్తని, పుత్తూరు, ఒంటిమిట్ట, రాజంపేట, రాయల చెరువు.
75 విజయవాడ–వాల్తేరు పాసెంజర్	మూరంపల్లె
91 మద్రాసు–రాయచూరు పాసెంజర్	నక్కనదొడ్డి

VI. రద్దు చేయబడిన హాల్టులు :

బ్రాడ్‌గేజి

11&12	బొం–యి–మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లు	రాజంపేట

VII. రైలు వేళలలో మార్పులు :

మెయిల్, ఎక్స్‌ప్రెస్ మరియు ముఖ్యమైన పాసెంజర్ రైళ్ళ వేళలలో ముఖ్యమైన మార్పులు క్రింద తెలుపబడినవి.

రైలు నెంబరు & వివరము	స్టేషను	పోక	స్టేషను	రాక
బ్రాడ్‌గేజి				
23 మద్రాసు–బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	12–30	బెంగుళూరు సిటీ	20–15
15 మద్రాసు–న్యూఢిల్లీ గ్రాండ్‌ట్రంక్‌ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	12–00	విజయ వాడ	రాక 20–30 పోక 20–50
16 న్యూఢిల్లీ – మద్రాసు గ్రాండ్‌ట్రంక్‌ఎక్స్‌ప్రెస్	విజయవాడ	రాక 4–55 పోక 5–10	మద్రాసు సెంట్రల్	14–10
17 మద్రాసు–ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	14–20	విజయ వాడ	రాక 1–20 పోక 1–45
18 ఢిల్లీ–మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్	విజయవాడ	రాక 4–10 పోక 4–40	మద్రాసు సెంట్రల్	15–55
72 వాల్తేరు – మద్రాసు పాసింజరు	వాల్తేరు	7–05	మద్రాసు సెంట్రల్	14–45
45 పూరి–హైదరాబాదు ఎక్స్‌ప్రెస్	వాల్తేరు	రాక 12–00 పోక 12–30	విజయ వాడ	రాక 22–25 పోక 23–00
46 హైదరాబాదు–పూరి ఎక్స్‌ప్రెస్	విజయ వాడ	రాక 2–40 పోక 3–10	వాల్తేరు	రాక 14–00 పోక 14–30
48 పూ –హైదరాబాదు పాసెంజరు	వాల్తేరు	రాక 3–00 పోక 3–30	విజయ వాడ	రాక 17–40 పోక 18–40
మీటరు గేజి				
230 గదగ్–గుంతకల్ పాసెంజర్	గదగ్	14–55	గుంతకల్	22–05
229 గుంతకల్–గదగ్ పాసెంజర్	గుంతకల్	03–00	గదగ్	10–45
86 బెంగుళూరు–సికింద్రాబాదు పాసెంజరు	బెంగుళూరు సిటీ	8–45	ద్రోణాచలం	రాక 21–30 పోక 22–00
121 తిరుపతి ఫాస్ట్ పాసెంజర్	రేణిగుంట	02–20	తిరువిరాపల్లి	పోక 20–45

VIII. 1–10–1964 నుండి త్రూ మరియు సెక్షనల్ కారేజి సర్వీసులలోను, ఏర్‌కండిషన్ సర్వీసు మరియు స్లీపర్ కోచ్ సర్వీసులలోను రాగల మార్పులు క్రింద నూచింపబడినవి.

త్రూ మరియు సెక్షనల్ కారేజ్ సర్వీసులు

1. ప్రవేశపెట్టబడినవి

బ్రాడ్ గేజ

(i) బొంబాయి–మంగుళూరుల మధ్య నెం. 13/41/1 మరియు 2/25/42/14 లలో ఒక III వ తరగతి (వారమునకు మూడుసార్లు) త్రూ బోగీ నడుపబడును. ఈ విధముగ త్రూ బోగీ నడుపబడు రోజులు క్రింది విధముగ యుండును.
బొంబాయినుండి — సోమ, గురు మరియు శనివారములు.
మంగుళూరునుండి — సోమ, బుధ, మరియు శుక్రవారములు.

(ii) న్యూఢిల్లీ మెరియు కొచ్చిన్ హార్బర్ టర్మినస్‌లమధ్య నెం. 22/23/27/30 & 25/42/21 లలో I & III తరగతుల బై కంపోజిట్ (వారములో 5 సారులు) బోగీ నడుపబడును. ఈ త్రూ బోగి నడుపబడు రోజులు క్రింది విధమునుండును.
కొచ్చిన్ హార్బర్ టర్మినస్‌నుండి — సోమ, మంగళ, బుధ, శుక్ర, మరియు శనివారములు.
న్యూఢిల్లీనుండి — ఆది, సోమ, మంగళ, గురు మరియు శుక్రవారములు.

(iii) న్యూఢిల్లీ — మంగుళూరుల మధ్య నెం. 22/23/27/29 మరియు 2/25/42/21 లలో I మరియు III వ తరగతి బైకంపోజిట్ (వారమునకు 2 సార్లు) బోగీ నడుపబడును. ఇది నడుపబడు రోజులు క్రింద తెలుపబడినవి.
మంగుళూరునుండి — మంగళ మరియు శనివారములు.
న్యూఢిల్లీనుండి — మంగళ మరియు శుక్రవారములు.

(iv) మద్రాసు – లక్నోలమధ్య జాన్సీ మరియు కాన్పూరు మార్గములో నెం. 15/105 మరియు 106/16 లలో I & III తరగతుల బైకంపోజిట్ (వారమునకు 2 సార్లు) బోగీ నడుపబడును. ఇది క్రింద తెలిపిన రోజులలో నడుపబడును.
మద్రాసునుండి, లక్నోనుండి } బుధ మరియు శనివారములు.

(v) మద్రాసు – వారణాసిల మధ్య ఇటార్సి, అలహాబాదు మార్గమున నెం. 15/27 మరియు 28/16 లలో I & III తరగతుల బైకంపోజిట్ (వారమునకు 2 సార్లు) బోగీ నడుపబడును. ఇది క్రింద తెలిపిన రోజులలో నడుపబడును.
మద్రాసునుండి, వారణాసినుండి } సోమ మరియు శుక్రవారములు.

(vi) మద్రాసు–పూనాలమధ్య నెం. 13 మరియు 14 జనతా ఎక్స్‌ప్రెస్‌లలో ఒక III వ తరగతి (వారములో 4 సార్లు) బోగీ నడుపబడును. ఇది క్రింద తెలుపబడిన రోజులలో నడుపబడును.
మద్రాసు నుండి — ఆది, సోమ, బుధ, శుక్రవారములు.
పూనా నుండి — ఆది, మంగళ, బుధ, శుక్రవారములు.

(vii) మచిలీపట్నం–నరసాపూరులమధ్య గుడివాడ, భీమవరం మార్గంలో నెం. 486/495 మరియు 496/485 లలో ఒక III వ తరగతి బోగీ నడుపబడును.

మీటరుగేజి

(i) హుబ్లి–సికింద్రాబాదుల మధ్య నెం. 222/CR. 554 మరియు CR 553/221 లలో ప్రస్తుతము నడుపబడుచున్న మూడవ తరగతి బ్రేక్ & లగేజి త్రూ బోగీతోపాటు మరియొక III వ తరగతి బోగీ నడుపబడును.

(ii) ద్రోణాచలం – గుంటూరులమధ్య నెం. 221 మరియు 222 లలో ప్రస్తుతము నడుపబడుచున్న III వ తరగతి బోగీతోపాటు మరియొక III వ తరగతి బోగీ నడుపబడును.

2. త్రూ మరియు సెక్షనల్ కారేజీలలో మార్పులు

బ్రాడ్ గేజ

(i) ప్రస్తుతము వారములో 4 దినములు, నెం. 11/19 మరియు 20/12 రైళ్ళ వెంట బొంబాయి, మరియు కొచ్చిన్ హార్బర్ టర్మినస్ మధ్య నడుపబడుచున్న త్రూ బైకాంపోజిట్ I & III తరగతుల బోగీ, ప్రతిదినము నడుపబడును.

(ii) ప్రస్తుత వారములో రెండు దినములు, నెం. 8/15 మరియు 22/23 రైళ్ళ వెంట బెంగుళూరు సిటీ మరియు న్యూఢిల్లీల మధ్య నడుపబడుచున్న బైకంపోజిట్ I & III తరగతుల బోగీ, వారమునకు 5 దినములు 40/21 మరియు 22/23 రైళ్లవెంట నడుపబడును. ఆ దినములు యీ క్రింది విధముగా నుండును.
ఢిల్లీనైపు నుండి : ఆదివారములు — సోమవారములు — మంగళవారములు — గురువారములు — శుక్రవారములు
బెంగుళూరు నైపునుండి : ఆదివారములు, మంగళవారములు, బుధవారములు, గురువారములు, శనివారములు

(iii) ప్రస్తుతము వారమునకు మూడుమార్లు నెం. 12 & 11 ఎక్స్‌ప్రెస్ వెంట నడుపబడుచున్న బాంబే–గుంతకల్లు స్పెషల్–బైకాంపోజిట్ I & III తరగతుల బోగీ, గుంతకల్లు నుండి 12 వ నెంబరు బండివెంట ఆదివారములు, మంగళ వారములు, శుక్రవారములందును, బొంబాయినుండి 11 వ నెంబరు బండివెంట ఆదివారములు, మంగళవారములు, గురువారములందు నడుచును.

(iv) ప్రస్తుతము మద్రాసు మరియు కొచ్చిన్‌హార్బరు టర్మినస్‌లమధ్య నెం. 23/27/39 మరియు 29/28/24 బండ్లవెంట వెళ్లుచున్న I & III తరగతులతో ఒక బైకాంపోజిట్ బోగీ మరియొక III వ తరగతి బోగీ నెం. 41/26మరియు29/28/24 రైళ్ల వెంట నడుపబడును.

(v) ప్రస్తుతము రేణిగుంట మరియు వాల్తేరుల మధ్య నెం. 441/4 మరియు 3/444 బండ్లనడుపబడుచున్న I & III తరగతుల బై–కాంపోజిట్ బోగీ, నెం. 441/4 & 3/74 బండ్ల వెంట నడుచును.

మీటర్ గేజి

I. ప్రస్తుతము బెంగుళూరు మరియు విజయవాడలమధ్య నెం. 86/226 మరియు 225/85 బండ్లవెంట నడుచుచున్న I& III తరగతుల బైకాంపజిట్ బోగీయు మరియు III వ తరగతుల బోగీయు, బెంగుళూరు సిటీ, గుంటూరుల మధ్య మాత్రమే నడుచును.

II. ప్రస్తుతము ద్రోణాచలము మరియు విజయవాడల మధ్య నెం. 221 మరియు 222 రైళ్ళవెంట నడుచుచున్న ఒక III వ తరగతి బోగీ ద్రోణాచలము, గుంటూరుల మధ్య మాత్రమే నడుచును.

4. స్లీపర్ కోచ్ సర్వీస్ ప్రవేశపెట్టుట :

(i) బొంబాయి మరియు కొచ్చిన్ హార్బర్ టర్మినస్ మధ్య నెం. 13/41/26 & మరియు 25/42/14 బండ్లవెంట ఒక III వ తరగతి త్రిటైర్ స్లీపర్ కోచి (పాత నమూనా) నడుపబడును.

5. నెం. 5 & 6 మద్రాస్–మేట్టుపాళెం నీలగిరి ఎక్స్‌ప్రెస్‌ల వెంట ఏర్‌కండిషన్డు కోచీ సర్వీస్

మద్రాసు & మెట్టుపాళెముల మధ్య 4 దినముల కొకమారుగాక, వారమునకు రెండు దినములు, 4 బర్తులున్ను, 5 కూప్ కంపార్టుమెంటులున్నగల ఒక పూర్తి ఏర్‌కండిషన్డ్ కోచి, 5 & 6 నీలగిరి ఎక్స్‌ప్రెస్‌ల మద్రాసునుండి ఆదివారములు, గురువారములలోను, మెట్టుపాళెంనుండి బుధవారములు. శనివారములలోను నడుచును. ఇది 1–10–64 తేదీనాడు అమలులోకి రాగల పబ్లిక్ టైమ్‌టేబిల్సునందలి సమాచారమును రద్దుపరుస్తూ ఏర్పాటుచేయబడినది.

6. రైళ్లలో యేర్పాటు చేయవలసిన వసతి తరగతులు

నెం. 39 & 49 మద్రాసు–బెంగుళూరు బృందావన్ ఎక్స్‌ప్రెస్‌లున్ను, నెం: 41 & 42 మద్రాస్–జాలార్‌పేట ఎక్స్‌ప్రెస్‌లున్ను, మొదటి మరియు మూడవ తరగతి వసతులు మాత్రమే కలిగియుండును.

IX. కొత్త వేళలను అందుకొనుట

రైళ్ళన్నియు కొత్త వేళలను 1964 సెప్టెంబరు 30 వ తేది/1964 అక్టోబరు 1 వ తేదీ అర్ధరాత్రి వేళలో కొత్త వేళలనందుకొనును లేదా అటుపిమ్మట వీలున్నంత త్వరగా అందుకొనును. కానీ యీ క్రింది రైళ్లు మాత్రము కొత్త వేళలలో 30–9–64 నుండియే నడుపబడును.

(i) నెం. 41 మద్రాసు–జాలార్పేట ఎక్స్‌ప్రెస్ 30–9–64 తేదీన బయలుదేరును.
(ii) నెం. 26 బెంగుళూరు–జాలార్పేట ఎక్స్‌ప్రెస్ బెంగుళూరు సిటీ 30–9–64 తేదీన వదతి సరాసరి కొచ్చిన్ హార్బర్ టర్మినస్‌కు పోవును.
(iii) నెం. 25 జాలార్పేట–బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్ కొచ్చిన్ హార్బర్ టర్మినస్ నుండి 30–9–64 తేదీన బయలుదేరును.
(iv) నెం. 73 బిట్రగుంట–కాకినాడ పాసింజరు రేణిగుంటనుండి 30–9–64 తేదీన బయలుదేరును.
(v) నెం. 74 కాకినాడ–బిట్రగుంట పాసింజరు 30–9–64 తేదీన బిట్రగుంట చేరుకొగానే అచ్చటినుండి సరాసరి రేణిగుంట పోవును.

X అచ్చుపడిన టైమ్‌టేబిల్సుకు సవరణలు :

కొత్త టైంటేబిలుకు ఈ క్రింది దరిమిలా సవరణలు చేయబడినవి :

(i) టేబిల్ నెం. 4 (పేజి 19 & 20) రెయిన్ నెం. RC 18
రాజమండ్రి రాక 00–15
పోక 00–20

(ii) టేబిల్ నెం. 15–A (పేజి 40) (రెయిన్ నెం. 498
తరిగొప్పుల పోక 5–38

XI మధ్య స్టేషనుల వేళలు, యితర వివరములు :

మెయిలు, ఎక్స్‌ప్రెస్ పాసింజరు రైళ్ళ ఇతర వివరములు, మధ్య స్టేషనులలో రైళ్ళ రాకపోక వేళలు, తెలిసికొనుటకు, స్టేషనులలో నిక్రియింపబడు టైంటేబిల్సు చూడగోరడమైనది. లేక స్టేషనులో వుంచబడియున్న టైటు టైం టేబిల్సు చూడగోరడమైనది.

మద్రాసు–3 || చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

బ్యాంకు రేటు ఐదు శాతానికి హెచ్చింపు

టి. టి. కె. ప్రకటన: ప్రభుత్వ వ్యయంలో కోతకు కృషి: పరిశ్రమలకు దెబ్బ అని కొందరి విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 :

ధరల పెరుగుదలను అరికట్టే లక్ష్యంతో భారత ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు కొన్ని చర్యలను ప్రకటించారు. బ్యాంకు రేటును నూటికి అరవంతు పెంచడం, నిర్మాణాత్మక ప్రయోజనాల నక్రమఆర్థికావసరాలు దెబ్బతినకుండా ఎరపత్తిపై అదుపులో సవరణలు చెయ్యడం ఈ చర్యలలో ముఖ్యమైనవి.

సెప్టెంబర్ 26 వ తేదీనుంచి బ్యాంకి రేటు నూటికి ఐదువంతులు వుంటుంది.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలచే అమలుపైన పొదులు పాటించడం లోటు బడ్జెట్‌లు నీతైనంతవరకు తగ్గించడంకూడా టి. టి. కె తలపెట్టినచర్యలలో కలవు.

ఇంకోపెరుగంటకు వాయిదావేయదుతుందనగా లోక్‌సభలోచేసిన ప్రకటనలో దీర్ఘకాలికపు డిపాజిట్‌లపై వడ్డీరేట్లు త్వరలో పెంచబడు తవని శ్రీ కృష్ణమాచారి అన్నారు. ప్రజల నుంచి మరికొన్ని డిపాజిట్లు సేకరించడం, అదాలు ఖర్చుచెయ్యకుండా నివారించడం దీని లక్ష్యమై వున్నదన్నారు.

స్వల్పకాలిక, దీర్ఘకాలిక డిపాజిట్లపై వడ్డీరేట్లలో ఏమంత వ్యత్యాసం లేకపోవడం డిపాజిట్‌ల సమీకరణకు ప్రోత్సాహకరం కాకుండా వున్నదన్నారు. అందువల్ల డిపాజిట్‌రేట్ వ్యవస్థను మరింత క్రమపద్ధతిలో పెట్టి దీర్ఘకాలికపు డిపాజిట్లను మరింత ఆకర్షవంతం చెయ్యాలని తలపెట్టామన్నారు.

ధరల పరిస్థితి మరీ అధ్వాన్నమై పోయినందున, ప్లానింగ్ జయప్రదం కావడానికి, ఒకవిధమైన స్థిరీకరణ సాధించడానికి ఉన్న నిధులను చాలాపొదుపుగా వాడుకొనడం అవసరమన్నారు.

70 కోట్ల రూపాయలవరకు స్వయం తగ్గించాని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రప్రభుత్వాలుకూడా పరిస్థితులను సింహావలోకనం చెయ్యాలని అన్నారు. కేంద్రం బోలెడంత సహాయంచేస్తూవున్నా పెక్కు రాష్ట్రాల ఆర్థికపరిస్థితి అందోళన కలిగిస్తూనే వున్నదన్నారు.

వాణిజ్యపు బ్యాంకుల నిధినిక్షేపాలూ, బ్యాంకులయిచ్చే ఋణాలూ వీటితో పోల్చి చూస్తే రిజర్వుబ్యాంకి ఋణాలు వెయ్యగల భారం ఎంతటిదో గమనించేదుకు ఇకముందు చర్యలు తీసుకోబడగలవన్నారు. ఋణాలకంటె వాటిభారానికి ప్రాధాన్యం యివ్వడం జరుగుతుందన్నారు.

సంవత్సరంలో ధరలు నూటికి 14 వంతులుమించి పెరిగినవని, ఇందువల్ల ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి హెచ్చుతున్నదని చెప్పారు. పన్నులకు కటకట ఏర్పడింది కాబట్టి లోటు బడ్జెట్‌లు పరిస్థితిని మరింత తీవ్రం చెయ్యగలవన్నారు. వ్యక్తిస్వామిక రంగంలోని లోటుపాట్లనుకూడా పరిదిద్దవలసి వున్నదన్నారు.

ఈ పరిస్థితు లన్నింటిని రిజర్వుబ్యాంకి సింహావలోకనంచేసి, వెంటనే బ్యాంకిరేటు నూటికి ఐదువంతులకు పెంచాలని నిర్ణయించినట్లు శ్రీ టి. టి. కృష్ణమాచారి వక్కాణించారు.

విమర్శలు, ప్రశంసలు

శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో ప్రకటించిన చర్యలపై కొందరు విమర్శించగా మరికొందరు కొన్ని అంశాలపై హర్షం వ్యక్తంచేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు పాటించడమూ దీర్ఘకాలికపు డిపాజిట్‌లకు వడ్డీరేట్లు పెంచడం హర్షామోదాలుపొందగా బ్యాంకిరేటు హెచ్చింపు ఖండనలకు గురి అయినది.

బ్యాంకిరేటు హెచ్చింపువల్ల ఋణాలు మరింతభారమై పోగలవని లోక్‌సభలోని పారిశ్రామికవర్గ సభ్యుడు, ఆర్. ఆర్. మొరార్కా అనే మరొక కాంగ్రెస్ సభ్యుడు విమర్శించారు.

"ఈవరకే ఋణాలు హెచ్చు ఖర్చుపైయిస్తున్నారు. పరిశ్రమలకా తగినంత ధనం పుట్టడంలేదు. ఈపరిస్థితులలో బ్యాంకిరేటు హెచ్చింపు పారిశ్రామికాభ్యుదయంపై గొడ్డలి వేటు కాగలదు" అని శ్రీ టాంటియా అన్నారు.

షేర్ మార్కెట్ దెబ్బతింటుందని శ్రీ మొరార్కా చెప్పారు. బ్యాంకిరేటు హెచ్చింపువల్ల పెట్టుబడుల పరిస్థితి మెరుగుపడదన్నారు. నిర్మాణాత్మక కార్యాలకు కూడా ఋణాలు మరింత భారమై పోగలవని ఆయన విమర్శించారు.

'బంద్'ను విఫలం చేసినందుకు ప్రజలకు నాయకుల కృతజ్ఞత

విద్యార్థుల ఊరేగింపుపై లాఠీఛార్జి జరిగినట్లు ప్రతిపక్షం ఆరోపణ

హైదరాబాద్, సెప్టెంబరు 26 : భారత్‌బంద్ సందర్భమున నిన్న సాయంత్రం పెద్ద ఊరేగింపు ఒకటి జరిగింది. చార్మినార్‌నుంచి బయలుదేరిన ఈ ఊరేగింపు ప్రధానమైన వీధులగుండా తిరిగి చివరికి విక్టరీ క్రీడామైదానంలో బహిరంగసభగా మారింది.

ఈ సభలో శ్రీ మక్దుం మొహియుద్దీన్, ఇతర ప్రతిపక్షనాయకులు ప్రభుత్వ ఆహారవిధానమును విమర్శించారు. ఆహార ధాన్యములను తెప్పించి ప్రజల ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వము ఏమీ చేయడంలేదన్నారు.

నగరపోలీసు కమిషనర్ సర్దార్ ప్రహ్లాద్ సింగ్ పర్యవేక్షణక్రింద పోలీసు బందోబస్తు బాహుళ్యముగా జరిగింది.

విక్టరీక్రీడా మైదానములో జరిగిన బహిరంగసభలో సభకు అధ్యక్షతవహించిన శ్రీ బద్రీ విశాల్ పిట్టీ ఉర్దూషరీఫ్ పాఠశాల విద్యార్థులపై లాఠీఛార్జి జరిగినట్లు ప్రకటించారు.

చార్మినార్‌దగ్గర పెద్దఊరేగింపులో చేరుటకు పాఠశాలనుండి ఊరేగింపుగా బయలుదేరిన విద్యార్థులపై లాఠీఛార్జి జరిగినట్లు ఆయనవెప్పారు. కొంతమంది విద్యార్థులను నిర్బంధములోకి తీసుకున్నట్లు తెలియజేశారు.

ప్రభుత్వ ఆహారవిధానమును, లాఠీఛార్జీని నిరసిస్తూ సభలో తీర్మానముచేశారు.

పోలీసువర్గాలలో నివారించగా లాఠీఛార్జి లేదని తెలిసింది.

భారత్ బంద్ ఊరేగింపులు వీధులు దాటగానే కొంతమంది దుకాణాలను తెరవడము ప్రారభించారు. సంఘవిద్రోహుల చర్యలకు భయపడి కొంతసేపు దుకాణాలను మూసివేయవలసివచ్చినట్లు వారు అంటున్నారు.

జంటనగరాల్లో "భారత్ బంద్" పూర్తిగా విఫలమైందని నగర కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ అన్నారు. అయితే ఉదయం ఊరేగింపువెళ్ళిన మార్గములో చాలా దుకాణాలను మూసివేసినట్లు ఆయన వప్పుకున్నారు.

భారత్ బంద్‌లో పాల్గొనవలదని తాము చేసిన విజ్ఞప్తిని మన్నించినందుకు శ్రీ సత్యనారాయణ జంటనగరాల ప్రజలకు కృతజ్ఞత తెలిపారు. చౌకదుకాణాలద్వారా ఆహారం పంపిణీలో కనిపిస్తున్న లోపాలను, ఇతర ఇబ్బందులను నగర కాంగ్రెసు ప్రభుత్వంవారి దృష్టికి తెస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

దుకాణాలను తెరచి యథావకారం వ్యాపారమును సాగించినందుకు వర్తకులను అభినందిస్తూ హైదరాబాద్ వర్తకసంఘం అధ్యక్షుడు శ్రీ బనార్సీలాల్‌గుప్తా ఒక ప్రకటన చేశారు.

'భారత్ బంద్' జయప్రదంగా లేదని మేయర్ శ్రీ యం. ఆర్. శ్యామారావు అన్నారు. అయితే ప్రతిపక్షసభ్యులు ఆగస్టు 26 వ జరిగిన హైదరాబాద్ బంద్‌కంటే ఇది మెరుగుగానున్న, ప్రోత్సాహకరముగాను వుందన్నారు.

పలుచోట్ల అరెస్టులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: నిన్నదేశంలో కొన్నిచోటుపక్షాల ప్రోద్బలంతో జరిగిన 'భారత్‌బంద్' దాదాపు విఫలమై పోయింది.

పశ్చిమ బెంగాల్‌లో ఒక తుఫాన్‌గంజ్ అనేచోటతప్ప తక్కిన అన్నిచోట్ల ఈ బంద్ శాంతంగా నడిచిపోయింది. తుఫాన్‌గంజ్‌లో జనం ఒక పోలీసు బృందంపై దాడిచేయగా ఆ పోలీసులు కాల్పులు సాగించారు. కాని ఈ కాల్పులతో ఎవరు క్షతగాత్రులు కాలేదు.

ప్రధానమంత్రి ప్రజలను ఈ బంద్‌ను ప్రోత్సహించవద్దంటూ చేసిన విజ్ఞప్తి పని చేసిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సేన్ అన్నారు.

మధ్యప్రదేశ్‌లో జనజీవితం మామూలుగా నడిచిపోయిందని భోపాల్‌నుంచి వచ్చినవార్తల వల్ల తెలుస్తున్నది.

బొంబాయిలో ఈ 'బంద్'పేర నామ పక్షాలవారు ప్రభుత్వం విధించిన నిషేధోత్తర్వులను ఉల్లంఘించారు. ఇందుకుగాను 204 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

అహ్మదాబాద్‌లో 57 మందిని అరెస్టు చేశారు.

ఢిల్లీలో ఈ 'బంద్' ఎంతమాత్రం పని చెయ్యలేదు. నగరంలోదుకాణాలన్నీ పనిచేశాయి.

రాజస్థాన్‌లో బికనీర్ డివిజన్‌లోని 'ఛూరు' అనేచోట పోలీసులు లాఠీఛార్జి చేశారు. అరెస్టు చేసిన వారిని పోలీసుస్టేషన్‌కు తీసుకు పోతూవుంటే జనం ఆ పోలీసులపై రాళ్లు రువ్వారు. అప్పుడు ఈ లాఠీఛార్జి జరిగింది. కొంతమంది పోలీసులకు రాళ్ల దెబ్బలు తగిలాయి.

రాజస్థాన్‌లో మొత్తం 24 మందిని అరెస్టు చేశారు.

మహారాష్ట్ర ప్రదేశ్‌లో శ్రీ రాంపూర్ అనేచోట పోలీసులు జనాన్ని చెదరగొట్టడానికి లాఠీఛార్జి చేశారు.

ఒరిస్సాలో బారిపడా, బాలాసోర్, బర్హంపూర్‌లోతప్ప తక్కిన అన్నిచోట్ల 'బంద్' దెబ్బతింది. ఈ రాష్ట్రంలో 50 అరెస్టులు జరిగాయి.

కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికగా మంతనాలు

భారత, చైనాదేశాలకు ప్రపంచ యువజన సదస్సు విజ్ఞప్తి : పెకింగ్‌కు ఘోర పరాజయం

మాస్కో, సెప్టెంబరు 24: కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికగా తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవలసిందని భారత–చైనా దేశాలకు విజ్ఞప్తిచేస్తూ ప్రపంచ యువజన సదస్సు నేడు అత్యధిక సంఖ్యాబలంతో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

చైనా ప్రతినిధులు గట్టిగా ప్రతిఘటించినప్పటికీ, తీర్మానం ఈ వేళ వేకువజామున ఆమోదించబడింది.

సింహళం, ఘనా ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలంగా 119 ఓట్లు, వ్యతిరేకంగా ఎనిమిది ఓట్లు పడ్డాయి. 21 ప్రతినిధివర్గాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

చైనా, ఇండొనేషియా, ఉత్తరకొరియా, ఉత్తర వియత్నాందేశాలు తీర్మానాన్ని వ్యతిరేకించాయి.

ఒక్కొక్క దేశంనుంచి వచ్చిన యువజన సంస్థల ప్రతినిధివర్గాల సంఖ్య ప్రాతిపదికగా ఓటింగ్ జరిగింది.

ఈ విధంగా చైనాకు రెండు ఓట్లు, ఇండొనేషియాకు నాలుగు ఓట్లు, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాంలకు ఒక్కొక్క ఓటు లభించాయి.

తీర్మానంలో ఇలా ఉంది : "సంఘర్షణలు నిల్చిపోయినప్పటికీ, భారత–చైనా సంహద్దు వివాదం ఇంకా పరిష్కారం కాలేదన్న విషయం, ప్రపంచ యువజన సదస్సులో పాల్గొంటున్న మేము గుర్తించక తప్పింది కాదు. ఈ వివాదం దురదృష్టకరమైన పరిణామం. దీనివల్ల శాంతిసాధనలక్ష్యం నెరవేరకపోవటమేకాక, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా రాజ్యాల ప్రజల విమోచనోద్యమాలకు ఎలాంటి

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ భాద్రపద బ॥ షష్ఠి 1964 సం॥ సెప్టెంబర్ 27 ఆదివారం ఆ॥ షష్ఠి వ. 11-39; రోహిణి వ. 12-34; శేషవ్యయం ఉ. 6-31కు; వర్జ్యం సా. 5-51 ల 7-22 కు. ఆ॥ సప్తమి సెప్టెంబర్ 28 సోమవారం సో॥ సప్తమి వ. 9-33; మృగశిర వ. 11-12; వర్జ్యం రా. 7-9 ల 8-40 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరిందించి
వరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ భాద్రపద బ॥ షష్ఠి
ఆదివారం

'బంధ్' విఫలం

దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టు ప్రభృతి వామపక్షాలు మొన్న ఒక్కరోజుపాటు జరిపిన భారత్ బంద్ విఫలమై పోయింది. ఆ ఖరికి. వామపక్షాలకు తగినంత పలుకుబడి, ప్రాబల్యం గల కలకత్తావంటి నగరంలోనే, హర్తాళ్ నట్ల జనసామాన్యము, ప్రత్యేకించి శ్రామికవర్గాలు, ఉత్సాహం చూపలేదంటే, మద్రాసువంటి మిగతాచోట్ల అసలు ఈ బంద్ జరిగిన జాడ కన్పించకపోవడంలో ఆశ్చర్యం లేదు. అదీగాక ఇటీవల ఈ ప్రతిపక్షాలు గుజరాత్, మహారాష్ట్ర, కేరళ, హైదరాబాదు మొదలైన ప్రాంతాల్లో రాష్ట్రీయబంద్‌లు నిర్వహించి విఫలమైనప్పుడు భారత్ బంద్ అందుకు భిన్నంగా ఉంటుందనుకోవడం భ్రమ.

ఈ బంద్‌లు విఫలమైనాయంటే, దేశంలో ఆహారపరిస్థితి మెరుగైందనీ ధరలు తగ్గాయనీ కాదు. ఆహార కొరతవల్ల ఏర్పడిన ఒక క్లిష్టపరిస్థితిని ప్రతిపక్షాలవారు స్వార్థ రాజకీయ ప్రయోజనానికి వినియోగించుకోడానికి ఈ ప్రదర్శనలు తలపెట్టారని ప్రజలు తెలుసుకోగలగటమే వీటి వైఫల్యానికి ముఖ్య కారణం. ఈ మధ్య ఆహారశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం లోక్‌సభలో ఇదే ఆరోపణ చేయగా ప్రతిపక్షాలవారికి చాలా ఆగ్రహం వచ్చింది. కాని ఈనాడు ఆహార కొఱతకు కేవలం ప్రభుత్వాన్నే నిందించరాదని, పరిస్థితి ఇంత క్లిష్టంగా మారడానికి ఇంకా అనేక కారణా లున్నవని ప్రతిపక్షాలకు తెలుసు. అటువంటప్పుడు ఆ హారసమస్యా పరిష్కారానికి అనువైన సూచనలు చేస్తూ, యథాశక్తి సహకరించడంవాటివిధి; అదేమీ లేకపోగా తప్పంతా ప్రభుత్వానిదేనన్నట్లు, ఇలాంటి ప్రదర్శనలు జరపడంలో రాజకీయ ఉద్దేశ్యం గాక మరేమిటి? ప్రజలను మేల్కొల్పడానికి ఆహార పరిస్థితిపై ప్రభుత్వదృష్టిని లగ్నం చేయడానికి ఈ ప్రదర్శనలను సంకల్పించినట్లు ప్రతిపక్షాలవారు చెబుతున్నారు. అధికధరలతో, ఆహారకొరతతో అవస్థపడుతున్న జనానికి, వారి అవస్థ ఎటువంటిదో వేరే చెప్పనవసరం లేదు. పరిస్థితిని పట్టించుకోకుండా ప్రభుత్వం నిద్రపోతూ ఉంటే, ఈ ప్రదర్శనలు జరపడంలో కొంత అర్థం ఉంటుంది. కాని దేశంలో ఆహారపరిస్థితి ఎంత క్లిష్టంగా ఉందో ఈ ప్రతిపక్షాలకన్నా ముందే ప్రభుత్వం గ్రహించింది. అటు పార్టీస్థాయిలోనూ, ప్రభుత్వస్థాయిలో పరిష్కారమార్గాలు ఆలోచించడం జరిగింది. పార్లమెంటు సమావేశం ప్రారంభం కాగానే ప్రభుత్వం తనకు తానే ఒక ప్రతిపాదన తెచ్చి ఆహార సమస్యను చర్చకు పెట్టింది. ఈ సమస్యా పరిష్కారానికి తాను సంకల్పించిన చర్యలేమిటో వివరించింది. ఈ లోగా బియ్యానికి గరిష్ఠ ధరలు నిర్ణయించడం, అక్రమనిల్వలను జెలికి లాగేందుకు తగిన అధికారాలు చేపట్టడం, వీటితోపాటు విదేశాలనుండి భారీ ప్రమాణంలో ఆహార ధాన్యాల దిగుమతులు ఏర్పాటు చేయడం—ఈ మొదలైన వివిధరకాల చర్యలు తీసుకొంటోంది. ద్రవ్యోల్బణాన్ని, తద్వారా ధరలనుతగ్గించేందుకు ఇప్పుడు రిజర్వుబ్యాంకు వడ్డీరేటును పెంచుతూ, పరపతి బిగించడానికికూడా ప్రభుత్వం నిశ్చయించింది. ఈ చర్యలవల్ల ఏ మాత్రం ఫలితం ఉంటుందంటే అది వేరేవిషయం. కాని ఈ సమస్యా పరిష్కారంలో ప్రభుత్వ నిజాయితీని, చిత్తశుద్ధిని శంకించడంమాత్రం అనుచితం.

అయితే ఈ బంద్‌లు విఫలమైనంతమాత్రాన, అంతా సవ్యంగా ఉందని, ధరలు తగ్గేటంతవరకు ప్రజలు ఓపిక పట్టగలరని ప్రభుత్వం సంతృప్తి పడడం ప్రమాదకరం. ప్రభుత్వం ఇప్పటికి అనేక చర్యలు తీసుకున్నప్పటికే, మార్కెట్‌లో ఆహారధాన్యాల ధరలు అదుపులోకి రాలేదు సరిగదా, అధిక ధరలకైనా ఆహారధాన్యాలు దొరకడంలేదు; అఖరికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన చౌకదుకాణాలలోకూడా ఆహారధాన్యాలు కరవైపోయాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రతిపక్షాలు ఆ అవకాశాన్ని వినియోగించుకుని తీరుతాయని, ప్రజల సహనానికికూడా ఒక హద్దు ఉంటుందని గ్రహించి, తాము అమలు జరుపుతున్న చర్యలలో లోపాలు సరిదిద్దడానికి ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేయాలి; అలాగే వర్తకవర్గాలు కూడా సమస్య తీవ్రతను, ప్రజల అవస్థను అర్థం చేసుకుని నిజాయితీగా వ్యవహరించేట్లయితే ప్రభుత్వం ఇంకా తీవ్రచర్యలకు సిద్ధపడాల్సిన అవసరం తప్పుతుంది.

కైరోసభకు భారత ప్రతినిధివర్గం

ప్రతినిధులలో గోపాలరెడ్డి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కైరోలో జరిగే నిర్బంధదేశాలసభకు నాయకత్వంవహించి తీసుకుని వెళ్తున్న భారతప్రతినిధివర్గం పేర్లను నేడిక్కడ ప్రకటించారు.

ప్రతినిధివర్గంలో 11 మంది సభ్యులు ఉన్నారు. వారు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ఇద్దరు పార్లమెంటు సభ్యులు, ఒక అధికారి, ఏడుగురు అధికారులు.

వీరికితోడు యు.ఏ.ఆర్, బెల్జియంలోని భారత రాయబారులు శ్రీ ఎస్.ఎస్. హక్సార్, శ్రీ కె. బి. లాల్‌కూడా భారతప్రతినిధి వర్గంలో వచ్చి చేరుతారు.

భారతప్రతినిధివర్గం సభ్యుల పేర్లు: శ్రీ స్వరణ్‌సింగ్ (విదేశాంగమంత్రి), డాక్టర్ బి. గోపాలరెడ్డి ఎం.పి, శ్రీయుతులు అన్వార్ హుస్సాని ఎం. పి, ఎల్. కె. ఝా ((ప్రధాని కార్యదర్శి), రాజేశ్వర్‌దయాల్ (విదేశాంగ శాఖ ప్రత్యేక కార్యదర్శి), ఆజీం హుస్సేన్ (విదేశాంగశాఖ), ఆర్. గోవర్ధన్ (విదేశాంగ శాఖ), ఎస్. ఎల్. పొప్లాయ్ (ప్రణాళిక వ్యవహారాల భారతసంఘం (ప్రధాన కార్యదర్శి), రాజేశ్వర్‌ప్రసాద్ ((ప్రధానికి ప్రత్యేక సహాయకుడు), డాక్టర్ ఎస్. గోపాల్ (విదేశాంగ శాఖ), కె. శ్రీనివాస్ (విదేశాంగశాఖ).

ప్రధాని శ్రీ శాస్త్రి అక్టోబరు 2వ తేదీన కైరోకు బయల్దేరివెళ్తున్నారు. అక్టోబరు 1వ తేదీన అక్కడ జరిగే విదేశాంగ మంత్రులసభకు హాజరయ్యే నిమిత్తం విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సెప్టెంబరు 29వ తేదీన కైరోకు బయల్దేరుతున్నారు. భారత ప్రతినిధివర్గంలో ఒకభాగం అంతకు ముందుగానే కైరో వెళ్తుంది.

సంపాదకీయం

ప్రతిపక్షాలలో గందరగోళం

శ్రీ ఇంద్రమల్ హోత్ర

శ్రీ నెహ్రూ మరణానంతరం, ప్రజల దృష్టి సహజంగా కాంగ్రెస్‌మీద, కాంగ్రెస్‌లో నడుస్తున్న వ్యవహారాల మీద కేంద్రీకృతమైంది. కాని అంతలోనే ఆ ఆలోచన అతిగా తయారైంది. సోషలిస్టులు ప్రతిపక్షంగా వ్యవహరించబడే పార్టీలు, వర్గాలు, వ్యక్తులలో గోచరించే ముఖ్యమైన పరిణామాలను గూడా పట్టించుకోవటం లేకుండా పోయింది.

ఈ అస్తవ్యస్త పరిస్థితి ఇప్పుడిప్పుడు చక్కబడుతున్నది. ప్రస్తుత పార్లమెంటు సమావేశం ప్రారంభమైన తరువాత జరిగిన రెండు సంఘటనలు, ఈ దృష్టిని ప్రతిపక్షాల వైపు మళ్లించటానికి తోడ్పడ్డాయి.

మొదటిది అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చ. ఈ చర్చలో ప్రతి పక్షాలు ప్రదర్శించిన ప్రజ్ఞ పూజ్యం. అమోఘమైన స్వర్గీయ ప్రధాని ప్రతిష్ఠ అక్కడ హాజరుగా లేక పోవటం, ఆహార పదార్థాల ధరలు అసంఖ్యితంగా పెరిగి పోవటం—కేరళ, ఒరిస్సాలలో అధికార పక్షానికి తల వంపులు కావటం, ఇలాంటి సమాధానకాశాన్ని ఉపయోగించుకొని ప్రతిపక్షం ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చను బహు సులభంగా రక్తి కట్టించ వలసింది. దీనికి బదులు ఈ చర్చ అతి పేలవంగా తయారైంది. ప్రభుత్వాన్ని నిర్మొహమాటంగా విమర్శించే ఫ్రాంక్ ఆంథోనీ లాంటి విమర్శకుడు గూడా ఈ తీర్మానం యొక్క వైఫల్యాన్ని ఉద్ఘాటించ వలసిన పరిస్థితి తటస్థించింది. సంయోజితము, సమైక్యము అయిన పంథాలో కాకుండా పరస్పర వ్యతిరేక భావాలు గల విభిన్న వ్యక్తులు మనలేని వాదంతో అట్టాంటి అభిశంసనీ తీర్మానాన్ని తెచ్చే బదులు అసలు తీర్మానాన్ని తేకుండా ఉంటే ఉత్తమంగా ఉండేదని ఆయన అనటం నమంజసంగా ఉంది.

ఇక రెండవది— గుర్రపు డెక్క ఆకారంలో ఉన్న లోక్ సభ హాలులోని ప్రతిపక్షాల మొదటి బెంచిలో సీటీ చప్పుడూ కాకుండా జరిగిన విప్లవం. అత్యధిక సంఖ్యా బలం గల ప్రతి పక్ష వర్గపు నాయకునికి, కేటాయించిన స్థానంలో, శ్రీ ఏ. కె. గోపాలన్ స్థానే స్వతంత్ర పార్టీకి చెందిన ఆచార్య ఎన్. జి. రంగా వచ్చారు. గుర్తించ బడిన ప్రతిపక్ష నాయకుడు లేని ఘటమిది. 12 సంవత్సరాలుగా (ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమిస్తూ వచ్చిన శ్రీ ఏ. కె. గోపాలన్ ఇప్పుడు వెనుకకు తగ్గవలసి వచ్చింది. ఆ తగ్గటం గూడా ఒకే సారి మూడు స్థానాలు వెనుకకు తగ్గారు. రెండవ స్థానాన్ని మితవాద కమ్యూనిస్టు వర్గం నాయకుడు ఆచార్య హీరేన్‌ముఖర్జీ ఆక్రమించారు— ఇక మూడవ స్థానానికి వచ్చిన సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎన్. ఎస్. ద్వివేదీ, పోటీ కమ్యూనిస్టు పార్టీలం రెండిటి నాయకులకు మధ్యస్థంగా ఉన్నారు.

ఈ తమాషా పరిస్థితి ముందు ముందు మరింత తమాషాగా ఉంటుంది. బీహార్ రామ్‌ఘర్ రాజా అనుయాయులైన అరడజను మంది పార్లమెంటు స్వతంత్ర పార్టీ సభ్యులు, కాంగ్రెస్‌లో చేరటానికి సిద్ధంగా ఉన్నారు. ఇదేవిధంగా మితవాద కమ్యూనిస్టులు గూడా మరి కొంత మందిని తమ వైపు త్రిప్పుకోవటం ద్వారా స్వతంత్ర పార్టీ వారి సంఖ్యను అధిగ మించగలమని ఆశిస్తున్నారు.

ఒక తామసుడైన కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు ఈ పరిస్థితిపై నూట్లాడుతూ రాజగోపాలాచారి ప్రకటన వెలువడటానికి ముందే పరిస్థితి మళ్లీ మారుతుందన్నారు.

* * *

భారత ప్రతిపక్షాల రాజకీయాలలో విచిత్ర, కొత్త విశేష మేమీ కాదు. అది ఒక జీర్ణించిన వ్యాధి. అయితే ఇందులో ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. అది విచారకరం గూడా. ఈ వ్యాధి తిరుగు ముఖం పట్టటానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్న సమయంలో మెరుగు కావటానికి బదులు క్షీణించి పోతున్నది.

కమ్యూనిస్టు పార్టీ చీలిక స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. దాని నిక్కడ పునరుద్ఘాటించవలసిన అవసరం లేదు. ఉభయవర్గాలు శాశ్వతంగా విడిపోయినట్లే చెప్పవచ్చు. ఈ విభజనకు ఇక తిరుగు లేనట్లే కనిపిస్తుంది. మితవాద కమ్యూనిస్టులు, ప్రస్తుత ప్రభుత్వాన్ని జాతీయ బూర్జువాల ప్రతినిధిగా పరిగణిస్తున్నారు. వీరు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని నూటిగా బలపరచటం లేదంటే దానికి కారణం ఉంది. నేటి ప్రభుత్వాన్ని పెద్ద భూస్వాములు, పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు ఏజెంటుగా తగవాడే అతి నాట కమ్యూనిస్టులలో కనీసం అలంకారం కోసమైనా పోటీ చేయవలసిన అవసరం, వారిని నిర్బంధిస్తున్నది. (ప్రజల (ప్రజాస్వామ్య స్థాన వర్గాలతో సహా, చాలా మంది ఆలోచనను శ్రీ శాస్త్రికి అనుకూలంగా మళ్లిస్తున్నారు.

ఇక పి. ఎస్. పిలో నుంచి కాంగ్రెస్‌లోకి తన అనుయాయులను నడిపించుకు వెళ్లిన శ్రీ ఆశోకమెహతాను ఆయన ప్రారంభించిన పంథాను పరిశీలిద్దాము.

ప్రతిపక్షం సట్టుం కావలసిన సమయంలో శ్రీ అశోకమెహతా చేసిన ఈ పని ప్రతిపక్షానికి గొడ్డలిపెట్టు లాంటిదని చాలా మంది అభిప్రాయ పడ్డారు. తన ఈ చర్య వల్ల శ్రీ నెహ్రూ, సామ్యవాద శక్తులకు ఒక్క పిసరంత గూడా సహాయ పడకపోగా పైపెచ్చు, ప్రతి పక్షాన్ని బలహీన పరచటం సహజంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి చెరుపు కలిగించారు. అస్సాం, మైసూర్ లాంటి కొన్ని రాష్ట్ర శాసన సభలలో ప్రతిపక్ష సభ్యుల సంఖ్య ప్రమాదకరంగా పడిపోయింది. పోనీ ఈ పి. ఎస్. పి. సభ్యం చేరిక వల్ల ఏ రాష్ట్రంలో అం.నా అధికారపక్ష పరిస్థితి మెరుగు అయిందా అంటే అదీ లేదు.

శ్రీ అశోకమెహతా తీసుకున్న ఈ నిర్ణయం మానసికంగా అత్యంత దారుణమైన పరిణామానికి దారితీసింది. ప్రజలు అదే సరిగా కాంగ్రెస్‌కే ఓటు చేస్తూ ఉండటానికి కారణాలను పరిశీలిస్తే, అరి రాజకీయ పైపరివారానే మారిపోయినట్లనే తేలుతుంది. ఒక చెడు సందర్భాలు ఘోర అపజయానికి దారితీస్తుందై ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ జనరల్ ఎన్నికలలోనే కాక తన ఎన్నికలలో గూడా నిజయ పరంపరను గెలుచుకున్నది. జనసామాన్యాన్ని మంత్ర ముగ్ధులను చేస్తూ, విజ్ఞానులను భ్రమింపజేసే అద్భుత మర్మం ఒకటి కాంగ్రెస్‌లో ఉంది.

* * *

కేరళ ఎన్నికలలో ప్రతిపక్షాల అదృష్టం తిరిగి పోతుందని, అనుభవం కంటె ఆశ భావాన్ని విశ్వసించే కొందరు వ్యక్తులు ఆశిస్తున్నారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అధ్యక్షమవటమైనా పోయిందని వారి భావం. నీరి ఆశకు కారణం లేక పోలేదు. దీన్ని బట్టి ఒక అసాధారణ పరిస్థితి వల్ల ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ సర్వప్రభుత్వమైనా పోవటం జరిగితే, ఒక అసాధారణ పరిస్థితి మాత్రమే కేరళలో దానిని అధికారంలోకి తీసుకు రాగలదు.

కాంగ్రెసు, కమ్యూనిస్టు పాలకుల అనుభవంలో తల బొప్పి కట్టింది కాబట్టి, కాంగ్రెస్ తిరుగుబాటుదారులు, సంయుక్త సోషలిస్టు పార్టీ, ముస్లింలీగ్, మితవాద కమ్యూనిస్టు పార్టీల సమైక్య వర్గాన్ని కేరళ ఓటర్లు ఆమోదిస్తారని కొందరు సూచిస్తున్నారు.

ఈ దక్క ప్రతిపక్షం రెండేళ్లు గనుక అధికారంలో ఉండ గలిగే పక్షంలో కేరళ అనుభవం, దేశ వ్యాప్తంగా గల ప్రతిపక్షాల కన్నిటికీ ఒక అస్త్రంగా అందుబాటులో అమరి ఉండటం మాత్రమే కాకుండా అన్ని రాష్ట్రాలకు గూడా ఒక పద్ధతిగా రూపొందుతుంది.

—('స్టేట్స్‌మన్' సౌజన్యంతో)

ఖద్దరు పరిశ్రమలో ఉద్యోగుల జీతాల హెచ్చింపు

ఖాదీబోర్డు అధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 25: ఖద్దరు వ్యాపారంలో పనిచేసే ఉద్యోగుల జీతాలను సంస్కరించినట్లు ఈ సంస్కరణ ఫలితముగా వివిధ తరగతుల ఉద్యోగులకు నెలకు రు 1 నుండి రు 10 ల వరకు లాభించగలదని ఇందుకు అయ్యే ఖర్చును ప్రభుత్వ గ్రాంట్లనుండిగాక వ్యాపారమునుండి భరించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎ. భగవంతరావు నిన్న పత్రికాప్రతినిధులతో చెప్పారు.

సిబ్బంది వ్యవస్థ పునర్నిర్మాణముతోపాటు వివిధ జీతాల్కింది సిబ్బంది ప్రమాణ నిర్ణయం కూడా జరుగుతున్నదని ఆయన తెలియజేశారు.

ఈ సంస్కరణ 1090 మంది ఉద్యోగులకు లాభిస్తుంది. కొత్త జీతాలు ఈ సంవత్సరం అక్టోబరునుండి అమల్లోకి వస్తాయి.

ఖాదీమండలిని అభివృద్ధి విభాగము, వ్యాపారవిభాగము అని రెండు విభాగాలుగాని విభజించాలని విశ్వయించినట్లు శ్రీ భగవంతరావు చెప్పారు. ఖాదీ వ్యాపారమును ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు తీసుకున్నతరువాత ఖద్దరు ఉత్పత్తి, విక్రయాలు ద్విగుణము అయినట్లుగూడా ఆయన తెలియజేశారు.

ఈ సందర్భమున బోర్డు ఏర్పాటుచేసిన ఉపసంఘం కరువుభత్యములోచేర్చి ఈ క్రింది జీతాల ప్రమాణాలను సిఫార్సుచేసింది.

పెక్కెన్(గేదు రు 250-10-300-15-450 లు, రు 120-6-150-10-250 లు, రు 75-5-100-6-160-8-200లు: రు 55-2-75-3-90-5-100లు,రు45-1-50-2-70లు.

ఇప్పుడున్న పదిరకాల జీతాలస్థానే ఇవి అమల్లోకి వస్తాయి. 1964 అక్టోబరు 1నాటి జీతమునుతేల్చి కొత్త జీతాలలో ఆరతరనాత అంచలో ఇమడుస్తారు. (ప్రతిభావంతముగా పనిచేసిన ఉద్యోగులకు అధ్వాన్న ఇంక్రిమెంట్లు ఇచ్చే అవకాశముగూడా వుంది.

ఇద్దరు వ్యాపారంలో నమిళితే ఉద్యోగులందరికీ ఈ క్రింది రేట్లప్రకారం సిటీ అలవెన్సుకూడా లభిస్తుంది.

20 వేలకుపై లక్షలోపు జనాభాగల నగరాల్లో నెలకు రు 10 లు, లక్షకుపైన 10 లక్షల జనాభాగల నగరాల్లో రు 20 లు. పది లక్షలు, అంతకుమించి జనాభాగల నగరాల్లో నెలకు రు 30 సిటీఅలవెన్సు ఏర్పాటు చేశారు.

జీవిత భీమాసంస్థ

పునర్వ్యవస్థీకరణ పథకం నిలుపుదల

లండన్, సెప్టెంబర్ 25: జీవితభీమా సంస్థ పునర్వ్యవస్థీకరణ పథకం అమలును (ప్రస్తుతానికి నిలిపివేస్తూ, కేంద్ర జీవిత భీమాసంస్థ కార్యాలయంవారు ఇక్కడి డివిజనల్ మేనేజరుకు ఉత్తరువు పంపినట్టు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

(బిటిష్ పార్లమెంటు రద్దు: రాణి ఉత్తర్వు

లండన్, సెప్టెంబరు 25: బ్రిటిష్ పార్లమెంటును రద్దుచేస్తూ రాణి శ్రీమతి ఎలిజబెత్ నేడు ఒక ఉత్తర్వును జారీచేశారు.

శ్రీ శంభుప్రసాద్

మదరాసు, సెప్టెంబరు 26: ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శిరేశంక శంభుప్రసాద్‌గారు నేటి ఉదయం కలకత్తా, మెయిలులో విజయవాడనుంచి ఇక్కడికి వచ్చారు.

కాశ్మీర్‌లో ప్రేలుడుసంఘటనలు ఇంతవరకు ఇద్దరి అరెస్టు

రాజ్యసభలో హోథీ ప్రకటన: పాక్ ఏజంట్లపనిగా అనుమానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ఈ సంవత్సరం జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో జరిగిన బాంబు ప్రేలుడు సంఘటనల సందర్భంగా ఇంతవరకు ఇద్దరు పాకిస్థాన్ ఏజంట్లు అరెస్టు చేయబడినట్లు జేశీయాంగ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఈ ఇద్దరు భారతజాతికి చెందిన వారన్నారు. ఈ ప్రేలుడులో ఉపయోగింపబడిన బాంబులకు పరిశోధించగా, అవి పాకిస్థాన్ నుంచి వచ్చినట్లు తేలిందని చెప్పారు.

ఈ సంవత్సరం మొదటినుంచి కాశ్మీర్‌లో 48 ప్రేలుడు సంఘటనలు జరిగాయని, వీటినిగూర్చి రాష్ట్రప్రభుత్వం జరిపినదర్యాప్తులవలన ఈ ప్రేలుడులకు కారణం పాకిస్థాన్ ఏజంట్లు, అనడానికి అవకాశంవున్నట్లు కన్పించిందని శ్రీ హాథీ చెప్పారు.

భద్రతకు సంబంధించిన కారణాలను పురస్కరించుకొని ఇటువంటి ప్రేలుడు సంఘటనలను అరికట్టడానికి కేంద్రం కల్పించుకొని తగుచర్యలు తీసుకోవడం మంచిది కాదా అని శ్రీ వి. ఎం. బోర్డియా ప్రశ్నించారు.

అందుకు సమాధానం ఇస్తూ రాష్ట్రంలో శాంతి రక్షణబాధ్యత కాశ్మీర్ ప్రభుత్వానిదని శ్రీ హాథీ అన్నారు. వారు అప్రమత్తంగా వున్నట్లు తెలియజేశారు.

శ్రీ ఫరీద్ అన్సారీ ప్రశ్నకు సమాధానం ఇస్తూ, పాకిస్థాన్ ఏజంట్లు కొందరు యుద్ధ నిరమణసరిహద్దులుదాటి భారత్‌లో ప్రవేశించి వుంటారని, కొందరు కాశ్మీర్‌లోనే వున్నారని మంత్రి చెప్పారు.

శ్రీ అబ్దుల్లా అనుయాయులుగాని, మౌలానాఫరూక్ అనుయాయులుగాని విధ్వంసక చర్యలకు తోడ్పడుతున్నారా అని శ్రీ జైపూరియా అడగ్గా, "ప్రేలుడు సంఘటనలకు సంబంధించినంతవరకు, ఇప్పుడు చెప్పిన దాని కన్నా వేరే సమాచారం ఏమీలే"దని శ్రీ హాథీ సమాధానం ఇచ్చారు.

కాశ్మీర్‌లో "నిడిపాక" ప్రచారాన్ని భారత ప్రభుత్వమూ కాశ్మీర్ ప్రభుత్వము సహిస్తూ వున్నందువల్ల ఇటువంటి సంఘటనలు ఎక్కువ అవుతున్నాయేమో తెలుసుకోవాలని వున్నదని శ్రీ ఏ. డి. మణి అన్నారు.

శ్రీ హాథీ: ఆరెండు వేరు వేరు విషయాలని నా అభిప్రాయం. బాంబు సంఘటనలు కొందరు దుర్మార్గులు, గూఢచారులు, ఏజెంట్లు ఒక విధమైన వాతావరణం నిర్మాణాలని ప్రయత్నిస్తున్నారు జరుపుతున్నవనులు.

ఈమధ్య కొందరు పాకిస్థాన్ ఉన్నతోద్యోగులు కాశ్మీర్‌కు వచ్చివెళ్లిన అనంతరం ఇటువంటి సంఘటనలు ఎక్కువ అయిన మాట నిజమేనా అని శ్రీ గుజాల్ అడగ్గా, మంత్రి ఆమాట నిజంకాదు అని సమాధానం ఇచ్చారు.

ఢిల్లీ మంచినీళ్లు కశ్మలం

చచ్చిన తేలుకూడా వచ్చిందని డా॥ విజయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: ఢిల్లీలో ఇప్పుడు సరఫరా అవుతున్న మంచినీరు దాదాపు కల్మషరహితమైనదనిదేభావించవచ్చునని, అయితే మరికొన్ని రోజులవరకూ అనీటిని కాచుకోవలసిందని అనుకునే వీలులేదని కేంద్ర ఆరోగ్యమంత్రి డా. సుశీలాసయ్యర్ ఈవేళ లోక్‌సభలో తెల్పారు.

నగరంలో అపరిశుభ్రమైన మంచినీరు సరఫరా కావటంపై కాంగ్రెసుసభ్యుడు డా. విజయ ప్రారంభించిన చర్చకు సమాధానమిస్తూ ఆమె ఈసంగతి చెప్పారు. రెండు వ్యవధులలోపలే జరిగిన ఈ చర్చ చాలా ఉద్వేగపూరితంగా కొనసాగింది.

సరిస్థితిసభ్యులు "చెప్పినంత ఆందోళన కరంగాలేద"ని సీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డా. కె. ఎల్. రావుకూడా హామీ ఇచ్చారు.

అయినప్పటికీ సభ్యులకు ఉపశమనం కలుగలేదు. ఢిల్లీ పురజనుల ఆరోగ్యాన్ని కాపాడలేకపోయినందుకు ఒకరు తరువాత వలువురు సభ్యులు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

ఈ" మంచినీటి పొరుకలి"నిగూర్చి విచారించేందుకు ఒక పార్లమెంటరీసంఘాన్ని నియమించాలంటూ శ్రీ హెచ్. వి. కామత్ చేసిన సూచనను సభలో అన్నిపక్షాలవారు సమర్థించారు.

ఇది నివుణులు పరిశీలించదగిన వ్యవహారమనిచెబుతూ, ఆరోగ్యశాఖమంత్రి ఆ సూచనను తిరస్కరించారు.

డా. విజయ చర్చను ప్రారంభిస్తూ, పురపాలకసంఘం సరఫరాచేసిన నీరు అని పేర్కొంటూ, చచ్చినతేలు ఉన్న నీటి నమూనాను సభవారికి చూపారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి తమవదనికి రాజీనామాచేయాలని శ్రీయుతులు హెచ్. వి. కామత్, ఎస్. ఎం. బెనర్జీ, ప్రాక్ ఆంథోనీ సహా పలువురు సభ్యులు సూచించారు.

ఢిల్లీ పురపాలకసంఘం పనిచేస్తున్న తీరు తెన్నులు సభ్యులు నిశితంగా విమర్శించారు. ఆ సంఘాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చెయ్యాలనీ కోరారు.

కొన్నిరకాల వస్త్రం ధరలపై అదుపు

ప్రభుత్వం కొత్తపథకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ప్రజాబాహుళ్యం వినియోగించుకునే కొన్నిరకాల వస్త్రం ఉత్పత్తిని, ధరలను చట్టబద్ధీకరించుకునే ఒక కొత్త పథకాన్ని సోమవారం నాడు పార్లమెంటులో ప్రకటించగలమని వాణిజ్యశాఖమంత్రి శ్రీ మనూభాయ్‌షా ఈ వేళ లోక్‌సభలో చెప్పారు.

లేఖలు

పలమనేరుతో చౌకదుకాణములు

అయ్యా,

పలమనేరు జనభా 15 వేలు. ఇచ్చట వున్న ఒక్క చౌకడిపో ద్వారా యిచ్చే బియ్యము అందరికి దొరుతాయనే ఆశ లేదు. రోజువారి కూలి వల్ల జీవనము చేయు వ్యవసాయ కూలీలు కొద్ది జీతములతో ఉద్యోగము చేయుచూ జీవనము చేయు ఉద్యోగస్థులు, పల్లెల నుండి పట్టణానికి వచ్చి రోజువారి కూలి చేసే కూలీలు, అధిక ధరలకు అమ్ము ధాన్యమును కొనలేక నానా యిబ్బందులు పడుతున్నారు. ఇచ్చట డిపోల సంఖ్య తగినంతగా లేకపోవుటచేతనూ, తగినంతగా ధాన్యం సప్లై లేకపోవుట చేతనూ, అందరికి బియ్యం అందక ఇక్కట్లు అగచాట్లు పడుచున్నారు.

(వస్తుతం చొక్కారకార్డు లున్న వారికే అర్థ కిలో వంతున గోధుమ, రవ్వ, పెండా, సరఫరా చేస్తూ వున్నరు. కార్డులేనివారు నిరాశతో యిండ్లకు తిరిగి పోతూ వున్నారు.

ఈ విషయమై (ప్రభుత్వ అధికారులు, కలమనేరులో ఇరువదున్న చౌక డిపోతో కలిసి, కనీసం మూడయిన యేర్పాటు చేస్తూ పట్టణములోని కుంటుంబాలు యెన్నో లెక్కపెట్టి, రేషన్ కార్డుల ద్వారా అందరికి సరిపోయేటట్లు, ఆహార ధాన్యాలు చౌక డిపో ద్వారా తేలికగా దొరికేటట్లు చేయాలని కోరుచున్నాను.

— దాది సుబ్రమణ్యనాయుడు.
(పలమనేరు.)

* * *

అగ్నిమాపక కేంద్రము

అయ్యా!

కొవ్వూరు తాలూకాలో అగ్నిమాపక కేంద్రము నిడదవోలులో గలదు. మా (గామ (ప్రాంతములకు నిడదవోలు సుమారు ఇరువది మైళ్ల దూరమున్నది. అగ్నిమాపక దళమువారు అచట నుండి నడ్చుటకు సుమారు గంట కాలము పట్టు చున్నది.

మా చుట్టుపట్ల పోలవరంలోగాని జంగారెడ్డిగూడెంలో గాని అగ్గిరథాలు ఎక్కడా అగ్నిమాపక కేంద్రములు లేవు. మా (గామములకు దిగువ (గామములలోను, మా (గామములలోను అగ్ని(పమాదము సంభవించినచో చాలా నష్టములు సంభవిస్తున్నారు.

గవర్నమెంటు (ప్రభుత్వమువారు ఈ విషయమును (గహించి తగ్గట్టుగా (గామములో ఒక అగ్నిమాపక కేంద్రమును ఏర్పాటు చేసినచో మా చుట్టుపట్ల (గామములకు చాలా అండుబాటులో యుండి అగ్ని (ప్రమాదములను నివారించుకొన గలుగుదువని ఆశించుచున్నాను.

(పక్కిలంక) పోలుకూచి రాధాకృష్ణమూర్తి

* * *

చినరావూరు స్టేషన్

అయ్యా!

తేలెళ్ల గుంటూరు రైల్వేలైనులో చినరావూరు స్టేషన్ కలదు. ఆ స్టేషన్‌లో (ప్రయాణికులు యెక్కేవారు, దిగేవారు ఎక్కువగా వుంటారు. వెనారిలో దిగవలస

ఆంధ్రపత్రిక సాంఘిక శాస్త్ర విజ్ఞాన విశేషాంకం

ఆంధ్రపత్రిక - ఆదివారం సెప్టెంబరు 27, 1964



ఇటీవల చెందాలని వాదిస్తున్న భూభాగాలను సూచిస్తూ చైనా ఈ దేశ పటాన్ని ప్రచురించుకున్నది. 1954 లో చైనా చరిత్రపై పింగ్‌నుంచి వెలువడ్డ ఒక పాఠ్యపుస్తకంనుంచి దీనిని ఇక్కడ పునర్ముద్రించటం జరిగింది. పటంలో దిగువ ప్రాంతాలను చూడవచ్చు. 1. తూర్పు తుర్కిస్తాన్ (సోవియట్‌యూనియన్‌లోని కిర్‌గిజియా, టడ్జికిస్తాన్, కజకస్తాన్ రిపబ్లిక్‌లలోని కొన్ని భాగాలనుపో): 2. లడక్ (ఇందులో కొంతభాగం 1962 నుంచి చైనీయుల దురాక్రమణక్రింద ఉన్నది): 3. నేపాల్: 4. సిక్కిమ్: 5. భూటాన్: 6. నిఫా: 7. బర్మా: 8. అండమాన్‌దీవులు: 9.మలయాసింగపూర్: 10.తాయ్‌లాండ్: 11. ఇండోచైనా:12.పాల్కోజా:13.సులూ ద్వీపాలు: 14. చైనా—బర్మా సరిహద్దు: 15. రిక్యూ ద్వీపాలు: 16. కొరియా: 17. అమూర్‌నదికి ఎడమవైపు గట్టు (1858 నుంచి ఇది రష్యాలో భాగంగా ఉంది): 18. అమూర్‌నది కుడివైపుగట్టు (ఇది 1860 నుండి రష్యాలో భాగంగాఉంది): 19. సఖలిన్ (1945 నుంచి ఇది సోవియట్ యూనియన్‌లో భాగంగా ఉంది).

చైనా-రష్యా వివాదం

సోవియట్—చైనా దేశాల మధ్య నిర్మితమైన చిలుకు కేవలం సిద్ధాంత సంబంధమైన వివాదాన్నే కాక, అంతకంటే ప్రధానమైన పోరాటాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది నిజమే అయితే ప్రపంచ ఆధిపత్యం సంపాదించటంకోసం కూపొందించుకున్న ఒక పథకంలో రష్యా, చైనాలు పరస్పర సహాయంతో కృషి చేసే సోవియట్ భాగస్వాములు కాబట్టి వాటి మధ్య తగాదాలు రావన్న వెనుకటిభావం ఇప్పుడుదెబ్బతిని పోతుంది.

కనీసం స్థానిక సంఘర్షణ కొనసాగడానికి సింకియాంగ్ కేంద్రం కావచ్చు. ఇదిమధ్య ఆసియాలో రష్యా సరిహద్దున ఉన్న చైనీయుల రాష్ట్రం. సరిహద్దును గుర్తించుకునే విషయంలో గ్రేట్ కాలంనుంచి కూడా చైనా, రష్యాల వివాదమటం కొన్ని సందర్భాలలో పోరాడుకొనటం సంభవించింది. చిత్రమేమంటే చైనీయుల కమ్యూనిజాన్ని వరించి "పోరులు" అయ్యాక ఈ పాత తగాదాలు మరింత తీవ్రతరం అయ్యాయి.

సింకియాంగ్‌లో రష్యా "నిరంతరం సరిహద్దు సంఘర్షణలు రెచ్చగొడుతోందం"టూ చైనీయులు చేసిన ఆరోపణలకు రెండువారాల క్రితం మాస్కో ప్రత్యుత్తరమిస్తూ, మధ్య ఆసియా మాప్‌నకు మార్చివేయడానికి చైనీయులు చేసే ప్రయత్నాల వల్ల అతి ప్రమాదకరమైన పరిణామాలు సంభవించగలవని హెచ్చరిక చేసింది. ద్వేషపూరితమైన ఈ చరిత్రాత్మక వివాదం, ఇప్పుడు సిద్ధాంతరీత్యా వచ్చిన వివాదం వల్ల మరింత తీవ్రతరం అవుతోంది.

1947 లో నేను సింకియాంగ్‌ను సందర్శించినప్పుడు స్థానిక జనాభాలో పెక్కుమంది తమ ప్రస్తుత పాలకులైన చైనీయులను ద్వేషిస్తున్నారు. 14 సంవత్సరాల ఆక్రమణ అనంతరం నిష్క్రమిస్తున్న రష్యన్లంటే భయపడి పోతున్నారు. తమ పరిస్థితి అడకత్తెరలో ఉన్నట్లు వారు భావిస్తున్నారు.

ఆ రాష్ట్రం ఏర్పర్చిన బ్రిటన్ ప్రొఫెసర్ జర్మనీలోమొత్తం ఏర్పాట్లానికి సమానం. నేను అక్కడ పర్యటించిన ఎనిమిది మాసాలలో చాలామందిని కలుసుకున్నాను. వారిలో అధిక సంఖ్యాకులు టర్కీ జాతికి చెందిన ముస్లింలు, ఉగుర్స్,కజాక్స్,వూల్ జెక్స్,కిర్‌గిజ్,తార్తార్స్.

చైనీయులు అల్ప సంఖ్యాక వర్గంగా ఉండేవారు. వీరిలో ఎక్కువ మంది నాంకింగ్‌లోని చాంగ్—కై—షేక్ జాతీయ ప్రభుత్వానికి చెందిన సైనికులు, అధికారులు. అధికార హోదాలో ఉన్న రష్యన్లు వచ్చి స్థిరపడినట్లుగా ఉండేవారు.

సరిహద్దుకు చైనీయులు, అనాగరికమైన పరాయిదేశంలో ఉన్నట్లు ఉండేవారు. చైనీయులు కాని ముస్లిం అధిక సంఖ్యాకులను వారు మొత్తం మీద చాలా కఠినంగా చూచేవారు. స్టాలిన్ హయాంలోని రష్యన్లు అంత ఉత్తములు కారని ఈ దళిత ప్రజానీకానికి అనుభవంలో తెలిసి వచ్చినా, రక్త సంబంధాలు పశ్చిమానగల వర్తక సరిహద్దును అధిగమించగలిగినాయి.

సింకియాంగ్ జనాభా మొత్తంమీద అతి బలిష్టులుగా చెప్పుకొనదగు కిర్‌గిజ్‌లో చాలా మంది— బహుశా ఇతరులు కూడా— నేపాలీ కనుమల మీదుగా ప్రయాణం చేసి ఆసియాలోని సోవియట్‌రిపబ్లిక్‌కు తరలి పెట్టటంలో ప్రధాన పాత్ర వహిస్తున్న వెళ్లారని ఇప్పుడు స్పష్టమైంది. వీరు ఇట్లా వలస రావడాన్ని రష్యన్లు పోత్సహించారనడానికి కూడా బలమైన సూచనలు ఉన్నాయి.

చైనా కమ్యూనిస్టులు సింకియాంగ్‌ను ("కొత్త రాజ్యం" అని ఈ పదానికి అర్థం) వశపరచుకుని జేబులోనికి తెచ్చి పెట్టుకున్నారని చెప్పవలసి ఉంది. వారికి పూర్వీకులు జాతీయ ప్రభుత్వ అనుయాయులు అక్కడ చాలా అప్రతిష్ట పాలయ్యారు. పశ్చిమాన గల రష్యన్లు ఈ పరిస్థితిని వినియోగించుకుని తూర్పు టర్కిస్తాన్ రిపబ్లిక్‌ను ఏర్పరచుకొనడానికి కృషి చేశారు. సంపన్నవంతమైన ఇలి లోయను తమ ఆధిపత్యం క్రిందకు తెచ్చుకుని బంగారు గనులు గల అల్టామ్ పర్వతాల వరకూ చొచ్చుకు వెళ్లారు.

సింకియాంగ్‌లోని ముస్లింలకు తమ కొత్త పాలకులంటే గిట్టక పోవడానికి కారణం కేవలం వారు కమ్యూనిస్టులు అయి ఉండటం కాదు. వారు చైనీయులు కావటమే. ఆ శత్రుత్వానికి ప్రధాన కారణం చరిత్ర వారికి వ్యతిరేకంగా ఉంది.

సింకియాంగ్ ప్రాంతాన్ని చైనీయులు క్రీ.పూ. మొదటి శతాబ్దంలోనే జయించి నప్పటికీ వారు— లేక వారి తాలూకు మంగోల్ లేదా మంచూ అధిపతులు— ఈ మధ్య కాలంలో ఆ ప్రాంతాన్ని 500 సంవత్సరాలు పాలైనా తమ ఆధీనంలో ఉంచుకోలేకపోయారు. ఇందుకు వారి ప్రయత్న లోపం కారణం కాదు. ప్రాచీన కాలంలో ప్రాకృతిక మాల మధ్య రహదారిగా ఉన్న సింకియాంగ్ చరిత్ర ప్రసిద్ధమైన యుద్ధరంగాలలో ఒకటని చెప్పవచ్చు.

1949లో కమ్యూనిస్టు చైనాలు సింకియాంగ్‌కు తరలి వెళ్లినప్పుడు అక్కడ మొత్తం 40 లక్షల జనాభాలో చైనీయులు 5 శాతం మాత్రమే ఉన్నారు. ఈ అసమ పరిస్థితిని సరిదిద్దడానికి పెకింగ్ శీఘ్రంగా చర్యతీసుకుంది. చైనానుంచి 20 లక్షలమంది నిర్బంధన వికుంనను స్వచ్ఛంద సేవకులనుకూడ పంపించింది. పెద్ద సైన్యాన్ని ఉంచింది. ఆ ప్రాంతం అభివృద్ధికృషిలో సైన్యానికి ప్రధాన పాత్ర కల్పించింది. సైన్యంలో పనిచేసివచ్చిన ప్రతి సైనికునకు భూమి ఇస్తానని వాగ్దానం చేసింది.

తూర్పు టర్కిస్తాన్ రిపబ్లిక్ రద్దు చేయబడింది. దాని నాయకులకు కొత్త ప్రభుత్వంలో ఉన్నత పదవులు ఇస్తున్నట్లు పెకింగ్ వాగ్దానం చేసింది. కాని ఇదిజరిగిన నెలరోజులలోపుగా ఆ నాయకులంతా దాదాపు అందరూ విమాన ప్రమాదంలో మరణించినట్లు వార్త అందింది.

ఆ వెను వెంటనే గొడవలు ప్రారంభమయ్యాయి. తమపు సహకార సంస్థలలోను కమ్యూన్లలోనూ నిర్బంధించేందుకు చైనీయులు చేస్తున్న ప్రయత్నాలను ముస్లిం కజక్‌లు, తదితర దేశదిమ్మరి జాతులువారు తీవ్రంగా విరసించారు. సంస్కరణలు ప్రవేశపెట్టారని ఇప్పుడు స్పష్టమైంది. వీరు ఇట్లా వలస రావడాన్ని రష్యన్లు పోత్సహించారనడానికి కూడా బలమైన సూచనలు ఉన్నాయి.

18 వేల మంది కజక్‌లు పోరాటంకొనసాగిస్తూ దక్షిణాన హిమాలయ పర్వతాల వైపు దారి తీశారు. అయితే వారిలో కొన్ని వందల మంది మాత్రమే టర్కీ చేరగలిగారు. హిమాలయాలకు ఉత్తరంగా భయంకరమైన పోరాటం జరిగిఉంటుందని 1954 మార్చి మాసంలో ఉరుంచీ రేడియో చేసిన ఒక ప్రకటనను బట్టి తెలుస్తోంది. "మిగిలిన 90 వేల మంది బందిపోటులను" నాశనం చెయ్యటం జరిగిందని ఆ రేడియో ప్రకటించింది.

1957 లో సింకియాంగ్ ఉగుర్ ప్రాంతానికి అధ్యక్షుడుగా ఉన్న సైఫుద్దీన్ ఒక సందర్భంలో ప్రసంగిస్తూ, కమ్యూనిజం క్రింద "మీకు ఇష్టం ఉన్నా లేక పోయినా జాతులు అంతర్జాతీయమవుతాయని" అన్నాడు. చాలా మంది ఈ విధానాన్ని వ్యతిరేకించారు. "స్థానిక జాతీయుల" తీవ్రమైన సమస్యగా పరిణమించిందని కమ్యూనిస్టులైన "పెద్ద పెట్టున దాడులు జరిగాయని, సర్వ విధాల ప్రతిఘటన" ఎదురైందని 1958 నాటికి పెకింగ్ బాహాటంగా అంగీకరించింది.

పార్టీ పెద్దలు తాము తలపెట్టిన రణలను నిర్విరామంగా అమలు జరిపారు. 1960 నాటికి జనాభా (అప్పటికి దాదాపు 70 లక్షలకు పెరిగింది) లో 96 శాతం మందిని 491 కమ్యూన్లలో చేర్చినట్టు జరిగిందనీ, 30 వేల సమిష్టి భోజనమందిరాలు ఏర్పాటు చేయబడినవని పెకింగ్ పేర్కొన్నది. నగం మందికి పైగా కజక్కులను, తదితర తెగలవారిని ఇళ్లలోనో లేక గూడారాలలోనో స్థిరపరచటం జరిగింది.

పెద్ద పెట్టున చైనాకు ఆహారం రవాణా అవుతున్నందుకు విరసనగా కజక్, ఉగుర్స్ ఉజిబెక్స్ ప్రదర్శనలు జరిపారని గత సంవత్సరారంభంలో ఇలి నల్లానుంచి హాంకాంగ్ చేరుకున్న ఒక కాంది తీకుడు చెప్పాడు. సైనికుల ఆ ప్రదర్శకులపై కాల్పులు జరిపి 12 మందిని వధించారు.

ఆ మర్నాడు ప్రదర్శకులు ఇనింగ్‌లోని రష్యన్ కాన్సులేట్ కు వెళ్లి, సహాయం అర్థించారు గాని, ప్రయోజనం లేక పోయింది. ఇది జరిగిన కొద్ది కాలానికే ఇనింగ్‌లోని కాన్సులేట్ సింకియాంగ్ రాజధానియైన ఉరుంచీలోని కాన్సులేట్—జనరల్ మూసివేయబడ్డాయి.

ఆ తరువాత సంవత్సరానికొస్తే గడిచాక గాని "ఏయబీయమైన పరిస్థితిలో ఉన్న" కాందిశీకులు, పెద్ద పెట్టున రష్యన్ సరిహద్దును దాటి వచ్చినట్లు మాస్కో దృష్టపరచలేదు. చైనా ఇందుకు ప్రతిగా ఇచ్చిన సమాధానంలో సింకియాంగ్‌లోని రష్యన్లు "లక్షలాది చైనా పౌరులను బలవంతంగాను ఆశలు కల్పించి" కజక్, కిర్‌గిజ్, టడ్జిక్ సోవియట్ రిపబ్లిక్‌లకు పంపేందుకు ప్రయత్నించారని ఆరోపించింది.

పెకింగ్ ఈ ఫిర్యాదు అంతకు మునుపే ఎందుకు చెయ్యలేదో తెలియక పోయినప్పటికీ కమ్యూన్లలో సుఖంగా ఉన్నారంటూ గతంలో తాము పేర్కొన్న జనంలో చాలా మంది వాటిని వదిలివెళ్లి పోయారని అంగీకరించడం ఇష్టం

(7-వ పేజీ చూడుడు)

శ్రీ

ఫ్రాంక్ రాబర్ట్‌సన్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

శాస్త్రవేత్తలు-74

జార్జి స్టీవెన్‌సన్

రచన: పాట్రిక్ గెట్జ్

మొట్టమొదటి రైలింజన్లకు చిత్రమైన పేర్లు ఉండేవి.

ఇంగ్లండ్‌లో 'పఫ్పింగ్ బిల్లీ' అమెరికాలో 'టాంబ్ తంబ్' అనే రైలింజన్లు ఉండేవి. అమెరికా ఇంగ్లండ్‌నుండి దిగుమతి చేసుకున్న ఒక రైలింజను పేరు 'స్టూర్ బ్రిడ్జి లయన్' జార్జి స్టీవెన్‌సన్ రైలింజనుకు 'రాకెట్' అని పేరు. దీని తర్వాత తయారు చేయబడిన రైలింజన్లన్నీ దీని నమూనాగా ఉంటున్నది.

రైలు పట్టాలపై బరువులతో కూడిన పెట్టెలను లాగిన మొట్టమొదటి రైలింజను నిర్మాత రిచర్డ్ ట్రెవిథిక్. 1804 లో ఈ రైలింజను వేల్స్‌లోని మెర్థిర్ టైడ్విల్ రైలుమార్గంపై 10 టన్నుల బరువును లాగింది. పార్లమెంటు చట్టంప్రకారం ఇది ప్రపంచంలోని మొట్టమొదటి రైలుమార్గం.

విమానంలో మాదిరిగానే రైలింజన్ల అభివృద్ధికూడా క్రమక్రమంగా జరిగింది. అనేకమంది మొట్టమొదటి రైలింజను అని భావిస్తున్న దానికిముందు అనేక రకాల రైలింజన్లు తయారు చేయబడినాయి. రైలింజన్ని కనిపెట్టిన వ్యక్తి స్టీవెన్‌సన్ (1781 - 1848) గా సాధారణంగా భావింపబడుతూ ఉంటారు.

రైలుమార్గాలపై సరుకులు, ప్రయాణికులు ఉన్న రైలుపెట్టెలను లాగటానికి ఉపయోగపడిన మొట్టమొదటి రైలింజన్లు స్టీవెన్‌సన్ కనిపెట్టినవే.

ఆయన ఒక బొగ్గుగనిలో ఫైరుమన్, బ్రేక్‌మన్‌గా ఉండేవారు. ఆయన మెకానికల్ ఇంజనీరు. ఆవిరి యంత్రంచేత రైలుపట్టాలపై ఒక రైలుబండిని నడిపించాలనే ఉద్దేశాన్నిగూర్చి ఆయన పరిశోధనచేస్తూ వచ్చారు. ఈ విషయంలో అంతకుముందే వేల్స్, ఇతర ప్రదేశాలలో కొన్ని ప్రయోగాలు జరిగాయి.

1814 నాటికి ఆయన తెలివితేటలు, పరిశోధనాశక్తి మిక్కిలి ప్రచారంలోకి వచ్చాయి. తత్ఫలితంగా ధనవంతుడైన ఒక గని యజమాని రైలింజను నిర్మాణానికి గాను ఆయనకు డబ్బు సమకూర్చి పెట్టారు.

ఆ సంవత్సరంలోనే ఆయన మొట్టమొదటి రైలింజను ఒక బొగ్గుగనిలో రైలుపట్టాలమీద గంటకు నాలుగుమైళ్ల వేగంతో బరువులు వేయబడిన ఎనిమిది పెట్టెలను లాగింది.

ఆయన తొందరగా ఆ రైలింజను పనిచేసే శక్తిని, వేగాన్ని పెంచారు. మరుచటి సంవత్సరం ఆయన రైలింజనుకు పేటెంటు తీసుకున్నారు. ఆ రోజునుండి ఈ రోజువరకు ఆయన తయారు చేసిన రైలింజనే ఆవిరితోనడిపే రైలింజన్లకు ప్రాతిపదిక నమూనాగా ఉంటున్నది.

1819 లో ఆయన రైలుమార్గాల నిర్మాణాన్ని ప్రారంభించారు. 1825 లో ఆయన ఇంజన్లలో ఒకటి 90 టన్నుల బరువుతో 38 పెట్టెలను గంటకు 16 మైళ్ల వేగంతో లాగింది. టిక్కెట్లతో ప్రయాణికులను తీసుకుని వెళ్ళిన రైలుబండి మొట్టమొదటి రైలింజను ఇదే.

స్టీవెన్‌సన్ ప్రపంచంలో తొలి రైలింజన్ల ఫ్యాక్టరీని నిర్మించారు. ఇంగ్లండ్, అమెరికా, తర్వాత ఐరోపా అంతటా రైలుమార్గాల నిర్మాణోద్దేశం విస్తృతంగా వ్యాపించటంలో ఆయన ఇంచుమించు ప్రతి రైలుమార్గ నిర్మాణంలో ముఖ్యమైన పాత్రను వహించారు.

ఆయన 1840 లో ఈవ్యాపారంనుండి విరమించారు. వ్యాపారాన్ని ఆయన కుమారుడు రాబర్ట్ (1803-1859)కు అప్పగించారు. రాబర్ట్ స్టీవెన్‌సన్ కూడా పేరుమోసిన ఇంజనీరే. అయితే ఆయన మెకానికల్ ఇంజనీరుగాకన్నా సివిల్ ఇంజనీరుగా ఎక్కువ ప్రఖ్యాతిని గడించారు.

లక్క పంట వృద్ధి

శ్రీ

ఎ. హైదరీ

[లక్క సెన్సస్ కమిటీ]

ఆర్థికంగా లక్క మనదేశానికి చాలా ముఖ్యమైనది. దీనిద్వారా దాదాపు 40 లక్షలమంది కొండ జాతులవారికీ, నెమకబడిన తరగతులవారికి జీవనోపాధి లభిస్తుంది. అనేకమందికి ప్రధాన వృత్తి అయిన వ్యవసాయముతో పాటు లక్క పరిశ్రమద్వారా వారికి అదనపు ఆదాయం లభిస్తుంది. మనదేశానికి సాలీనా సుమారు 8 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది.

1947వ సంవత్సరంవరకూ ప్రపంచపు లక్క ఉత్పత్తిలో ఇండియాదే అగ్రస్థానముగా ఉంటూ ఉండేది. ఆ తరువాత తాయ్‌లాండ్ మనతో తీవ్రంగా పోటీచేయనారంభించింది. ఈనాడు మనదేశం విదేశాల అవసరాలకు కావలసిన లక్కలో నూటికి 70 వంతులు, తాయ్‌లాండ్ మిగిలిన 30 వంతులు సప్లై చేస్తున్నాయి. ఇండియాలో ఉత్పత్తి అయే లక్క 40,000 టన్నులనుండి 43,000 టన్నులవరకూ ఉంటుంది. దీనిలో ఎక్కువ భాగం— అనగా నూటికి 40 వంతులు బీహారులోను, 25 వంతులు మధ్య ప్రదేశ్‌లోనూ, 20 వంతులు పశ్చిమ బెంగాల్‌లోనూ 6 వంతులు మహారాష్ట్రలోనూ, తక్కినది అస్సామ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, మైసూర్, తదితర రాష్ట్రాలలోనూ ఉత్పత్తి అవుతూంది.

మన దేశములో ఉత్పత్తి అయే లక్కలో నూటికి 90 వంతులు విదేశాలకు ఎగుమతి అవుతూంది. మిగిలిన 10 వంతులు మన అవసరాలకు సరిపోతుంది.

లక్కను ఉత్పత్తిచేసే దేశాలనుండి ఎగుమతి అయే మొత్తం లక్కనుబట్టి చూస్తే ద్వితీయ ప్రపంచయుద్ధం తరువాత దీని ఎగుమతి బాగా ఎక్కువ అయింది. 1955 సంవత్సరములో 46,000 టన్నుల లక్క ఎగుమతియై ఒక ప్రమాణాన్ని స్థాపించింది. ఆ తరువాత 1958 నాటికి ఇది క్రమంగా 36,000 టన్నులకు తగ్గిపోయింది. అప్పటినుంచి ఇది స్థిరంగానే ఉంది. ఇటీవల రష్యా, తూర్పు యూరప్ దేశాల అవసరాలనుబట్టి చూస్తే క్రమంగా లక్క ఎగుమతి పెరుగగలదని భావించబడుతూంది.

గింజ లక్క, గుల్ల లక్క అనే రెండు రూపాలుగా మనదేశంలోనుంచి లక్క ఎగుమతి చేయబడుతూంది. తాయ్‌లాండ్ పుట్టు లక్కను గింజలక్కను మాత్రమే ఎగుమతి చేస్తూంది. తాయ్‌లాండ్ ఎగుమతి చేసే లక్కలో గుల్ల లక్క లేకపోవడంచేతనూ, రాబోయే ఐదు సంవత్సరాలలోనూ అది గుల్ల లక్కను ఉత్పత్తిచేసే అవకాశం లేకపోవడంచేతనూ ప్రపంచావసరాలకు కావలసిన గుల్లలక్కను భారతదేశమే ఎగుమతి చేయవలసి ఉంటుంది. లక్క కొత్తఉపయోగాలను గురించి భారతదేశములోను, విదేశాలలోనూ కూడా పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే వీటి ఫలితాలు ఇదివ పంచవర్ష ప్రణాళికలోపుగా మనకు అభ్యసయే అవకాశాలు లేవు.

లక్కకు సంబంధించిన ప్రధాన సమస్య ఇతర వస్తువులవలె అధికోత్పత్తికాదు. దాని వాడకాన్ని ఎక్కువ చేయడమే నేటి సమస్య! మనదేశపు లక్కకి గిరాకీ దాదాపు నూటికి 20 వంతులవరకూ తగ్గిపోయింది. ఈ విధముగా మనం పోగొట్టుకున్న వ్యాపారాన్ని తిరిగిసంపాదించడానికి అంతకుమించి వ్యాపారాన్ని కూడగొనడానికి మన లక్కను కొనే ప్రధాన దేశాలలో తగిన ప్రచారం చేయడానికి నిష్క్రయించిన తరువాత సాంకేతిక సహాయాన్ని వారికి అందించడానికి తగిన చర్యలను తీసుకోవాలి. అంతేకాకుండా కొత్త పద్ధతిలో లక్కను ఉపయోగించడం, ఇప్పుడున్నవాటిని విస్తృతపరచడంకూడా ముఖ్యమే.

ఇంజన్లలో ఒకటి 90 టన్నుల బరువుతో 38 పెట్టెలను గంటకు 16 మైళ్ల వేగంతో లాగింది. టిక్కెట్లతో ప్రయాణికులను తీసుకుని వెళ్ళిన రైలుబండి మొట్టమొదటి రైలింజను ఇదే.

'కుసుమి' అనే మేలురకపు లక్కనుంచి ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకోబడుతూన్నాయి. ప్రస్తుతం ఈ రకం లక్క ఉత్పత్తి మొత్తం ఉత్పత్తిలో 10 శాతం మాత్రమే. ఈ లక్ష్యాన్ని సాధించడానికి పరిశీలనలో ప్రదేశపెట్టినట్లే 'కుసుమి' లక్క ఉత్పత్తి విషయములోకూడా ప్రధానముగా 'కుసుమి' రకం లక్కను ఉత్పత్తిచేసే బీహారు, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాష్ట్రాలలో ప్యాకేజి పథకాన్ని అమలుపరచాలి. ఇండియన్ లక్క పరిశోధన ఇన్స్టిట్యూట్‌వారిచే సిఫారుసుచేయబడినట్లు 'కుసుమి' లక్క ఉత్పత్తికై ఒక సమన్వితసాంత ఉత్పత్తి పథకాన్ని ఆధునిక పద్ధతులతో అమలుపరచాలి.

యుద్ధానంతరం విదేశాలలో మన లక్కకు ఉండే 27,000— 30,000 టన్నులవ్యాపారంతగ్గకుండాయాడటం 1970—71నాటికిది35,000టన్నులకు పెరిగేటట్లు కృషిచేయడం మన లక్ష్యం. దీనితో పాటు మన దేశంలోకూడా సాధ్యమైనంత ఎక్కువగా లక్కను ఉపయోగించేటట్లుగా చేయడానికి తగు చర్యలు తీసుకోబడతాయి. 'కుసుమీ', 'బేర్' వంటి మేలి రకపు లక్క ఉత్పత్తికి ఇతోధికమైన ప్రోత్సాహం లభిస్తుంది. ఈ రకం లక్కను ఆకర్షణీయమైన ధరలకు ప్రభుత్వమే మొత్తముగా కొనివేస్తుంది. లక్కను ఉత్పత్తిచేసేవారికి ప్రారంభములోను కొరత సంభవించినప్పుడూ ఉచితముగా, ఆరోగ్యవంతమైన లక్కను పెట్టే పురుగులను సరఫరా చేస్తారు. లక్కను విక్రయించే సర్దతికూడా కట్టుదిట్టముగా జరుగుతుంది. దీనివలన లక్క ఉత్పత్తిదారులకు కనీస ఎగుమతి ధరకు తక్కువకాకుండా సొమ్ము చెల్లించబడుతుంది.

మనదేశములో 'ఇండియన్ లక్క రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' ఒక్కటే లక్కను గురించి సరిశోధన చేస్తూన్న సంస్థ. ఆధునిక పారిశ్రామిక అవసరాలకు తగినట్లు ఈ సంస్థను విస్తృత పరచవలసిన ఉన్నది. లక్క ఉత్పత్తి దాని ఉపయోగానికి సంబంధించిన విషయాలపై ఈ సంస్థ పరిశోధనలు జరుపుతూంది. అంతేగాక లక్కను తయారుచేసే ముఖ్య కేంద్రాలలో ఈ సంస్థచే స్థాపించబడిన లేబొరేటరీలద్వారా లక్కను పరీక్షించే సౌకర్యాలను కలుగజేసి వ్యాపార రంగమునకు ఎంతగానో తోడ్పడుతూంది. లక్కయొక్క ఇతర ముఖ్య లక్షణాలను మార్చకుండా, సాధ్యమైనంత తక్కువ రంగు ఉండేటట్లు లక్కను తయారుచేయడమే సాంకేతిక రంగములో సాధించవలసిన ముఖ్య విజయము. ఈ సమస్యను పరిష్కరించడానికి లక్క పురుగుయొక్క శరీర నిర్మాణములో మార్పు తీసుకువచ్చి, ఒక కొత్త జాతి పురుగును సృష్టించగలిగినట్లైతే, చాలా తక్కువ రంగు కలిగిన లక్కనుగాని, రంగు లేనటువంటి లక్కనుగాని, ఉత్పత్తిచేయవచ్చునని ఆశించబడుతూంది. ఇందుకు మరింత ఎక్కువగా పరిశోధనలు కొనసాగించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.



[1] "మిలియన్" పుట్టుపూర్వోత్తరాలు :

ప్రముఖ వెనీషియన్ యాత్రికుడు మార్కోపోలో (1254—1324)" మిలియన్" (పది లక్షలు) అన్న పదం పుట్టుకకు కారకుడయ్యాడు. అతడి పేరు మధ్యలో "ఇమిలియో" అనే పదం ఉండేది. తూర్పు ఆసియా నుంచి స్వదేశానికి తిరిగివచ్చాక, తన పర్యటన విశేషాలు తెల్పుతూ అతడు రెప్పేస గాథలలో పెద్ద పెద్ద సంఖ్యలు ఉండేవి. శ్రోతలు ఆ గాథలను నమ్మలేక, పెద్దపెద్ద సంఖ్య లన్నిటినీ "ఇమిలోనా" అని పేళ్లనగా అనటం మొదలు పెట్టారు. ఆ "ఇమిలోనా"యే కొంత కాలం తరువాత "మిలియన్"గా రూపాంతరం పొందింది.

[2] సజీవ జ్యోతులు :

ఒక జాతి చేపలు రంగురంగుల దీపాంతో ప్రకాశిస్తూంటాయి. వాటిని తాంతరు చేపలంటారు. అయితే వాటిలో కూడా ఉపజాతులు ఉన్నాయి. ఒక ఉపజాతికి చెందిన చేపలకు మరొక ఉపజాతికి చెందిన చేపలకు ఈ దీపాలలో తేడా ఉంటుంది.

[3] విచిత్ర సంస్మరణం :

మెయిన్ రాష్ట్రం (అమెరికా)లోని లిస్కాన్ అనే గ్రామం స్మశాన వాటికలో ఒక సమాధిరాయి మీద ఇలా ఉంది : "1800వ సంవత్సరం ఆగస్టు 6వ తేదీన మరణించిన బార్ బేట్స్ స్మృతికి ఇది సమర్పిస్తాం. ఆయన భార్య వయస్సు 24 సంవత్సరాలు, 7, ఎల్మ్ వీధిలో ఉంటున్నది. అనుకూలవతి అయిన భార్యకు ఉండవలసిన లక్షణాలన్నీ ఆమెకు ఉన్నాయి."

[4] విచ్చగానికి బంగారు శవపేటిక :

పూర్వం త్రిపోలిటానియా (ప్రస్తుతం లిబియాలో భాగం)లోని జ్లిటెన్ అనే పూళ్లో సిది అబ్దుసలామ్ అన్న పేరుగల ఒక విచ్చగాడు ఉండేవాడు. అతడు జీవితాంతం ముష్టి ఎత్తుకుని బోలెడు డబ్బు కూడ బెట్టాడు. సన్నడూ ఎర్రని ఏగాని ఖర్చు పెట్టి ఎరుగడు. అతడు చనిపోయాక, ఆ డబ్బుతో శవపేటికకు బంగారు తొడుగు వేయించి, శవాన్ని అందులో ఉంచి సమాధి చేశారు.

[5] పూవులో కోనేరు :

వెనిజూలాలో ఒక రకం పూలు పూస్తాయి. వర్షం కురిసినప్పుడు ఆ పూలలో నిల్చిన్న నీళ్లు స్నానం చేసేందుకు కావలసినంత వీరు నిలుస్తుంది.

[6] రాజనర్తకి వియన్మార్గం :

గోల్కొండ నవాబు అబుల్‌హసన్ కొలువులో తారామతి అన్న పేరుగల నర్తకి ఉండేది. ఆమె బదువేళ్లపాలు (1672—1677) ప్రతి రోజు రాజభవనంలో నాట్యం ప్రదర్శించేది. ఆ నాట్యం ఆమె భూమిమీద కాలు మోపకుండా రాజ భవనానికి వెళ్లేది. ఆమె ఇంటి నుంచి కోటలో ఉన్న రాజ భవనానికి ఒక త్రాటి మార్గం ఏర్పాటు చేయబడింది. నిత్యం ఆమె, అరవైమైళ్ల పొడవుగల ఆ త్రాటి మీద నడిచి, రాజభవనం చేరుకునేది.

విజయవాడ గృహదహనాల కేసు :

"సాక్షి పూర్ణచంద్రరావు చెప్పినది సమంజసమనే అనుకోవాలి"

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదం: ఫెజ్జోనిపేట కేసు విచారణ హా ర్తి: అక్టోబర్ 1 న తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బందరు, సెప్టెం. 24: విజయవాడ ఫిజ్జోనిపేట గృహదహనాల కేసు 9 వ రోజు విచారణ నేడు స్పెషల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో జరిగింది. నేటితో ఈ విచారణపూర్తి అయింది. అక్టోబరు 1 వ తేదీన తీర్పు చెప్పనున్నట్టు న్యాయాధికారి శ్రీ సి.వి. అవధాని వెల్లడించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ (శ్రీ కె.వి. రావు వాదనలు నిన్నటి అసంపూర్తి వాదాన్ని నేడు కొనసాగిస్తూ ఇలా పేర్కొన్నారు. "చలసాని పూర్ణచంద్రరావును 5 వ నెంబరు పోలీసు స్టేషనులో జనరల్ డైరీలో 12 వ తేదీ ఉదయం 5—5 నిమిషాలకు రాశారు. తాను లారీలో ఆకిరిపల్లికి వెడుతూండగా రైల్వేగేట్ వేసి ఉన్నందున ఆగవలసి వచ్చిందని ఆ గేటువద్ద పోతరాజు రామచంద్రరాజులను చూశానని పూర్ణచంద్రరావు చెప్పాడు. వీరిని చూసిన కొద్ది క్షణాలలో ఫెజ్జోనిపేటలో మంటలు చూసి పోలీసు స్టేషనుకు వెళ్లాడు. చట్టర్త్యా సాక్ష్యాన్ని పరిశీలించినప్పుడు ఏ లోపాలూ లేకుంటే మద్దతు లేకుండా ఉన్న ఏకైక సాక్ష్యాన్ని కూడాకోర్టు అంగీకరించవచ్చు. సాక్ష్య సేకరణ చట్ట 34 వ. క్షన్ ప్రకారం ఇది సమంజసమే.

రెండవ ముద్దాయి రామచంద్రరాజు తన పై లారీ యజమానులు మిల్లర్లు కక్ష సహించారని చెప్పాడు. ముద్దాయి లారీ మోటారుకార్మికుల సంఘానికి అధ్యక్షుడయితే అతని పై మిల్లర్లు కక్ష సహించవలసిందేమీ లేదు.

తాను లారీని పరమేశ్వరరావు దగ్గర కాంట్రాక్టు తీసుకున్నట్లు పూర్ణచంద్రరావు ముందు చెప్పి తర్వాత పరమేశ్వరరావు అనే చక్రధరరావు అన్నారు. అయితే ఇక్కడ సాక్ష్యంలో భిన్నత్వం ఏమీ లేదు. చక్రధరరావును పరమేశ్వరరావు అనరని డిఫెన్సాక్షి అయినా చెప్పలేదు. చక్రధరరావు కుమారుడా మరో పేరును డిఫెన్సాయనవాది చెప్పినప్పుడు పూర్ణచంద్రరావు ఆ పేరును ఖండించాడు. అందువల్ల ఈ విషయంలో కూడ సాక్షిని విశ్వసించక పోవడానికి తగిన కారణం కనుపించడంలేదు.

తాను 3 లారీల యజమానినని సాక్షి చెప్పాడు. ఈ మూడింటిలోను ఏదో ఒక లారీని సాక్షి చెప్పలాడనుకున్నామని డిఫెన్సు వారన్నారు. ఎఫ్.హెచ్. 36 వ నెంబరు లారీని రెండు నెలల పాటు తాను కాంట్రాక్టుకు తీసుకున్నట్లు సాక్షి చెప్పాడు. దీనికి సంబంధించిన అగ్రిమెంటు సృష్టించబడిందని డిఫెన్స్ వారన్నారు. ప్రాసిక్యూషన్ తనకు సంబంధించిన కాగితాలన్నిటినీ కోర్టులో ముందుగానే దాఖలు చేయలి.

అగ్రిమెంటు అంత ముఖ్యమైనది కాదు. ఈ డాక్యుమెంట్‌ను పరిశీలించడం అవసరం అనుకుంటే కోర్టువారు 540 శక్షన్ క్రింద లారీయజమానిని గాని పిలిపించి సాక్ష్యం చెప్పించవచ్చు, లేదా ఆ డాక్యుమెంటు ఒరిజినల్‌ను తెప్పించవచ్చు. ఇందుకు మా అభ్యంతరం లేదు.

సాక్షి ఫెజ్జోనిపేట నివాసి కాడు. అతని ఆఫీసు హైదరాబాదు రోడ్డు. అలాంటివ్యక్తి పోలీసు స్టేషనుకు వెళ్లి చెప్పగా అతడు వచ్చినట్లు జనరల్ డైరీలో నోట్ చేశారు. మరి జనరల్ డైరీని కూడ తర్వాత సృష్టించారని డిఫెన్స్ వారంటున్నారు. తమకు అనుకూలంగా లేనిది ప్రతి దానినీ కాదంటే అర్థం ఏమిటి? జనరల్ డైరీలో నోట్ చేసిన విషయం అథారిటీతో కూడినది. అంతేగాని సాక్షి ఆకిరిపల్లి వెళ్లాడా, లేదా, మామిడికాయలు తెచ్చాడా, లేదా అనే వన్నీ అనవసర విషయాలు.

ట్రిప్‌షీట్ పుస్తకాన్ని పూర్తిగా తిరగదోడి రాయవచ్చు. అది ఏ అథారిటీనుంచి రావడం లేదు. అది ప్రయివేటు వ్యక్తులు రాసింది. డిఫెన్సువారు దాఖలు చేసినది ఒక ట్రిప్‌షీట్ పుస్తకమే కాని ఎఫ్.హెచ్. 36 వ నెంబరు లారీ ది ఇదే అని రుజువు కాలేదు. 12 వ తేదీని ఆ పుస్తకంలో ఎంట్రీ చేసిన బ్రహ్మం చేతనయినా సాక్ష్యం చెప్పించవలసి ఉంది. ఇందువల్ల ఈ పుస్తకాన్ని పరిగణనకు తీసుకునే వీలు లేదు. ఒకవేళ తీసికున్నా 12 వ తేదీ నాడు ఈ పుస్తకంలోని ఎంట్రీని తుడిచివేసినట్లు ఉంది. ట్రిప్‌షీట్ పుస్తకంలోని ఈ తేదీ ఒరిజినల్ 11 వ తేదీ ఉండగా ఆ తేదీ డూప్లికేట్ 12 వ తేదీ ఉంది. ఈ రెంటికీ పొంతన ఏమిటి? తాను రాసిన ఎంట్రీలలోని లోపాలను కూడ డిఫెన్సు సాక్షి చెప్పలేకపోయాడు. 12 వ తేదీని ఎంట్రీలు రాసిన బ్రహ్మాన్ని డిఫెన్సువారు తీసుకు వచ్చి రుజువుచేయవలసింది. సక్రమమైన రికార్డునుంచి వచ్చిన పుస్తకం కాదిది, ఎంట్రీలే ఖచ్చితంగా లేవు. అందువల్ల పుస్తకాన్ని అసలు లెక్కలోనికి తీసుకోకూడదు. వీటన్నిటినిబట్టి సాక్షి పూర్ణచంద్రరావు చెప్పినది సమంజసమే అనుకోవలసి ఉంది.

పోతరాజు, రామచంద్రరాజులను ఇదివరకు లారెరిగి ఉన్నా రైల్వే గేటువద్ద వారిని వారిని చూసినప్పుడు వారినెందుకు పలకరించలేదని డిఫెన్సువా రడిగారు. అయితే అగ్ని ప్రమాదంలో వారికి సంబంధం ఉంటుందన్న అనుమానమే సాక్షికి కలుగలేదు. వారక్కడ ఉండడం అతనికి అనుమానం ఏమీ కలిగించలేదు. అందువల్ల వారినివలపరించలేకపోయుంటాడు.

ఈ నేర పరిశోధనోద్యోగి శ్రీపూర్ణచంద్రరావు సూర్యాపేటలో ఉండగా తనకు ఆయన తెలుసునని అప్పుడు బస్సు కండక్టరుగా పని చేశానని సాక్షి పూర్ణచంద్రరావు చెప్పాడు. ఆయితే సాక్షిని తాను ఎరుగనని పోలీసు అధికారి చెప్పాడు ప్రభుత్వ నౌకరును చాలా మంది ఎరిగి ఉండవచ్చు. కాని వారినందరినీ ఉద్యోగి ఎరిగి ఉండకపోవచ్చు.

సూర్యనారాయణ నిష్పాక్షికమైన సాక్షి. ఇతని సాక్ష్యం ముఖ్యమైనది. అతని సాక్ష్యానికి పోలీసు హెడ్‌కాన్‌స్టబుల్ సాక్ష్యం మద్దతు ఉంది. అందువల్ల సూర్యనారాయణ సాక్ష్యాన్ని నమ్మక పోవడానికి ఆధారం ఏదీ లేదు. ముందుగా తాను ఫోన్ చేసిఉన్నా పూర్ణచంద్రరావు వచ్చినప్పుడు మరల జనరల్ డైరీలో ఎందుకు నోట్ చేశారన్న వాదం ఉంది. తనకు తానుగా మంటలు చూసి మొదట 5 గం. కు నోట్ చేశాడు. ప్రయివేట్ వ్యక్తి వచ్చి రిపోర్టు చేసిన విషయాన్ని జనరల్ డైరీలో వ్రాయడం ఉద్యోగధర్మం, కర్తవ్యం. అందువల్ల రెండవ సారి ఈ విషయాన్ని నోట్ చేయడం జరిగింది.

"పాచ్చావన్నయ్యకుకూడా ముద్దాయిలతో ఎవరికీ విరోధం లేదు. అతడు సహజసాక్షి. ఆ ప్రాంతం వాడు. తనను త్రాసివేసినవ్యక్తి ఎలా ఉంటాడో పోలీసు విచారణలోనేలతడు తెలిపాడు. ముద్దాయి నాగేశ్వరరావునుగుర్తించేందుకు పారెడ్ జరిగింది. తనను గుర్తించడానికి ముందే (తనను గుర్తించే వ్యక్తి ఫలానా వాడని తెలుసును) ముద్దాయి అభ్యంతరం చెప్పవలసిందేకాని పారెడ్ జరిగిన తర్వాత కాదు. ఈ గుర్తింపు పారెడ్‌ను గురించి మేజిస్ట్రేట్ చెప్పిన సాక్ష్యం చాలా విలువైనది. చవ్వయ్య కోర్టులో సాక్ష్యం ఇస్తూ 2, 3 ముద్దాయిల రంగుల తేడాలు చెప్పడం సాక్షి కంగారువడి చెప్పాడే తప్ప అతనికి రంగు తెలియక కాదు. మొదటి నుంచీ 3 వ ముద్దాయి నలుపే అని అతను చెపుతూ వచ్చాడు. ముద్దాయి రంగు అది కాదని డిఫెన్సువారు చెప్పలేదు.

చదర్ల వెంకటేశ్వర్లు సాక్ష్యం చింతపల్లి సుందరరావు సాక్ష్యానికి మద్దతుగా ఉంది. వెంకటేశ్వర్లు ఇంటి వసారాలో అచ్చమ్మ చుట్ట కాలుస్తుండగా సుందరరావు చూశాడు. అంతేకాని ఆ ఇంటి ఏ భాగం నిప్పు ముట్టుకుందో చూడలేదు. తన ఇంటి వసారా ముందు నిప్పంటుకున్నదని వెంకటేశ్వర్లు చెప్పాడు. తరువాత అచ్చమ్మ చుట్ట కాల్చుకుంటున్న సమయానికి వెంకటేశ్వర్లు ఆ ఇంటిముందు వాకిలిలో పండుకున్నట్లు సుందరరావు అన్నాడు. దీనిని వెంకటేశ్వర్లు సమర్థించాడు. అచ్చమ్మను వెంకటేశ్వర్లు ఇంటి వసారాలో చూసినప్పుడు ఆమెను అనుమానించవలసిన అవసరం సుందరరావుకు లేదు.

తన సామానును అచ్చమ్మ ముందుగానే సరుకొన్న విషయాన్ని సాక్షి క్రాస్ పరీక్షలో చెప్పాడు. ఈ విషయం ప్రాసిక్యూషన్‌కే తెలియదు. ఈ సంగతిని సాక్షి గతంలో ఎప్పుడూ చెప్పనందున ఈ సాక్ష్యాన్ని త్రోసి వేయడమేనా? ఇక్కడ కోర్టులో జరిగినట్లు మేజిస్ట్రేటు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టాడు. అందుచేత కొన్ని మినహాయింపులు ఉంటాయి. ఈ ప్రశ్న ఎవరు వేసినా సాక్ష్యం చాలా సూక్ష్మమైనది. అచ్చమ్మ ముందు గానే తన సామాను సర్దుకున్నదంటే ఆమె చేయదలచిన పనికి సిద్ధమైందన్న మాట. ఈ సాక్షికి వ్యతిరేకంగా ఇంతకు మించి ఏమీ చెప్పబడలేదు.

జాకోబ్ 2వ ముద్దాయి రామచంద్రరావును గుర్తు పట్టడం విషయం ఈ సాక్షికి,ముద్దాయిలతో ఏమీ సంబంధం లేదు.. అతడు ఆంధ్ర క్రిస్టియన్‌క్లబ్ సభ్యుడు అయినంతలో కలిగిన నష్టం ఏదీ లేదు. అది మత సంబంధమైన క్లబ్. పైగా ఆ క్లబ్‌కు గౌరవాధ్యక్షుడు శ్రీ జి.ఎస్. రాజు అని డిఫెన్సువారు సూచించారే కాని దానికి తగిన రుజువు చూపలేదు. చర్చి ముందు రోడ్డుకు, షావుకారు భాస్కరరావు ఇంటికీ మధ్య మైదానం మిట్టవల్లాలత ఉన్నా చేనవిలోనీరుండదని సాక్షులు చెప్పారు. ఆ మైదానంలో కాలి బాట ఉండటం సహజమే. అది దగ్గర త్రోవ కావడం వల్ల జాకోబ్ అలా వెళ్లాడన్నాడు.

భాస్కరరావువద్ద ఉద్యోగంనుంచి మానివేయడానికి సంబంధించిన కాలాన్ని చెప్పడంలో జకోబ్ కొంత కంగారు పడ్డాడే తప్ప పొరపాటు ఏమీ సాక్షి చెప్పలేదు. ఒక నెల క్రిందట మానివేసినట్లు జాకోబ్, షావుకారు భాస్కరరావు కూడా తెలిపారు.

భాస్కరరావు భద్రిరావు నుంచి పంచదార తనవద్ద లేక తీసికోలేదు. ఉన్నది ఇంట్లో కావడం వల్ల అవసరం స్టేషన్‌లో కనుకా అతడు తీసికోవలసి వచ్చింది. మరునాడు ఆ అప్పును తీర్చాడు.

కొసరాజు బాపినీడు హోం గార్డ్‌దళంలోనివాడు. జూన్ 18 వ తేదీ సాయంత్రం తాను కంట్రోల్ రూంనుంచి వస్తూండగా అచ్చమ్మను చూశాడు. అప్పుడు తనకి అంత క్రితం 11—6—64 న అచ్చమ్మను పోతరాజు ప్రభృతులతో చూడడంవల్ల అతనికి ఆమెపై అనుమానం కలిగి ఇనస్పెక్టరు వద్దకువెళ్లి స్వయంగాసమ్టేట్‌మెంట్ ఇచ్చాడు.

యువజన సంఘ ఆఫీసు ఉన్న రోడ్డు మీదుగానే ఈతడు సత్యనారాయణపురం ఎందుకు వెళ్లాడని ప్రశ్న. గాంధీ నగరంనుంచి వెళ్లే రోడ్డు సీతన్నపేటద్వారా వెళ్లవలడం నిజమే. ఎందువల్లనంటే ఈ రోడ్డు సీతన్నపేట ద్వారా కాక, సీతన్నపేట ప్రక్కగా సత్యనారాయణపురం చెడుతుంది. ఈరెండు రోడ్లకు మధ్య సీతన్నపేట ఉంది. అందువల్ల సాక్షి చెప్పినదానిలో తేడా ఏమీ లేదు.

యువజన సంఘం ఆఫీసువద్ద ముద్దాయిలు, కారెపు సూర్యనరాయణ ఎందుకున్నారో బాపినీడుకు తెలియదు. ఈ సాక్ష్యాన్ని సుందర్రావు చెప్పిన దానితో కలిపి చూస్తే తప్ప, అచ్చమ్మ పరిస్థితి అర్థం కాదు. అందుచేత బాపినీడు చెప్పిన దానిని బట్టి వెంటనే అచ్చమ్మను అరెస్టు చేయలేదు.

కారెపు సూర్యనరాయణ కుట్రలో భాగస్వాని కాదు. మొదటి ముద్దాయి పోతరాజు 5వ ముద్దాయి అచ్చమ్మతో చెప్పాడు. 2, 3, 4 ముద్దాయిలు అక్కడే వారితో ఉన్నారు. 3, 4 ముద్దాయిలతో గాని, 2వ ముద్దాయి గాని మొదటి ముద్దాయి ప్రత్యక్షంగా చెప్పలేదు. నాగేశ్వరరావు, బజాజ్ ఆమె వద్దనే ఉంటారనీ, తాను, రామచంద్రరాజు ఆ సమీపంలోనేఉంటామనీపోతరాజుఅచ్చమ్మతో చెప్పాడనికారెపుసత్యనరాయణపాక్ష్యం. 2, 3, 4 ముద్దాయిలకు మొదటి ముద్దాయి పరోక్ష ఆదేశాన్ని ఇచ్చాడు. అందువల్ల ఈ కుట్ర అంతా యువజన సంఘ ఆఫీసులోనే జరిగిందని చెప్పే వీలులేదు. అంత క్రితమే ఈ కుట్ర పన్నడం జరిగిందని స్పష్టం అవుతోంది. సూర్యనరాయణ ప్రేక్షకునిగా ఉన్నాడు. అంతకు మించి అతని పాత్ర ఏదీ లేదు.

రెండవ ముద్దాయి రామచంద్రరాజుతో తనకు గల సంబంధాలను సాక్షి సూర్యనారాయణ వివరించాడు. తనకు పోతరాజు విశాలాంధ్ర ప్రెస్ కాంట్రాక్టు, రామచంద్రరాజు మునిసిపల్ కాంట్రాక్టులు ఇప్పించడంవల్ల, తాను మితవాద అభిమానినని వారితో చెప్పలేదు.

ముద్దాయిలంటే భయం వల్ల తనకు తెలిసిన సమాచారాన్ని సూర్యనరాయణ మరెవరితోనూ చెప్పలేదని అన్నాడు. అయితే ప్రత్యక్షంగా బెదిరింపు ఏదీ ఉండ నక్కర లేదు. పోతరాజు, రామచంద్రరాజు చాలా పలుకుబడి గలవారు, పార్టీలో ప్రముఖులు, అందుచేత వారిని ఎదిరించి ఉండడం కష్టం అని సాక్షి అనుకొనడంలో పొరపాటు ఏదీ లేదు. అచ్చమ్మ తన పేరును వెల్లడించి ఉంటుందేమో నన్న భయంతో అతను రాజమండ్రి పారిపోయాడు.

ఫెజ్జోనిపేటకు, సూర్యనరాయణకు సంబంధం లేదు. పైగా ముద్దాయిలతో అతనికి సరిపడదని ఏమీ రుజువు చేయలేదు. అందువల్ల అతని సాక్ష్యాన్ని సహజంగానే తీసికోవాలి.

శ్రీ నందిరాజు శివరామకృష్ణయ్య, జి. ఎన్. రాజుల ప్రాబల్యంలో సూర్యనరాయణ ఉన్నాడన్న వారానికి కూడ రుజువు లేదు. అందుకు తగిన సాక్ష్యాన్ని వారు చూపలేదు. ఇలాంటి కొన్నిషా ఆధారాలు లేని సూచనలను డిఫెన్స్ చేశారు. క్రాస్ పరీక్షల చేసిన సూచనను సాక్షి ఖండిస్తే దానిని సాక్ష్యంగా తీసికోరాదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

ముద్దాయిల దోషత్వాన్ని రుజువు చేసే బాధ్యత ప్రాసిక్యూషన్‌దే. ఇందుకు డిఫెన్స్ వారు ఏమీ చేయనక్కరలేదు. ప్రాసిక్యూషన్ వారి సాక్ష్యాలనూ వారు ఖండించవచ్చు. దానికి తగ్గ ఈ మద్దతును తీసుకురావచ్చు. యువజన సంఘ ఆఫీసును ఆ ప్రాంతం నుంచి మే నెలలోనే మరో చోటికి మార్చారని వారు సూచించారు కాని దానికి తగ్గ సాక్ష్యం ఏదీ చూపలేక పోయారు.

సైకిల్‌రిక్షా లైసెన్సులను కారెపు సూర్యనారాయణకు ఇవ్వడం గురించి వాదం ఉంది. పోలీసు శాఖ చాలా విస్తృతమైనది. కొన్ని పనులను కొంత మందికి అప్పగిస్తారు. ఏ ఉద్యోగి ఏం చేస్తున్నదీ మరొకరికి తెలియదు. సైకిల్ రిక్షాలను విజయవాడ ఎ. ఎస్. పి. ఇస్తారు. ఈ నేర పరిశోధనోద్యోగి హైదరాబాదు నుంచి వచ్చిన వాడు. సాక్షి లైసెన్సుల కోసం దరఖాస్తు పెట్టాడనీ ఈ ఉద్యోగికి ఎలా తెలుస్తుంది ? అదీ కాక ఆ వ్యక్తి ఈ కేసులో సాక్ష్యం ఇస్తాడని ఎ. ఎస్. పి.కి ఎలా తెలుస్తుంది ? నేర దర్యాప్తు ఉద్యోగికి సాక్షి సైకిల్ రిక్షాలకు లైసెన్సుకు దరఖాస్తు చేశాడని తెలియదు. తనకు ఈ లైసెన్సు ఉన్నాయని సాక్షి క్రాస్ పరీక్షలో చెప్పినప్పుడు ప్రాసిక్యూషన్‌కు ఆశ్చర్యం వేసింది. ఆ లైసెన్సులు సహజంగా వాటంతటవే వచ్చాయి. ఆ లైసెన్సుల గ్రాంటు చేసిన నాటికే ఈ కేసును సెషన్స్‌కు పంపారు.

16న ముసిసిపల్ పన్ను ఫీజులు చెల్లించానని, ఆ రోజునే లైసెన్సులు వచ్చాయనీ సాక్షి చెప్పాడే కాని అదే రోజున తాను లైసెన్సుల కోసం దరఖాస్తు పెట్టినట్లు చెప్పలేదు. అందుచేత ఈ సాక్ష్యం చెసిండడానికి సూర్యనారాయణ నుంచి అర్జీలు తీసికున్నవాడే లైసెన్సులు గ్రాంట్ చేశారనడం నిజం కాదు.

'అచ్చమ్మను యువజన సంఘ కార్యాలయానికి తీసుకు రమ్మనడంలో ముద్దాయిలు ఇతనిపై విశ్వాసం ఉంచారా అన్న ప్రశ్న ఉంది. రెండవ సాక్షి బాపినీడు సాక్ష్యం సూర్యనారాయణ సాక్ష్యానికి మద్దతు ఉంది. అతనిని సంఘ ఆఫీసువద్ద చూశాడు. కమ్యూనిస్టు పార్టీకి అప్పుడప్పుడు విరాళాలు ఇచ్చేవాడు సూర్యనరాయణ విశాలాంధ్ర ప్రెస్ కాంట్రాక్టుకు సంబంధించి ఇతని సాక్ష్యాన్ని డిఫెన్స్ వారు ఖండించలేదు. ఇలా ఖండించడం వారికి తెలికే. అయితే ఈ కాంట్రాక్టులను ప్రాసిక్యూషనే ఎందుకు రుజువు చేయలేదు అనవచ్చు. రెండవ ముద్దాయి కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖుడు. మునిసిపాలిటీ కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యం ఉన్న పట్టణ అభివృద్ధి సమితి అదీనంలో ఉంది. అందువల్ల రెండవ ముద్దాయి సాక్షికి సహాయ పడవచ్చు. అయితే వీటిని ముద్దాయే చేసి పెట్టాడని ఖచ్చితంగా రుజువు ఉండదు కాబట్టి మేమా పని చేయలేదు.

సాక్షిత్ ముద్దాయిలకు గల ఈ సంబంధాలు నిజమైనప్పుడు, అతని పట్ల వారా విశ్వాసం ఉంచడంలో ఆశ్చర్యం ఏమీ లేదు.

అచ్చమ్మను యువజన సంఘం ఆఫీసు వద్దకు తీసుకు రమ్మని రెండవ ముద్దాయి చెప్పినప్పుడు, అందుకు కారణం ఏమిటో సూర్యనారాయణకు తెలియదు. తెలిసి ఉంటే ఎలా వ్యవహరించేవాడో.

వివిధ సాక్ష్యాలూ పరస్పరం సమర్థించుకొంటూ మొదటి సాక్ష్యానికి ఋజువుగా ఉన్నాయి.

సాక్షి తెలరిత్ నూ తనకు విరోధం ఉన్నదని పోతరాజు గాని, తనపై సాక్ష్యం ఇచ్చిన సుందర్రావుకు వ్యతిరేకంగా అచ్చమ్మ గాని ఏమీ చెప్పలేదు.

ఫెజ్జోనిపేటలోని వారిలో చాలా మంది మితవాదులనీ, బాధితులు కూడ ఆ వర్గం వారే నని సబసిస్పెక్టరు రాయన్న చెప్పాడు. ఆ ప్రాంతంలో తిరుగుతూ, అక్కడి పరిస్థితిని పూర్తిగా తెలిసిన పోలీసు ఉద్యోగి సాక్ష్యం చాలా విలువయినది. మొదటిసాక్షి చెప్పిన దానిని ఇనస్పెక్టరు సాక్ష్యంత్ కలిపిచూస్తే కూడ ఇది స్పష్టం అవుతుంది.

తమ వాదాన్ని క్రోడీకరిస్తూ ఆయన ఇలా అన్నారు. "సాక్షులు నిష్పాక్షికంగా చెప్పారు. వీరిని ఏ రాజకీయ సంస్థా సరఫరా చేయలేదు. అంతా ముఖ్యులే, అవసరమే. వీటిని బట్టి ముద్దాయిలు దోషులని ఋజువు అవుతోంది. 4వముద్దాయిని మాత్రం ఎవరూ గుర్తుపట్టలేదు. అయితే అతడు సంఘ కార్యాలలో తక్కిన వారితో ఉన్నాడు.

ఫెజ్జోనిపేటలో వ్యక్తుల మధ్య తగాదాలు లేవు, వర్గ మతాది వి దాలు లేవు. అందువల్ల గృహదహనాలకు కారణం ఇవి కాదు. కృష్ణ లంకల ని సంఘటన ఇందుకు కారణం. మితవాదుల గృహాలను తగులబెట్టి వారిపైత కక్ష తీర్చుకోవాలన్న అతివాదుల భావమే కారణం."

తర్వాత డిఫెన్స్ న్యాయవాది శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహం లేచి లారీ యజమాని పరమేశ్వరరావే అని తెలిసికోవలసింది ప్రాసిక్యూషన్ వారేనని, అదే రీతిని అగ్రిమెంట్లనీ అన్నారు.

వెంకటేశ్వర్లు ఇల్లు కాలుతుండగా ముగ్గురు వ్యక్తులు పారిపోతున్నట్లు చూశానని చన్నయ్య అన్నాడే కాని అచ్చమ్మను చూసినట్లు చెప్పలేదనీ, అందువల్ల అతని సాక్ష్యం సృష్టించబడినదేనని శ్రీ ప్రసాదరావు అన్నారు.

ఆఫ్రేషియా ప్రతినిధులపట్ల న్యూయార్కులో జాతివిచక్షణ

సమితి కార్యదర్శికి ఫిర్యాదు: కార్యస్థానం మార్పుకు సమావేశంలో కొందరి సూచన

న్యూయార్కు, సెప్టెంబరు 25:

సమితిలోని ఆసియా-ఆఫ్రికావర్గం న్యూయార్కులో ఆసియా-ఆఫ్రికా దౌత్యప్రతినిధుల విషయమై ఘూపబడుతున్న జాతి విచక్షణ సంఘటనలపట్ల తీవ్రనిరసనను సమితి కార్యదర్శికి తెలియజేసింది. సభ్యుల రక్షణకు, సౌకర్యాలకు, ముమ్ముందు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరింది. ఈ పరిస్థితి అంత మొందించడానికి కార్యదర్శి తగుచర్యలు తీసుకోగలరన్న ఆశను వ్యక్తంచేసింది.

నిన్న జరిగిన ఈ వర్గం సమావేశంలో అమెరికా ప్రభుత్వం సమితి ప్రతినిధులకు తగు రక్షణ కల్పించలేక పోతోందని, అందువల్ల అసలు సమితి ప్రధాన కార్యస్థానాన్ని అమెరికానుంచి ఎత్తివేయడం మంచిదని పలువురు సభ్యులు సూచించారు.

మాంటీనియా ప్రతినిధి వర్గ ప్రథమ కార్యదర్శిని ఇటీవల కొందరు శ్వేతయువకులు బీర్ సీసాలతో కొట్టారు. ఇందువల్ల ఆసియా ఆఫ్రికా సభ్యుల ఆందోళన ఎక్కువవుతున్నది.

బళ్లారిలో అల్లరి

పోలీసులచే భాష్పవాయు ప్రయోగం

బళ్లారి, సెప్టెంబరు 25:

"భారత్ బంద్" ఉద్యమం సందర్భంలో బళ్లారిపట్టణంలో హర్తాల్ జరిగింది. ఒక గుంపు పోలీసుస్టేషన్‌మీద రాళ్లు రువ్విన సందర్భంలో వారిని చెల్లాచెదరు చేయడానికి పోలీసులు భాష్పవాయు ప్రయోగం చేశారు.

హర్తాల్‌లో పాల్గొనని కొన్ని హోటళ్ళ మీద దాడిచేసిన గుంపులను, ఊరేగింపుదార్లను చెల్లాచెదరు చేయడానికి పోలీసులు పేము బెత్తములను ఉపయోగించారు.

రాళ్ళ దెబ్బలకు ఒక పోలీసు సూపరింటెండెంటు గాయపడ్డారు.

నలుగురు సంయుక్త సోషలిస్టు పార్టీ వారిని, యిద్దరు కమ్యూనిస్టులను, మరిద్దరిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ దాసప్పను అరెస్టు చేశారు. (పి. టి. ఐ.)

మార్కాపురంలో పోలీసు కాల్పులు

(స్వకీయ విలేఖరి)

మార్కాపురం, సెప్టెంబరు 25: స్థానిక కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఈ ఉదయం ఇక్కడ భారత్ బంద్ ప్రదర్శన సందర్భంగా జరిగిన ఉరేగింపులో జనం అదుపులప్పి రాళ్లు విసరడంతో, పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చింది. కాల్పులలో 7 గురు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి ప్రమాదంగా ఉంది ఊరేగింపు ఉదయం 9 గంటలకు నెహ్రూవీధిలోకివచ్చినసమయంలోఈ సంఘటన జరిగింది. ఊరేగింపుకు నాయకత్వం వహించిన శ్రీ పూల సుబ్బయ్యను అరెస్టు చేశారు.

ఊరేగింపు గుంపులో కొందరు సబ్—ఇన్‌స్పెక్టర్‌ను, సాయుధ పోలీసులను కొట్టారు.

ప్రైవేట్ ఉక్కు కంపెనీల బాకీలు

మినహాయింపులు ఉండవని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: తాతాబైరెన్ అండ్ స్టీల్‌కంపెనీకి, ఇండియన్ బైరెన్ అండ్ స్టీల్‌కంపెనీకి మంజూరుచేసిన ఋణాలు వసూలుచేయటంలో, ఆ కంపెనీలకు ఏలాంటి మినహాయింపు నదుపాయం కల్పించే అలోచన ప్రభుత్వానికిలేదని ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

ఈరెండు కంపెనీలకు ఇచ్చిన ఋణాలను ప్రభుత్వం పూర్తిగా వసూలుచేస్తుందో లేదో తెలుసుకోగోరిన శ్రీమతి విమలాదేవికి ప్రత్యుత్తరమిస్తూ శ్రీ రెడ్డి ఈ హామీ ఇచ్చారు.

ఋణాల వసూలు విషయమై జరిగిన చర్చలలో కొన్ని ప్రతిపాదనలువచ్చాయనీ,వాటిపై ఇంకా తుదినిర్ణయం జరుగలేదనీ అయన శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

బొగ్గు పరిశ్రమకు ప్రపంచబ్యాంకు అప్పు

వాడుకొనేందుకు పారిశ్రామికుల తటపటాయింపు

న్యూఢిల్లీ సెప్టెంబరు 25: బొగ్గు పరిశ్రమకు ప్రపంచబ్యాంకు ఇస్తానన్నఅప్పు 16.67 కోట్లలో ఇప్పటికి ఇచ్చింది పోను మిగతా దానికోసం కొత్తగా దరఖాస్తులు పెట్టుకోవలసిందని ప్రయివేటు బొగ్గుపరిశ్రామికులకు సలహా ఇచ్చారనీ, కాని అనిశ్చితంగా జరుగలేదనీ ఉక్కు, గనులమంత్రి నీలం సంజీవరెడ్డి నేడు లోక్‌సభలో తెలిపారు.

ఈ పారిశ్రామికులు మొదట్లో ఆ అప్పుకు సమంగా స్వంతడబ్బు సమకూర్చుకోవటం కష్టమన్నారనీ, ఆ చిక్కును తొలగించగా, ఇప్పుడు అసలు బొగ్గుకు గిరాకీ తగ్గుతున్నందున యంత్రాల దిగుమతికి ఎక్కువ పెట్టుబడి పెట్టటానికి వెనుకాడుతున్నారనీ కూడా శ్రీ రెడ్డి రామేశ్వర తాంతియా ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చారు.

విజయవాడలో న్యూసెన్సు కేసులు

విజయవాడ, సెప్టెంబర్ 23: సెకండు క్లాసు బెంచ్‌కోర్టు మేజిస్ట్రేటు శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్యగారు నిన్నను తొమ్మిది మంది మహిళలకు వ్యభిచారనిరోధ చట్టంకింద ఎనిమిదివారాలు శిక్ష విధించారు. అయిదుగురు రవుడీలకు నాలుగువారాలు శిక్ష విధించారు. 44 మంది రవుడీలకు జుల్మానాలు విధించారు. 23 మందికి జూదం నిరోధనచట్టంకింద జుల్మానాలు విధించారు. న్యూసెన్సు అక్టుకింద 115 మందికి, అధికారంలేకుండా రోడ్డు ఆక్రమించిన 162 మందికి, సినిమాహాలులో పొగ త్రాగినందుకు 86 మందికి, రిక్షాలు నరిగా నడపనందుకు 41 మందికి, సైకిలు సవ్యంగా త్రొక్కనందుకు 115 మందికి, వేగంగా లారీలు త్రోలినందుకు ముగ్గురు డ్రయివర్లకు జుల్మానాలు విధించారు. ఇలా మొత్తం 601 కేసులు విచారించారు. రూ. 2050 లు జుల్మానాలకింద వసూలు చేయించారు.

స్థానిక పోలీసులు ఎ. ఎస్. పి. శ్రీ జి. శరణ్యన్, సి. ఐ. సింగరాజు, సబ్—ఇన్‌స్పెక్టర్లు శ్రీ రషీద్. శ్రీ జి. కృష్ణారావు నాయుడు, శ్రీ సిద్ధన్నాయుడుగార్లు అజ్మాయిషీకింద ఈ కేసులుపట్టుకున్నారు. (స్వ.వి)

సమితి బృందాన్ని భారత గస్తీ భటులు రక్షించిన సంఘటన

జమ్మూ, సెప్టెంబరు 25: పూంచ్‌కి నైరృతి దిశగా సుమారు ఆరు మైళ్ళ దూరంలో పాక్ సైన్యాలు యుద్ధ విరమణ సరిహద్దుమీదుగా సమితి జీప్‌పై కాల్పులు జరిపాయి. సెప్టెంబరు 22వ తేదీ ఉదయాన సమితి తెల్లరంగు జీప్ ఒకపాతీసుకుని ఒక "పికెట్"నుండి మరొకదాని వద్దకు వెళ్తూ ఉండగా ఈ సంఘటన జరిగిందని ఇక్కడకు చేరిన వర్తమానం తెల్పుతున్నది.

ఆ సమయంలో అచుట్టుప్రక్కల ఉన్న భారతగస్తీ బృందం సమితి ఉద్యోగులను కాపాడింది. ఈ సంఘటననుగూర్చి సమితి పరిశీలకులకు తెలియజేశారు.

మరొకవార్త ననుసరించి సెప



పూర్వ భాగము

పద్మఖండము

గత ఆదివారం తరవాయి

ఆ విధంగా యశోదా నందనుడు తోటి గోప బాలకులతో, గోవులతో బృందావన పరిసరాల్లలో మరికొంతకాలం యథేచ్ఛగా విహరించిన పిదప వత్సాసుర జకాసురుల సంహార వృత్తాంతం కంసుని చెవిని పడినది. ఆత డది ఆశ్చర్యచింతలోనే దండదాతిక భుజంగం వలె భగ్గుమని మండిపడి బూసురుని తమ్ముడు అఘాసురుని వైపు చూచి గోప బాలకు లతోటి తోకే క్షణంలో యశోద పెట్టిన రూపు మాపివేయవలసినదని క్రోధార్ద్రిత స్వరంతో గొంతెత్తి గర్జించాడు! ఆ రాక్షసు డంతకుమునుపే తన అన్న మృతిని అట్టుడికి నట్టుడికి పోతున్నాడు! అపైన తన ఏకైక అన్న ఆజ్ఞ ఆలకించినంతలోనే మరింతగా క్రోధంతో ప్రజ్వలించి గో గోపాలకులు విహరిస్తున్న ప్రదేశాని కనతి దూరంలో ఒక పెద్ద కొండచిలవ రూపుధరించి శ్రీ కృష్ణుని రూపు పసిగట్టి నోరు తెరచి నిరీక్షించసాగెను తదాతవాతో నిమేష మొక యుగంగా నిరీక్షించాడు!

అఘాసురునిసంహారము

ఆ భయంకరమూర్తి ఆ అఘాసురునివైపు చూచి అమృతస్వీకరణంతో అమరు లయిన నిర్జరులే అతని మృతి క్షణంకోసం మిక్కిలి ఆత్రతతో నిరీక్షించారు! ఇక ఆ అఘాసురుడు మున్ముందుగా యశోదా తనూజుని పట్టి పెట్టుకొన్న యెడల మిగిలినవా రెక్కడి వారక్కడే విపరీత భీతితో ప్రాణ రక్షణగింపగలరని నిశ్చయించుకొన్నాడు.

అపైన ఆ మందతో గోపాలకులు కొంద రా పరిసర ప్రదేశం చేరుకొని అల్లంత దూరంలో చుట్ట చుట్టుకొని పెద్ద కొండచిలవవలెనడుస్తున్న ఆ అజగరం భీకరాకృతి గమనించి మరి తమ కన్నులే నమ్మలేక నిలువునా నిర్ఘాంత పడినారు! ఆ కొండ చిలవ శరీరం యోజనం మేరవరకు వ్యాపించినది. దారుణమయిన కోరలు పాడవయిన రంపాలవలె మాట మాటికి మున్ముందుకు సాగినవి. పెదవులు రెండు కేవలం కారు మేఘాలవలె కమ్మటట్టినవి! ఇక ఇగువ శంఖులు పెనుబిలాలవలె పరమ భయంకరములై గోచరించినవి! నడవగవ్వారం గాఢాంధకార బంధురమయిన గుహావలె విపరీత భీతి కలిగించినది! అరుణారుణ నేత్రాలు రెండు దావానల జ్వాలలవలె ప్రజ్వలించినవి! వేడి వేడి నెట్టూర్పులు వేసవి గాడ్పులవలె వీచినవి! ఆ విద్దూరం గమనించి వారందరు మిక్కిలి ఆందోళనపడి 'అదిగో! మహా భయంకరమయిన పెద్ద కొండ చిలవ ఒకటి అచ్చట పడిఉన్నది! దాని జిహ్వ కార్చిచ్చువలె మండుతున్నది! ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ప్రళయాగ్ని కీలలవలె ప్రజ్వలిస్తున్నవి!' అని ఒండొరుల కెంతో అలజడితో, ఆత్రతతో నిర్దేశించారు. ఆటుపిమ్మట బకాసురునివంటి భయంకరపాపిని రూపు మాపిన శ్రీ కృష్ణుడుండగా మన కీ లేపాటి ఆందోళన ఏల? 'ఒకవేళ ఆ పాప జాతి మీది మీది కురికిన యెడల తప్పక ఆలుకుని మార్గమే అనుసరించగలరు!' అని నిశ్చయించుకొని, ఆ విద్దూరం శ్రీఘ్రమే తమ వెనుకకు తొలిగించారు. మరుక్షణంలోనే ఆ పహనీయుడు తమ కండగా ఉన్నదన్న కొండంత ధైర్యంతో పణుగురాళ్ళతో, పిడచయిన కొమ్ములతో దాని నెదుర్కొన్నారు.

దేవకీ నందనుడు వారి గుండెదిటవు గమనించి ఒకింత సంభ్రాంత హృదయుడై 'అయ్యో! ఈ గోప బాలకు లెవ్వరు ఆ కొండచిలవ ఘోర రాక్షసుని గుర్తించకోలేక చేజిక్కుపడినన్న గర్వంతో దాని వెదుర్కొన్నారుకదా! ఇక ఇప్పుడేమి కీడు మూడనున్నదో!' అని శంకించి త్రుటికాలంలోనే వారి నమసరించాడు. అంతలోనే ఆ భయంకర సర్పం గోపు అతో, లేగలతో బాటూ గోపాలకుల నొక్క గుక్కలో పట్టి బెట్టుకొన్నది!

ఆ ఘోరపద గమనించి గగనాంతరాలలో గల అమరవర్యులందరు విపరీత భయ భ్రాంతులై హాహాకారాలారంభించారు. నందగోప నందనుడా బీభత్సం పరికించి ఎంతో ఖిన్నుడై 'అయ్యో! గ్రీష్మ కాలంలో చెలరేగిన దావానలం వలె ప్రజ్వలిస్తున్న దారుణ ఉచ్ఛ్వాసతో ఆ కొండచిలవ ఒక్కమారుగా ఆలమందలతో బాటు వా సరగడికాండ్రనందరిని పట్టి పెట్టుకొన్నది గదా! ఇక నేను దీ పల్లెకు మరలి పోయిన యెడల 'నాయనా! శ్రీ కృష్ణా, మా కొడుకులేమయినారు?' అని గోపికలడిగిన యెడల నేనేమని సమాధానం చెప్పగలను! ఆహా! ఆ దుర్వార్త ఆవాడెట్టి దుస్సహమవ తెచ్చిపెట్టినది!' అని ఒకింత సేపెంతో దుఃఖించి మరు క్షణంలోనే ఆ అజగరం వదనద్వారంలో ప్రవేశించాడు. అంతే లేగలతోబాటు గొల్లబాలకుల నందరిని తుత్తునియలుగా చేసి భుజించవలె నమకొన్న ఆ దుష్ట దానవుని కంఠమార్గంలో అడుగు పెట్టి తన శరీరం విపరీతంగా పెంచి దాని కొంకించకయిూ ఊపిరి అడకుండునట్టు చేసి మహా భీతి కలిగించాడు. అంతలోనే దాని ప్రాణాలిటు పోడానికి దారిలేక శరీరం పీల్చుకొని భయంకర ఘోషతో బయలువెడలినవి! మరు నిమిషంలోనే ఆ కరాళ రాక్షసుడు ప్రాణ సహితుడై నస్వరూపంతో భూతలిపై కూలి పరమపదించాడు! శ్రీ కృష్ణుడు అవధిగా తన కరుణావృత దృష్టితో దాని ఉదరంలో చిక్కుకొన్న గోవులను, లేగలను, గోపాలకులను సంరక్షించి వలనల్లని మబ్బుల మాటునుండి వెలువడిన పున్నమి జాబిలివలె అనువరులకందరికి అపూర్వానంద సంధాయకుడయినాడు! అంతలోనే ఆ పెనుసరం వృతశరీరం నుండి వెలువడిన ఒక మహనీయ తేజోరాశి పైనుండి వచ్చి యశోదా తనయుని శరీరంలో ప్రవేశించి అదృశ్యమయినది! తన స్వరూపమొక్క మారయినా సంస్మరించినంతలోనే ఎంతెంతటి పాపియినా ఆత్మ సాయుజ్యంతో కరుణించగలిగిన ఆ మహనీయుడిక తన్నే కబంధుని వానికిట్టి మహనీయ పదవి ప్రసాదించడా? ఆ మహోత్సవ సమయంలో దేవత లెల్లెడల పుష్పవర్షం కురిపించారు. రంభ, తిలోత్తమ, మేనక అదిగాగల అప్సరల నృత్య మంగళారవం వినవీధిలో భోరుమని మారు మ్రోగినది. పీర సమూహాలు జయజయధ్వానాలతో గోపాలక చూడామణి నభినందించినవి!

బ్రహ్మచే గోవత్సాల అపహరణము

అటుపిమ్మట ఆ యశోదానందవర్ధనుడు తిరిగి తన నెచ్చెలులతో కలిసి అరణ్య మధ్యంలో పసిరి పచ్చికల పీళ్ళున్న నెలవులలో లేగలతో బాటు ఆలమందలనన్నిటిని విశ్రమింపజేసి నానికనతి దూరంలో వేర్వేరు బాలక్రీడలతో వినోదించాడు. అయితే ఆ సమయంలో లేగల మందలు కొన్ని మిక్కిలి ఎత్తుగా పెరిగిన పీళ్లకై అడవిలో బహుదూరం సాగి పోయినవి. గోపాలక దేవుడు పతిలించి ఆట పాటలతో ఆయా మధుర భక్ష్యాల ఆరగింపులతో వినోదిస్తున్న మిత్రులనైపు చూచి 'బాలకులారా! మన లేగల మందలిప్పుడు మేతకై అడవిలో బహుదూరం పురోగమించినవి. వానినచ్చట భూతు! వ్యాఘ్రాలేవయినా బాధిస్తున్నవేమో! మేను వెంటనే నేను వాని నన్వేషించి వేట బెట్టుకొని తక్షణకే విద్యేయ గలను. మీరందరు- ఇదే ప్రదేశంలో వాకోసం నిరీక్షించవలసినది' అని పలికి ఆ మధ్య ప్రదేశానికి ప్రయాణమయినాడు.

ఆ సమయంలో ఆ గోపాలకర్తల్లం గండుతుమ్మెదలవలె నల్లని జుగుపా లటు ఇటు వెంగలించినవి. వెడలో మత్యాల పోడ లొండొంటితో మేళవించి మాటిమాటికి చిక్కువడినవి. శీర్షంపై నుండి గళసీమలో వేలాడుతున్న నెమలిపింఛంతో బంగారు బెత్తం తో కుడిచేత ధరించిన వలిని పెరుగు ఖుడ్డతో ఆత డినుమడించిన వేగంలో అరణ్యమధ్యంలో ప్రవేశించాడు. అపైన అచ్చటచ్చట లేగల జాడలు కొన్ని గుర్తించి 'ఇదిగో! గోవత్సా లిచ్చట వచ్చిన మేపినవి. ఇదిగో! ఈ పెంయిటిలో నీరు త్రాగినవి. ఇచ్చట విశ్రమించినవి!' అని చెప్పగా గుర్తించుకొన్నాడు. సత్వరమే ఆ చిహ్నాల ననుసరించి మరికొంతదూరం ముమ్మందుకు పోగిపోయినాడు.

అదేతరుణంలో పరమేష్ఠి ఆకమ్మైపు చూచి 'ఈతడు పట్టి పసివాడు! అయినా అఘాసురుడు కబళించిన గోపాలబాలకులను, ధేనువు ను వత్సలను అవలీలగా తిరిగి బ్రతికింపజేసి వెంటబెట్టుకొని పోయినాడే! ఈతని శిక్షి పటిమ ఎట్లు వచ్చినది! ఇది మిక్కిలి ఆశ్చర్యకరంగా ఉన్నదే!' అని భావించి ఆ ప్రాంతంలో లేగలను, దేవకీపుట శ్రీ కృష్ణుణ్ణి మరలి రాకకై నిరీక్షిస్తున్న గోప బాలకులను ఎవ్వరు గుర్తించలేని ఒక ప్రదేశంలో దాని యశోదానందను డే విధంగా ఆ ఘోరాపదనుండి బయట పడగలడో పరిశీలించవలెనని నిశ్చయించుకొన్నాడు.

అటు పిమ్మట ఆ గోపాలకమూర్తి ఆ ప్రదేశంలో లేగల నెవ్వట కాపలేక, తిరిగి గోప బాలకులు తనకోసం నిరీక్షిస్తున్న ప్రదేశం చేరుకొన్నాడు. అటుపై అచ్చట తన నెచ్చెలు లెవ్వరు కానరాక పోయినందు కెంతో వేదనం పొంది సర్వజ్ఞుడయినందువల్ల అది బ్రహ్మదేవు డాచరించిన దుష్కృత్యమే అని, గ్రహించుకొన్నాడు. అల్లనచప్పి 'పరమేష్ఠి కీ ప్రకారంగా సబ్బమోసగించ వలిసినంత అవ్యవధత ఏమి వచ్చినది? ఇంతమాత్రానికే తిరిగి నే వాళ్లను వంచించి వత్సాలతో బాటూ గోపాలుర నపహరించనేల? తమ యమారులు, వత్సాలు అగపడలేదని గోపికల కెరిగించనేల? నేనే ఆ యా లేగల రూపుతో ధేనుపాలకుల స్వరూపాలతో వారి వాసంచిందవజేయగలను' అని నిశ్చయించుకొన్నాడు. పిమ్మటనే వారి వారి లేగల అవారాలతో గోపాల బాలకుల స్వరూపాలతో గొంపల్లెకు మరలిపోయి వారి వారి గృహోపకరణాల కనతి దూరంలో ప్రవేశించి పనోహర వేణువాదంతో అచ్చటివారి హృదయా లుద్రూత లూగించాడు. మరుక్షణంతోనే మిగిలిన గోప బాలకు లొక్కొక్కరు తమ తమ వేణువు లతిలోక మధుర స్వరాలతో పూరించారు.

వారి తల్లు లా మధురనాదా లాకర్షించి కనుమూసుల కెదురుగాపోయి అక్కున చేర్చుకొని కౌగలించుకొని అభ్యంగన స్నానపు లాచరించజేసి పట్టాలపై కూర్చుండబెట్టి అలంకరించారు. సకల పదార్థాలతోను కూడిన మధురాన్నాదుల నారగించజేసి ఆవాటి ధేనువుల పరిపాలనలో పరిత్రాణాలతో వినోదించారు. అలా నందనుడు తోటి గోప బాలకులతో, గోవులతో బృందావన పరిసరాల్లలో మరికొంతకాలం యథేచ్ఛగా విహరించిన పిదప వత్సాసుర జకాసురుల సంహార వృత్తాంతం కంసుని చెవిని పడినది. ఆత డది ఆశ్చర్యచింతలోనే దండదాతిక భుజంగం వలె భగ్గుమని మండిపడి బూసురుని తమ్ముడు అఘాసురుని వైపు చూచి గోప బాలకు లతోటి తోకే క్షణంలో యశోద పెట్టిన రూపు మాపివేయవలసినదని క్రోధార్ద్రిత స్వరంతో గొంతెత్తి గర్జించాడు! ఆ రాక్షసు డంతకుమునుపే తన అన్న మృతిని అట్టుడికి నట్టుడికి పోతున్నాడు! అపైన తన ఏకైక అన్న ఆజ్ఞ ఆలకించినంతలోనే మరింతగా క్రోధంతో ప్రజ్వలించి గో గోపాలకులు విహరిస్తున్న ప్రదేశాని కనతి దూరంలో ఒక పెద్ద కొండచిలవ రూపుధరించి శ్రీ కృష్ణుని రూపు పసిగట్టి నోరు తెరచి నిరీక్షించసాగెను తదాతవాతో నిమేష మొక యుగంగా నిరీక్షించాడు!

అఘాసురునిసంహారము

ఆ భయంకరమూర్తి ఆ అఘాసురునివైపు చూచి అమృతస్వీకరణంతో అమరు లయిన నిర్జరులే అతని మృతి క్షణంకోసం మిక్కిలి ఆత్రతతో నిరీక్షించారు! ఇక ఆ అఘాసురుడు మున్ముందుగా యశోదా తనూజుని పట్టి పెట్టుకొన్న యెడల మిగిలినవా రెక్కడి వారక్కడే విపరీత భీతితో ప్రాణ రక్షణగింపగలరని నిశ్చయించుకొన్నాడు.

అపైన ఆ మందతో గోపాలకులు కొంద రా పరిసర ప్రదేశం చేరుకొని అల్లంత దూరంలో చుట్ట చుట్టుకొని పెద్ద కొండచిలవవలెనడుస్తున్న ఆ అజగరం భీకరాకృతి గమనించి మరి తమ కన్నులే నమ్మలేక నిలువునా నిర్ఘాంత పడినారు! ఆ కొండ చిలవ శరీరం యోజనం మేరవరకు వ్యాపించినది. దారుణమయిన కోరలు పాడవయిన రంపాలవలె మాట మాటికి మున్ముందుకు సాగినవి. పెదవులు రెండు కేవలం కారు మేఘాలవలె కమ్మటట్టినవి! ఇక ఇగువ శంఖులు పెనుబిలాలవలె పరమ భయంకరములై గోచరించినవి! నడవగవ్వారం గాఢాంధకార బంధురమయిన గుహావలె విపరీత భీతి కలిగించినది! అరుణారుణ నేత్రాలు రెండు దావానల జ్వాలలవలె ప్రజ్వలించినవి! వేడి వేడి నెట్టూర్పులు వేసవి గాడ్పులవలె వీచినవి! ఆ విద్దూరం గమనించి వారందరు మిక్కిలి ఆందోళనపడి 'అదిగో! మహా భయంకరమయిన పెద్ద కొండ చిలవ ఒకటి అచ్చట పడిఉన్నది! దాని జిహ్వ కార్చిచ్చువలె మండుతున్నది! ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ప్రళయాగ్ని కీలలవలె ప్రజ్వలిస్తున్నవి!' అని ఒండొరుల కెంతో అలజడితో, ఆత్రతతో నిర్దేశించారు. ఆటుపిమ్మట బకాసురునివంటి భయంకరపాపిని రూపు మాపిన శ్రీ కృష్ణుడుండగా మన కీ లేపాటి ఆందోళన ఏల? 'ఒకవేళ ఆ పాప జాతి మీది మీది కురికిన యెడల తప్పక ఆలుకుని మార్గమే అనుసరించగలరు!' అని నిశ్చయించుకొని, ఆ విద్దూరం శ్రీఘ్రమే తమ వెనుకకు తొలిగించారు. మరుక్షణంలోనే ఆ పహనీయుడు తమ కండగా ఉన్నదన్న కొండంత ధైర్యంతో పణుగురాళ్ళతో, పిడచయిన కొమ్ములతో దాని నెదుర్కొన్నారు.

దేవకీ నందనుడు వారి గుండెదిటవు గమనించి ఒకింత సంభ్రాంత హృదయుడై 'అయ్యో! ఈ గోప బాలకు లెవ్వరు ఆ కొండచిలవ ఘోర రాక్షసుని గుర్తించకోలేక చేజిక్కుపడినన్న గర్వంతో దాని వెదుర్కొన్నారుకదా! ఇక ఇప్పుడేమి కీడు మూడనున్నదో!' అని శంకించి త్రుటికాలంలోనే వారి నమసరించాడు. అంతలోనే ఆ భయంకర సర్పం గోపు అతో, లేగలతో బాటూ గోపాలకుల నొక్క గుక్కలో పట్టి బెట్టుకొన్నది!

ఆ ఘోరపద గమనించి గగనాంతరాలలో గల అమరవర్యులందరు విపరీత భయ భ్రాంతులై హాహాకారాలారంభించారు. నందగోప నందనుడా బీభత్సం పరికించి ఎంతో ఖిన్నుడై 'అయ్యో! గ్రీష్మ కాలంలో చెలరేగిన దావానలం వలె ప్రజ్వలిస్తున్న దారుణ ఉచ్ఛ్వాసతో ఆ కొండచిలవ ఒక్కమారుగా ఆలమందలతో బాటు వా సరగడికాండ్రనందరిని పట్టి పెట్టుకొన్నది గదా! ఇక నేను దీ పల్లెకు మరలి పోయిన యెడల 'నాయనా! శ్రీ కృష్ణా, మా కొడుకులేమయినారు?' అని గోపికలడిగిన యెడల నేనేమని సమాధానం చెప్పగలను! ఆహా! ఆ దుర్వార్త ఆవాడెట్టి దుస్సహమవ తెచ్చిపెట్టినది!' అని ఒకింత సేపెంతో దుఃఖించి మరు క్షణంలోనే ఆ అజగరం వదనద్వారంలో ప్రవేశించాడు. అంతే లేగలతోబాటు గొల్లబాలకుల నందరిని తుత్తునియలుగా చేసి భుజించవలె నమకొన్న ఆ దుష్ట దానవుని కంఠమార్గంలో అడుగు పెట్టి తన శరీరం విపరీతంగా పెంచి దాని కొంకించకయిూ ఊపిరి అడకుండునట్టు చేసి మహా భీతి కలిగించాడు. అంతలోనే దాని ప్రాణాలిటు పోడానికి దారిలేక శరీరం పీల్చుకొని భయంకర ఘోషతో బయలువెడలినవి! మరు నిమిషంలోనే ఆ కరాళ రాక్షసుడు ప్రాణ సహితుడై నస్వరూపంతో భూతలిపై కూలి పరమపదించాడు! శ్రీ కృష్ణుడు అవధిగా తన కరుణావృత దృష్టితో దాని ఉదరంలో చిక్కుకొన్న గోవులను, లేగలను, గోపాలకులను సంరక్షించి వలనల్లని మబ్బుల మాటునుండి వెలువడిన పున్నమి జాబిలివలె అనువరులకందరికి అపూర్వానంద సంధాయకుడయినాడు! అంతలోనే ఆ పెనుసరం వృతశరీరం నుండి వెలువడిన ఒక మహనీయ తేజోరాశి పైనుండి వచ్చి యశోదా తనయుని శరీరంలో ప్రవేశించి అదృశ్యమయినది! తన స్వరూపమొక్క మారయినా సంస్మరించినంతలోనే ఎంతెంతటి పాపియినా ఆత్మ సాయుజ్యంతో కరుణించగలిగిన ఆ మహనీయుడిక తన్నే కబంధుని వానికిట్టి మహనీయ పదవి ప్రసాదించడా? ఆ మహోత్సవ సమయంలో దేవత లెల్లెడల పుష్పవర్షం కురిపించారు. రంభ, తిలోత్తమ, మేనక అదిగాగల అప్సరల నృత్య మంగళారవం వినవీధిలో భోరుమని మారు మ్రోగినది. పీర సమూహాలు జయజయధ్వానాలతో గోపాలక చూడామణి నభినందించినవి!

బ్రహ్మచే గోవత్సాల అపహరణము

అటుపిమ్మట ఆ యశోదానందవర్ధనుడు తిరిగి తన నెచ్చెలులతో కలిసి అరణ్య మధ్యంలో పసిరి పచ్చికల పీళ్ళున్న నెలవులలో లేగలతో బాటు ఆలమందలనన్నిటిని విశ్రమింపజేసి నానికనతి దూరంలో వేర్వేరు బాలక్రీడలతో వినోదించాడు. అయితే ఆ సమయంలో లేగల మందలు కొన్ని మిక్కిలి ఎత్తుగా పెరిగిన పీళ్లకై అడవిలో బహుదూరం సాగి పోయినవి. గోపాలక దేవుడు పతిలించి ఆట పాటలతో ఆయా మధుర భక్ష్యాల ఆరగింపులతో వినోదిస్తున్న మిత్రులనైపు చూచి 'బాలకులారా! మన లేగల మందలిప్పుడు మేతకై అడవిలో బహుదూరం పురోగమించినవి. వానినచ్చట భూతు! వ్యాఘ్రాలేవయినా బాధిస్తున్నవేమో! మేను వెంటనే నేను వాని నన్వేషించి వేట బెట్టుకొని అచ్చటికి విద్యేయ గలను. మీరందరు- ఇదే ప్రదేశంలో వాకోసం నిరీక్షించవలసినది' అని పలికి ఆ మధ్య ప్రదేశానికి ప్రయాణమయినాడు.

ఆ సమయంలో ఆ గోపాలకర్తల్లం గండుతుమ్మెదలవలె నల్లని జుగుపా లటు ఇటు వెంగలించినవి. వెడలో మత్యాల పోడ లొండొంటితో మేళవించి మాటిమాటికి చిక్కువడినవి. శీర్షంపై నుండి గళసీమలో వేలాడుతున్న నెమలిపింఛంతో బంగారు బెత్తం తో కుడిచేత ధరించిన వలిని పెరుగు ఖుడ్డతో ఆత డినుమడించిన వేగంలో అరణ్యమధ్యంలో ప్రవేశించాడు. అపైన అచ్చటచ్చట లేగల జాడలు కొన్ని గుర్తించి 'ఇదిగో! గోవత్సా లిచ్చట వచ్చిన మేపినవి. ఇదిగో! ఈ పెంయిటిలో నీరు త్రాగినవి. ఇచ్చట విశ్రమించినవి!' అని చెప్పగా గుర్తించుకొన్నాడు. సత్వరమే ఆ చిహ్నాల ననుసరించి మరికొంతదూరం ముమ్మందుకు పోగిపోయినాడు.

అదేతరుణంలో పరమేష్ఠి ఆకమ్మైపు చూచి 'ఈతడు పట్టి పసివాడు! అయినా అఘాసురుడు కబళించిన గోపాలబాలకులను, ధేనువు ను వత్సలను అవలీలగా తిరిగి బ్రతికింపజేసి వెంటబెట్టుకొని పోయినాడే! ఈతని శిక్షి పటిమ ఎట్లు వచ్చినది! ఇది మిక్కిలి ఆశ్చర్యకరంగా ఉన్నదే!' అని భావించి ఆ ప్రాంతంలో లేగలను, దేవకీపుట శ్రీ కృష్ణుణ్ణి మరలి రాకకై నిరీక్షిస్తున్న గోప బాలకులను ఎవ్వరు గుర్తించలేని ఒక ప్రదేశంలో దాని యశోదానందను డే విధంగా ఆ ఘోరాపదనుండి బయట పడగలడో పరిశీలించవలెనని నిశ్చయించుకొన్నాడు.

అటు పిమ్మట ఆ గోపాలకమూర్తి ఆ ప్రదేశంలో లేగల నెవ్వట కాపలేక, తిరిగి గోప బాలకులు తనకోసం నిరీక్షిస్తున్న ప్రదేశం చేరుకొన్నాడు. అటుపై అచ్చట తన నెచ్చెలు లెవ్వరు కానరాక పోయినందు కెంతో వేదనం పొంది సర్వజ్ఞుడయినందువల్ల అది బ్రహ్మదేవు డాచరించిన దుష్కృత్యమే అని, గ్రహించుకొన్నాడు. అల్లనచప్పి 'పరమేష్ఠి కీ ప్రకారంగా సబ్బమోసగించ వలిసినంత అవ్యవధత ఏమి వచ్చినది? ఇంతమాత్రానికే తిరిగి నే వాళ్లను వంచించి వత్సాలతో బాటూ గోపాలుర నపహరించనేల? తమ యమారులు, వత్సాలు అగపడలేదని గోపికల కెరిగించనేల? నేనే ఆ యా లేగల రూపుతో ధేనుపాలకుల స్వరూపాలతో వారి వాసంచిందవజేయగలను' అని నిశ్చయించుకొన్నాడు. పిమ్మటనే వారి వారి లేగల అవారాలతో గోపాల బాలకుల స్వరూపాలతో గొంపల్లెకు మరలిపోయి వారి వారి గృహోపకరణాల కనతి దూరంలో ప్రవేశించి పనోహర వేణువాదంతో అచ్చటివారి హృదయా లుద్రూత లూగించాడు. మరుక్షణంతోనే మిగిలిన గోప బాలకు లొక్కొక్కరు తమ తమ వేణువు లతిలోక మధుర స్వరాలతో పూరించారు.

వారి తల్లు లా మధురనాదా లాకర్షించి కనుమూసుల కెదురుగాపోయి అక్కున చేర్చుకొని కౌగలించుకొని అభ్యంగన స్నానపు లాచరించజేసి పట్టాలపై కూర్చుండబెట్టి అలంకరించారు. సకల పదార్థాలతోను కూడిన మధురాన్నాదుల నారగించజేసి ఆవాటి ధేనువుల పరిపాలనలో పరిత్రాణాలతో వినోదించారు. అలా నందనుడు తోటి గోప బాలకులతో, గోవులతో బృందావన పరిసరాల్లలో మరికొంతకాలం యథేచ్ఛగా విహరించిన పిదప వత్సాసుర జకాసురుల సంహార వృత్తాంతం కంసుని చెవిని పడినది. ఆత డది ఆశ్చర్యచింతలోనే దండదాతిక భుజంగం వలె భగ్గుమని మండిపడి బూసురుని తమ్ముడు అఘాసురుని వైపు చూచి గోప బాలకు లతోటి తోకే క్షణంలో యశోద పెట్టిన రూపు మాపివేయవలసినదని క్రోధార్ద్రిత స్వరంతో గొంతెత్తి గర్జించాడు! ఆ రాక్షసు డంతకుమునుపే తన అన్న మృతిని అట్టుడికి నట్టుడికి పోతున్నాడు! అపైన తన ఏకైక అన్న ఆజ్ఞ ఆలకించినంతలోనే మరింతగా క్రోధంతో ప్రజ్వలించి గో గోపాలకులు విహరిస్తున్న ప్రదేశాని కనతి దూరంలో ఒక పెద్ద కొండచిలవ రూపుధరించి శ్రీ కృష్ణుని రూపు పసిగట్టి నోరు తెరచి నిరీక్షించసాగెను తదాతవాతో నిమేష మొక యుగంగా నిరీక్షించాడు!

అఘాసురునిసంహారము

ఆ భయంకరమూర్తి ఆ అఘాసురునివైపు చూచి అమృతస్వీకరణంతో అమరు లయిన నిర్జరులే అతని మృతి క్షణంకోసం మిక్కిలి ఆత్రతతో నిరీక్షించారు! ఇక ఆ అఘాసురుడు మున్ముందుగా యశోదా తనూజుని పట్టి పెట్టుకొన్న యెడల మిగిలినవా రెక్కడి వారక్కడే విపరీత భీతితో ప్రాణ రక్షణగింపగలరని నిశ్చయించుకొన్నాడు.

అపైన ఆ మందతో గోపాలకులు కొంద రా పరిసర ప్రదేశం చేరుకొని అల్లంత దూరంలో చుట్ట చుట్టుకొని పెద్ద కొండచిలవవలెనడుస్తున్న ఆ అజగరం భీకరాకృతి గమనించి మరి తమ కన్నులే నమ్మలేక నిలువునా నిర్ఘాంత పడినారు! ఆ కొండ చిలవ శరీరం యోజనం మేరవరకు వ్యాపించినది. దారుణమయిన కోరలు పాడవయిన రంపాలవలె మాట మాటికి మున్ముందుకు సాగినవి. పెదవులు రెండు కేవలం కారు మేఘాలవలె కమ్మటట్టినవి! ఇక ఇగువ శంఖులు పెనుబిలాలవలె పరమ భయంకరములై గోచరించినవి! నడవగవ్వారం గాఢాంధకార బంధురమయిన గుహావలె విపరీత భీతి కలిగించినది! అరుణారుణ నేత్రాలు రెండు దావానల జ్వాలలవలె ప్రజ్వలించినవి! వేడి వేడి నెట్టూర్పులు వేసవి గాడ్పులవలె వీచినవి! ఆ విద్దూరం గమనించి వారందరు మిక్కిలి ఆందోళనపడి 'అదిగో! మహా భయంకరమయిన పెద్ద కొండ చిలవ ఒకటి అచ్చట పడిఉన్నది! దాని జిహ్వ కార్చిచ్చువలె మండుతున్నది! ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ప్రళయాగ్ని కీలలవలె ప్రజ్వలిస్తున్నవి!' అని ఒండొరుల కెంతో అలజడితో, ఆత్రతతో నిర్దేశించారు. ఆటుపిమ్మట బకాసురునివంటి భయంకరపాపిని రూపు మాపిన శ్రీ కృష్ణుడుండగా మన కీ లేపాటి ఆందోళన ఏల? 'ఒకవేళ ఆ పాప జాతి మీది మీది కురికిన యెడల తప్పక ఆలుకుని మార్గమే అనుసరించగలరు!' అని నిశ్చయించుకొని, ఆ విద్దూరం శ్రీఘ్రమే తమ వెనుకకు తొలిగించారు. మరుక్షణంలోనే ఆ పహనీయుడు తమ కండగా ఉన్నదన్న కొండంత ధైర్యంతో పణుగురాళ్ళతో, పిడచయిన కొమ్ములతో దాని నెదుర్కొన్నారు.

దేవకీ నందనుడు వారి గుండెదిటవు గమనించి ఒకింత సంభ్రాంత హృదయుడై 'అయ్యో! ఈ గోప బాలకు లెవ్వరు ఆ కొండచిలవ ఘోర రాక్షసుని గుర్తించకోలేక చేజిక్కుపడినన్న గర్వంతో దాని వెదుర్కొన్నారుకదా! ఇక ఇప్పుడేమి కీడు మూడనున్నదో!' అని శంకించి త్రుటికాలంలోనే వారి నమసరించాడు. అంతలోనే ఆ భయంకర సర్పం గోపు అతో, లేగలతో బాటూ గోపాలకుల నొక్క గుక్కలో పట్టి బెట్టుకొన్నది!

ఆ ఘోరపద గమనించి గగనాంతరాలలో గల అమరవర్యులందరు విపరీత భయ భ్రాంతులై హాహాకారాలారంభించారు. నందగోప నందనుడా బీభత్సం పరికించి ఎంతో ఖిన్నుడై 'అయ్యో! గ్రీష్మ కాలంలో చెలరేగిన దావానలం వలె ప్రజ్వలిస్తున్న దారుణ ఉచ్ఛ్వాసతో ఆ కొండచిలవ ఒక్కమారుగా ఆలమందలతో బాటు వా సరగడికాండ్రనందరిని పట్టి పెట్టుకొన్నది గదా! ఇక నేను దీ పల్లెకు మరలి పోయిన యెడల 'నాయనా! శ్రీ కృష్ణా, మా కొడుకులేమయినారు?' అని గోపికలడిగిన యెడల నేనేమని సమాధానం చెప్పగలను! ఆహా! ఆ దుర్వార్త ఆవాడెట్టి దుస్సహమవ తెచ్చిపెట్టినది!' అని ఒకింత సేపెంతో దుఃఖించి మరు క్షణంలోనే ఆ అజగరం వదనద్వారంలో ప్రవేశించాడు. అంతే లేగలతోబాటు గొల్లబాలకుల నందరిని తుత్తునియలుగా చేసి భుజించవలె నమకొన్న ఆ దుష్ట దానవుని కంఠమార్గంలో అడుగు పెట్టి తన శరీరం విపరీతంగా పెంచి దాని కొంకించకయిూ ఊపిరి అడకుండునట్టు చేసి మహా భీతి కలిగించాడు. అంతలోనే దాని ప్రాణాలిటు పోడానికి దారిలేక శరీరం పీల్చుకొని భయంకర ఘోషతో బయలువెడలినవి! మరు నిమిషంలోనే ఆ కరాళ రాక్షసుడు ప్రాణ సహితుడై నస్వరూపంతో భూతలిపై కూలి పరమపదించాడు! శ్రీ కృష్ణుడు అవధిగా తన కరుణావృత దృష్టితో దాని ఉదరంలో చిక్కుకొన్న గోవులను, లేగలను, గోపాలకులను సంరక్షించి వలనల్లని మబ్బుల మాటునుండి వెలువడిన పున్నమి జాబిలివలె అనువరులకందరికి అపూర్వానంద సంధాయకుడయినాడు! అంతలోనే ఆ పెనుసరం వృతశరీరం నుండి వెలువడిన ఒక మహనీయ తేజోరాశి పైనుండి వచ్చి యశోదా తనయుని శరీరంలో ప్రవేశించి అదృశ్యమయినది! తన స్వరూపమొక్క మారయినా సంస్మరించినంతలోనే ఎంతెంతటి పాపియినా ఆత్మ సాయుజ్యంతో కరుణించగలిగిన ఆ మహనీయుడిక తన్నే కబంధుని వానికిట్టి మహనీయ పదవి ప్రసాదించడా? ఆ మహోత్సవ సమయంలో దేవత లెల్లెడల పుష్పవర్షం కురిపించారు. రంభ, తిలోత్తమ, మేనక అదిగాగల అప్సరల నృత్య మంగళారవం వినవీధిలో భోరుమని మారు మ్రోగినది. పీర సమూహాలు జయజయధ్వానాలతో గోపాలక చూడామణి నభినందించినవి!

బ్రహ్మచే గోవత్సాల అపహరణము

అటుపిమ్మట ఆ యశోదానందవర్ధనుడు తిరిగి తన నెచ్చెలులతో కలిసి అరణ్య మధ్యంలో పసిరి పచ్చికల పీళ్ళున్న నెలవులలో లేగలతో బాటు ఆలమందలనన్నిటిని విశ్రమింపజేసి నానికనతి దూరంలో వేర్వేరు బాలక్రీడలతో వినోదించాడు. అయితే ఆ సమయంలో లేగల మందలు కొన్ని మిక్కిలి ఎత్తుగా పెరిగిన పీళ్లకై అడవిలో బహుదూరం సాగి పోయినవి. గోపాలక దేవుడు పతిలించి ఆట పాటలతో ఆయా మధుర భక్ష్యాల ఆరగింపులతో వినోదిస్తున్న మిత్రులనైపు చూచి 'బాలకులారా! మన లేగల మందలిప్పుడు మేతకై అడవిలో బహుదూరం పురోగమించినవి. వానినచ్చట భూతు! వ్యాఘ్రాలేవయినా బాధిస్తున్నవేమో! మేను వెంటనే నేను వాని నన్వేషించి వేట బెట్టుకొని అచ్చటికి విద్యేయ గలను. మీరందరు- ఇదే ప్రదేశంలో వాకోసం నిరీక్షించ

* సిటీ సినిమాలు *

కామధేను-మద్రాసు (ఫోన్: 73174)
27-9-64 ఆదివారం ఉ॥10 గంటలకు
చింతామణి (తెలుగు).
వి.వి. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, శేరింగి, భానుమతి, జమునటించిన చిత్రం

సన్ థియేటర్ (మద్రాసు)లో
ఫోన్ : 81774
27-9-64 ఆదివారం ఉ॥10గం॥కు
నాగేశ్వరరావు, అంజలిదేవి నటించిన
'ఇలవేల్పు' (తెలుగు)

రిజిస్టర్డు చిత్రకూట కొండమూలిక
21-10-64 పూర్ణిమనాడు పాలపాయసం (క్ష్ణీరంతో)తినికుంటేఉబ్బసం,రొమ్ముపడిశం, దగ్గు, వూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Nagababa Ayurvedashram, P.O. Chitrakot, U.P.

తెలుగులో కొత్తకాపీజి ఇండస్ట్రియల్ పుస్తకం దీనిలో వివిధ చిన్నతరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13/- ఇంగ్లీషులో రు.12-50పోస్టేజి రు.1-61
COTTAGE INDUSTRY (AN-37)
P.B. 1262, Jumna Road, Delhi.

వైద్యము
ఉచితము : బొల్లికి : ఉచితము !
బొల్లివ్యాధి కుదరదని చాలమంది అనుకుంటారు. కాని అది నిజంకాదు. మేము బాగా వాడిచూచి పరిశోధనచేసి తయారుచేసిన మందుతో కుదర్చ గలము. 'శివాత్ర నాసక్' అను మందుతో కుదర్చబడును. శరీరం ఏభాగంలోఉన్న తెల్ల మచ్చలైనను నయమగును. వేలాది యోగ్యతా పత్రములు కలవు. ఒకబుడ్డి మందు ఉచితంగా పంపబడును. Manager,
SHREE LAKHAN PHARMACY(1)
Po:-Lalbigha (GAYA)

నారసింహా వేవ్యం
శ్రేష్ఠమైనది — మేహము, నిస్కాక నిష్పత్తువను హరించి వీర్యవృద్ధిని, బలము లక్తవృద్ధిని కలిగించును. 20 తు. రు.3-50
రోజాపుష్ప లేహ్యం
అజీర్ణం. గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును జీర్ణశక్తిని కలిగించును. 15 తు. రు. 1-25. పోస్టేజి ప్రత్యేకం. క్యాట్లాగు ఉచితం. పి. సి. ఎ. అండ్ కో, ఆయుర్వేద సమాజం.పెరిదేవి, నెల్లూరుజిల్లా

SCI
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్‌స్ట్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షాచావా రోడ్, బొంబాయి-1.
స్ట్రైయిట్స్/మద్రాస్
S.S. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'
పైనౌక ప్రయాణీకులతో సింగపూరు, పోర్టు స్వెటన్‌హాం మరియు పినాంగుల నుండి నాగపట్నము నకు 29-9-64 ఉ॥ 7 గంటలకు, మద్రాసునకు 30-9-64 ఉ॥ 7 గంటలకు వచ్చి చేరును. నౌక రేవు చేర గానే ప్రయాణీకులు దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు వార్తుక్వేలో దింపబడుదురు. పైనౌక తిరుగా మద్రాసునుండి 5-10-64 తేదీనను నాగపట్నం నుండి 6-10-64 తేదీనను బయలుదేరును. ఏజంట్లు:
కే.పి.వి. షేక్ మహమ్మద్ రావర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

వారఫలాలు

1964 సెప్టెంబరు 27 వ తేదీ మొదలు అక్టోబర్ 3వ తేదీవరకు

గ్రహ స్థితి

రవి 29వ తేది మధ్యాహ్నం నుండి బుధుడూ (కన్య), కుజుడు, (కర్కాటకం) వక్రగురువు (వృషభం) శుక్రుడు 30 ఉదయం నుండి (సింహం) వక్రశని (కుంభం), రాహువు (మిధునం) చంద్రుడు (వృషభ, మిధున, కర్క, సింహ రాసుల్లో)

గ్రహరాశ్యంతర యోగములు

28 చంద్ర, రాహు (యుతి), 29 బుధ, కుజ(కేంద్రార్థం) 30శుక్ర, శని (క్రాంత్యంశ సామ్యం), బుధ, గురు సమసప్తమం, 1 కుజ చంద్ర (యుతి) బుధ, రాహు 2 గురు, శుక్ర (కేంద్రం), 2 శుక్ర చంద్ర (యుతి) శుక్ర, రాహు త్రిలేకాదశం.

వ్యాపార భవిష్యం

ప్రత్తి-నూలు-వస్త్రాలు

వాయిదా ప్రత్తి, ప్రత్యధారీ (రియాక్షన్) తేజీతో మందీలో ఉంటుంది. నూలూ వస్త్రాలూ కొద్ది మందంలో నిలకడగా ఉంటవి.

నెండి - బంగారాలు

ముఖ్య గ్రహవేధలు బంగారంలో మందాన్ని, వెండిలో నిలకడనూ సూచించును.

తైలములూ — విత్తనములూ

స్వల్ప వ్యత్యాసాలతో మందంలో నిలకడ. వారాంతంలో నిలువపెరుగుదల వల్ల పైవారాంతంలో లాభం కలుగును.

వాటాలు

28, 29, 30 ల్లో మందం. 1, 2 3 ల్లో తేజీ.

వైతులకు సూచన

చంద్రనాడీ యోగములవల్ల వారాంతం వరకు అర్థజల రాశి. పూర్ణ వృత్తి. గాలి తీవ్ర ఎక్కువగా, యున్ననూ సమ శీతోష్ణముగా యుండును.

విశేషములు

ఈ వారంలో ప్రకృతి వైపరీత్యములూ, ప్రమాదములూ ఎక్కువగా యుండును.

మీ లగ్న (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 వ పాదం)
ఈ వారంలో రవి, గురు, శుక్ర, శనులూ, 29 మధ్యాహ్నం నుండి బుధుడూ అనుకూలురు. ముఖ్య గ్రహచలనం అన్ని విధాలా శుభ ఫలితాన్నే సూచిస్తుంది. ఉత్సాహంతో ఉద్యోగ వృత్తుల్లో ముందుకు పోతుంటారు. ఎంత ప్రయత్నించినా లాభించని కార్య కలాపాలలో సులభ మార్గాలు గోచరిస్తవి. ఆరోగ్యం కూడ ప్రోత్సాహకరంగా ఉంటుంది. అన్ని ప్రయత్నాలకూ 28, 29 తేదీలు అనుకూలమైనవి. 2, 3, కార్యలోపం. సాహసం—అజాగ్రత్త.

వృషభం (కృత్తిక, 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2, పాదాలు)
ఈ వారంలో కుజ, శుక్రులూ 28 వరకు బుధుడూ అనుకూలురు. ముఖ్య గ్రహస్థితి ఆనారోగ్య తొందరలనూ ఆర్థిక క్లిష్టస్థితిని, బిడ్డలను గురించిన ఆతురతనూ— 29 నుండి క్రమేణా తగ్గించును. కొత్త ప్రదేశములలో నూతన మిత్రులు చేరుతారు. ప్రియ బంధువును గురించిన ఆందోళన ఏర్పడవచ్చు. స్థానము మార్పుకలెనే అభిప్రాయాలు కలుగుతవి. 30, 1 ల్లో చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

మిధునం (మృగశిర 3, 4 పాదాలు ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)
ఈ వారంలో శుక్రుడూ 29 మధ్యాహ్నం నుండి బుధుడూ అనుకూలురు. ఫలమారు మూసపికంగా చిరాకు కలిగించి ఆ గ్రహానికి లాగగల పరిస్థితులు కొన్ని ఏర్పడుతవి. ఉన్నంతలో తృప్తిపడి యుండడం అవసరం— విద్యా విజ్ఞాన సంపాదకులకు 29 నుండి అనుకూల పరిస్థితులు ఏర్పడుతవి. వారాంతంలో ఆర్థిక పరిస్థితి కొంత కుదుటు పడుతుంది. 28, 2, 3 తేదీలలో చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)
ఈ వారంలో రవి, శుక్ర, గురులు అనుకూలురు. ఉద్యోగ వృత్తుల్లో కొంత వెనుకబాటు ఏర్పడినా సర్దుకో కలుగుతారు. అభివృద్ధి ప్రయత్నాలలో అడుగు ముందుకు పడదు. పరిస్థితులు ఎక్కువగా సామర్థ్యమీద ఆధారపడి ఉంటవి. వ్యాపారం, స్పెక్యులేషన్ లాభించవు. ఇతరుల మాటలను నమ్మి ఉన్న హామాను దుర్వినియోగం చేయవద్దు. 27, 30, 1ల్లో చేయుప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర, 1 వ పాదం)
ఈ వారంలో శుక్రుడు మాత్రం అనుకూలుడు. ముఖ్య గ్రహస్థితి అన్ని విధాల జాగ్రత్తను హెచ్చరిక చేస్తుంది. పట్టుదలగా కార్యదీక్షా లేదే ఏ ప్రయత్నమూ నెరవేరదు. వాతావరణ పరిస్థితులు సరిపడవు. జనసమ్మర్దం, ప్రయాణాలు దూరప్రదేశాలకు దూరంగా ఉండడం మంచిది. సాహస వ్యాపారాలూ, జూదాలూ లాభించవు. అకారణ కలహములూ, బంధువులవల్ల కష్టములూ మొదలగునవి కలుగును. 30, 1 తేదీలలో ద్రవ్య నష్టం, కష్టం, 29, 28 కార్యసిద్ధి శుభవార్త.

కన్య (ఉత్తర 2, 3, 4, పాదాలు హస్త, చిత్త, 1, 2, పాదాలు)
ఈ వారంలో కుజ— గురు— శుక్రులు, శనులు అనుకూలురు. చెప్పుకో దగిన మార్పు లేమీ ఉద్యోగ వృత్తుల్లో కలుగవు. చాలా కాలంగా ఎదురు చూస్తూ ఉన్న ద్రవ్యానుకూలత కలుగుతుంది. బంధువులూ— మిత్రుల వల్ల కలుగుతూ ఉండిన ఉద్రిక్తత తగ్గుతుంది. ఖర్చులకు మితియుండదు. కాని ఆదాయమునకు నూతన మార్గములు దొరుకుతవి. ఆరోగ్యం క్రిందటికన్న మేలుగాఉంటుంది. చిత్తివారు మాత్రం కొంత జాగ్రత్తను వారాంతంలో చూపవలసి ఉంటుంది.

తుల (చిత్త 3, 4, పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)
ఈ వారంలో కుజుడూ 28 వరకు బుధుడూ 30 నుండి శుక్రుడూ అనుకూలురు. చేయదలచుకొన్న ప్రయత్నాలు అంత సులభంగా నెరవేరవు. కాని బుద్ధిబలమూ— శక్తి సామర్థ్యాలను వికసింప చేయగల అవకాశాలు ఏర్పడుతవి. అన్ని విధాల తెలివి తేటలను వినియోగించి సూక్ష్మ బుద్ధితో ప్రవర్తించవలసిన కాలము. కోర్టు వ్యవహారాలలో కొంత నష్టం కలిగినా తెలివైనవులు చేసికొనడం మేలనిపిస్తుంది. 30 నుండి చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)
ఈ వారంలో రవి, బుధ, గురులూ 29 వరకు శుక్రుడూ అనుకూలురు. పరిస్థితులు ఇరువైపులా ఉంటవి. జాగ్రత్తగా ప్రవర్తిస్తే గౌరవం ప్రతిష్ఠలకు లోటుండదు. కాని ప్రబలమైన వ్యతిరేక సంఘటనలను ఎదుర్కొనవలసి ఉంటుంది. బిడ్డలను గురించి చేసే ప్రయత్నాలు ఎక్కువ అనుకూలంగా ఉంటవి. నాల్గవరాశి గ్రహస్థితి స్వాస్థ్యాన్నివ్వవు. పైగా యప్పువారు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగానే ఉండవలె. 2, 3ల్లో చేయు ప్రయత్నాలనిర్విఘ్నంగా నెరవేరుతవి.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)
ఈ వారంలో రవి, శుక్ర, శనులూ 30 నుండి బుధుడూ అనుకూలురు. శుభాధికృత గల విశ్రమ ఫలం ఈ వారంలో జరుగుతుంది. శ్రమతోబుద్ధిబలాన్నిఉపయోగించుకొను కొలదీ మేలు కలుగుతుంది. వార మధ్యమంలో ఆరోగ్యం, కొంత తగ్గవచ్చు. శ్రమతో పైకి రాగల మంచి అవకాశాలు దొరుకుతవి. తాత్కాలిక అల్పఫలానికి ఆశించవద్దు. దూర దృష్టితో మెలగండి. 27 అన్ని ప్రయత్నాలకూ అనుకూలమైనది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)
ఈ వారంలో గురు వూ — 30 నుండి శుక్రుడూ అనుకూలురు. చేయదలచుకొన్న ఏ పనీ నెరవేరక పోవడం— ఆశతో కూడిన అంతులేని కాల హరణం వల్ల విసుగు కలుగుతుంది. గురుదేవుని అనుగ్రహం వల్ల విషమ సమస్యలను కొంత విడదీయ కలుగుతారు. స్వబుద్ధిపై ఆధారపడి జాగ్రత్త పడడం వల్ల కొంత మేలు కలుగుతుంది. 28, 29 ల్లోని పరిస్థితులు కొంత మేలుగా ఉంటవి. వారాంతంలో అత్యంత జాగ్రత్త అవసరం. స్పెక్యులేషన్, పెట్టుబడులూ మానడం మంచిది.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3, పాదాలు)
ఈ వారంలో కుజుడూ, 29 నుండి బుధుడూ అనుకూలురు. ప్రస్తుత గ్రహచలనం ఈ రాశివారికి మానసికంగా శారీరకంగా విశ్రాంతి నివ్వదు. 29 బుధ రాశి చలనం నుండి పరిస్థితులు శనిలో నుండి పొగలోనికి వచ్చిన ట్లుంటవి. ఇతరులకు జవాబు చెప్పవలసి ఉంటుంది. ఆరోగ్యం తిన్నగా ఉండదు. ఉద్యోగం—వరుంబడి యుద్ధాతధంగా ఉన్నా అవసరాలకు ఆదుకో గలిగినంత చేత యుండదు. మంచి కాలానికి పోర్చి యుండడం అవసరం. 30, 1 లో చేయు ప్రయత్నాలు కొంత అనుకూలం అవుతవి.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)
ఈ వారంలో 28 వరకు బుధుడూ— 29 వరకు శుక్రుడూ అనుకూలురు. వారం ప్రథమంలోనే ముందు సూచనలు అగపడుతవి. చాలా మెలకువతో గుంభనగా మెలగవలసిన సమయం. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా గౌరవ మర్యాదలకు దెబ్బ తగులవచ్చు. ఈ రాశి రేవతి వారికి అటు రాహువూ, ఇటు కేతువుల వేధ సాహసాలకు పురి కొల్పవచ్చు, అత్యంత జాగ్రత్త అవసరం. 2, 3 తేదీలలో చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

చలన చిత్ర వార్తలు

ఆలయ ఫిలిమ్సు

వీరు నిర్మిస్తున్న అపరాధ పరిశోధక చిత్రానికి సెప్టెంబరు 16వ స్యూటింగ్ స్టూడియో నిలో ప్రారంభోత్సవం జరిగింది. మొదటి షాట్‌లో జగ్గయ్య — కృష్ణకుమారి పద్మనాభం సాల్గొన్నారు. మరో సెట్‌లో ప్రభాకర రెడ్డి, గీతాంజలి, మరొకరిత షూటింగు జరిగింది. దాదాపు సదేళ్లుగా చిత్ర పరిశ్రమకు దూరంగా వుంటూ వచ్చిన పాతకాపు కథా నాయకుడు శ్రీ పి. హెచ్. నారాయణరావు ఈ చిత్రంలో ఒక స్థిరదార పాత్రను ధరిస్తున్నారు. నిర్మాత : ఎం. కె. రెడ్డి, దర్శకుడు : కె. హేమాంబర ధరరావు, రచన : పినిశెట్టి, సంగీతం : అశ్వత్థామ, పాటలు : దాశరథి; నారాయణరెడ్డి. ఇందులో బాలయ్య, స్వర్ణ ప్రభృతులు నటిస్తున్నారు.

తేనెమనసులు

బాబూ మూవీస్ వారి ఈ సరికొత్త సటీనటుల చిత్రం ఇప్పుడు కలర్‌లో నిర్మించ బడుతున్నది. కథరులో తీసే మొదటి తెలుగు సాంఘిక చిత్రం ఇదే. డిసెంబరు ఆఖరులోగా పూర్తి చేయాలని నిర్మాతల సంకల్పం. నిర్మాత : పి. సుందరం, దర్శకుడు : అదుర్తి సటీనటులు : సంధ్యారాణి, రోజారాణి, సుకన్య, రాధా కుమారి, వాణిబాల, పుష్ప కుమారి, రామమోహన్, కృష్ణ, కోనేశ్వరరావు, ఎం. వి. చలపతిరావు, జి. యస్. ఆర్. మూర్తి, సంగీతం కె. వి. మహదేవన్, కథ : అదుర్తి, ఆత్రేయ ముళ్ళపూడి, మాటలు : ఆత్రేయ, పాటలు : ఆత్రేయ, సహాయ దర్శకుడు : కె. విశ్వనాథ్.


"భక్తరామదాసు"లో నాగయ్య.

"పుణ్యభూమి"

అనేక డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించి రాష్ట్రపతి పుస్కారాలను పొందిన శ్రీ యస్. కల్యాణరావు అండ్ కంపెనీవారు "పుణ్యభూమి" అనే పౌరాణిక చిత్రం, భారీ ఎత్తున, నిర్మించబూనికి పూనుకున్నారు. కథా సంవిధానాన్ని, నిర్మాత శ్రీయస్. దుర్గారావు సమకూర్చగా, సంభాషణలు — పాటలు శ్రీ వీటూరి వ్రాస్తున్నారు, సంగీతం : శ్రీ టి. వి. రాజు సమకూర్చుతారు. ఆర్ట్ — సబ్జెక్టు : స్టూడియో కేత, నృత్యం : శ్రీ వి. జె. శర్మ, ఇందులో ఒక ప్రధానపాత్ర విద్వాన్ శ్రీ మల్లాది నటించుతారు. ఇతర పాత్రలకు శ్రీ కాంతారావు, రాజనాల, ముక్కామల, రామకృష్ణ, పరనాథ్ లు ఎన్నికైనారు. స్త్రీ పాత్రలు ఇంకా ఎన్నుకోలేదు. ఈ చిత్రం షూటింగు అక్టోబరు 14వ వారం "విజయవాడ"లో "అవుట్ — డోర్"తో ప్రారంభమవుతున్నది. ఈ చిత్రానికి దర్శకత్వం : శ్రీ యస్. దుర్గారావు.

'వివాహ బంధం'

భరణి పిక్చర్స్ వారు 'సాత్ పాకే బాంధా' బెంగాలీ చిత్రం ఆధారంగా తెలుగులో నిర్మించిన వివాహబంధం సెన్సార్ అయింది. నిర్మాతలు ఈ చిత్రాన్ని అక్టోబరు 2వ వారంలో విడుదల చేయుటకు సన్నాహాలు గావిస్తున్నారు.

వాలుగే వాలుగు పాటలు గల ఈ చిత్రానికి శ్రీమతి భానుమతి సంగీత సర్వపేక్షణ ప్రత్యేక ఆకర్షణ, శ్రీ యం. టి. శ్రీనివాస్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రంలో యస్. టి. రామారావు, భానుమతి, వాసంతి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, హేమలత, సూర్యకాంతం, నాగయ్య, బాలయ్య మున్నగువారు నటించారు. నిర్మాత, దర్శకుడు— రామకృష్ణ.

లలితశ్రీ పిక్చర్సు

శ్రీశైల మహాక్షేత్రంలో 'ఆంధ్రప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాలు' అనే లలితశ్రీ పిక్చర్సు వారు తీసే చలన చిత్రానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజయదశమి నాడు ప్రారంభోత్సవం చేస్తారని దర్శకులు శ్రీ రమణమూర్తి తెలియజేశారు. ఈసంస్థ కార్యాయానికి దేవాదాయమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య హైదరాబాదులోని పాతమంత్రి సీటులో 23 ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

ప్రసాద్ ప్రొడక్షన్సు

తెలుగులో ఇదివరలో విడుదలయిన నిత్యకల్యాణం పచ్చతోరణం చిత్రాన్ని వీరు హిందీలో తీస్తున్నారు. అశోక్ కుమార్, బీనారాయ్, తనూజా, నటిస్తున్నారు. దర్శకత్వం : ప్రసాద్. నవంబరులో బొంబాయిలో షూటింగు ప్రారంభిస్తారు. ఇది టెక్నిమన్ కలర్ చిత్రం.

ఇదే సంస్థ ఒక మరో కథ ఆధారంగా తెలుగులోను, తమిళంలోను చిత్రాలు తీయ నున్నది. రెండూ టెక్నిమన్ కలర్ వచ్చే నెలలో నైనిటాల్‌లో అవుట్‌డోర్‌తో షూటింగు ప్రారంభమవుతుంది.

జయభేరి పిక్చర్సు

వీరు జానపద చిత్రం నిర్మిస్తున్నారు కాంతారావు, బాలయ్య, రాజసులోచన, సత్యనారాయణ, బాలకృష్ణ, శ్యామలరావు, నటిస్తున్నారు. దర్శకత్వం : పి. ఎస్. రావు, సంగీతం : పెండ్యాల, మాటలు — పాటలు : ఆరుద్ర, నిర్మాతలు : టి. రంగారావు అండ్ టి. త్రివిక్రమరావు. భర లో సుశీల పాడగా ఒక పాట రికార్డింగు జరిగింది.

రవీంద్ర ఆర్టుప్రొడక్షన్సు

ఈ సంస్థ తమ రెండవ చిత్రాన్ని హైదరాబాదులో తీయ నున్నది. నాగేశ్వరరావు — కృష్ణకుమారి నటిస్తున్నారు. డిసెంబరులో సెట్స్‌పై కెళ్లవచ్చు. నిర్మాత : తమ్మారెడ్డి కృష్ణమూర్తి. దర్శకుడు : వి. మధుసూధనరావు.

పి. ఏ. పి. చిత్రం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సువారు నాగేశ్వరరావు, కృష్ణకుమారి, సావిత్రిలతో ఒక చిత్రం తీయ నున్నారు. కథ : యద్దనపూడి సులోచనారాణి, దర్శకత్వం : కె. ప్రత్యగాత్మ, నిర్మాత : ఎ. వి. సుబ్బారావు.

* * *

జనవరిలో భారత దేశంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవాన్ని సోవియట్ స్థాయిలో జరిగే ఉత్సవంగా గుర్తిస్తూ నిర్మాతల సంఘాల ప్రపంచ సమాఖ్య ఒక నిర్ణయం చేసింది.

అమెరికాకు భారతీయ చలన చిత్రాలు

'ఇండియన్ మోషన్ పిక్చర్సు' ఎగుమతి సంస్థవారు నలుగురు సభ్యుల బృందాన్ని అమెరికాకు పంపిస్తున్నారు. వీరు అదేశానికి మన చిత్రాల ఎగుమతి అవకాశాలను పరిశీలిస్తారు. వీరి ప్రయాణ ఖర్చులను కొంత వరకు ప్రభుత్వం భరిస్తుంది.

* * *

కేరళలో ప్రఖ్యాత కథకళి నృత్య శిక్షణ కేంద్రంగా పేరు గాంచిన 'చెరుతురుతి'లో త్వరలో ఒక విహార యాత్రికి విశ్రాంతి భవనం నిర్మాణం కాబోతున్నది. దీనికి రు. 137 వేలు ఖర్చవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రు. 68600 భరిస్తుంది.

సంపూర్ణ దక్షిణదేశ యాత్రలు
9-10-64 వ తేదీ నుండి
విజయవాడ - సర్వారావుపేటల నుండి
టూరిస్టు క్యారేజులు బయలుదేరును.
వివరములకు: ఆంధ్రా ట్రావెల్ సర్వీస్
గాంధి నగరం — విజయవాడ-3.

మేము ప్రచురించిన
శాంతి, రొమాంటిక్, డిటెక్టివ్, పిల్లలకథ, మిథుల, సస్పెన్స్ నవలల కొట్లాగుకు నోడి వాయండి.
భానోదయ పబ్లికేషన్స్
మద్రాసు-తిరుపతి
B.R.P.

విడుదలయింది
కథానాయకుడు
సావిత్రి సచిత్ర జీవిత చరిత్ర
రచన : జి.వి.జి
రెండు వైపుల చక్కని త్రివర్ణ ముఖ చిత్రంతో
లోపల మూడు పాటలతో
అత్యంత ఆకర్షణీయంగా తయారయింది. వెంటనే మీకు కావలసిన కాపీలకు ఆర్డరు చేయండి. వెల 125 P.
భగవాన్ పబ్లికేషన్స్-మద్రాసు-24

ఆంధ్రప్రజలకు విజయదశమి కానుక! గొప్ప వేడుక!!

వినోద భరితమైన కథ
ఉక్కిరి బిక్కిరి చేసే సస్పెన్స్
గిలిగింతలుపెట్టే ప్రేమసన్నివేశాలు
అద్భుతమైన మల్లయుద్ధాలు గల
తెలుగు చిత్రం.....
దేవిక్, యం.జి.రామచంద్రన్
పి.యస్.వీరప్ప...అశోకన్
యం.ఆర్. రాధా...
శ్రీకృష్ణన్ పిక్చర్స్ సమర్పించు హరిహరన్ ఫిల్మ్స్ వారి
వాంగబంగారం
రచన: అనిసెట్టి. సంగీతం: సత్యం. నిర్మాత: పి.యస్.వీరప్ప. దర్శకత్వం: బి.ఎస్.రెడ్డి, వి.ఎస్.ఎస్.స్వామి
ఆంధ్రా, నైజాం: ఇంటర్‌నేషనల్ పిక్చర్స్ విజయవాడ. ✦ సీడెడ శ్రీబాలాజీ పిక్చర్స్ గుంటూరు
SUVARNA

మిత్రుల సహాచర్యము....
సీత చదివే క్రొత్త కట్టుకథలు—
కుర్ట్ ఇష్టంగా చదివినవే

జర్మనీ దేశంలో 100 సంవత్సరాల పైబడి అక్కడ పిల్లల అభిమాన పాత్రమైన గ్రిమ్ కట్టుకథలు నేడు వాటి మూలంలోని మనోహరత అద్భుత చమత్కృతి భారతదేశపు బాలబాలికలకు అందజేస్తూ హిందీలోకి అనువదింప బడ్డాయి. ఈ రెండు దేశాలమధ్య సంవత్సరాల తరబడి అభివృద్ధి పొందుతూ వస్తున్న మైత్రీ పొహార్దాలకు ఇది మరొక నిదర్శనము.
ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ

విడిచిత్రకి రు 2-00 గం॥. చొప్పున, రిజిస్టర్డ్ పోస్టులో పంపిస్తాం! వి.పి.పద్ధతి లేదు!!
B.R.P.

"భక్తరామదాసు"లో నాగయ్య, నాగేశ్వరరావు, ప్రభృతులు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లు దాఖ్లికేటులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి 6-10-64 తేదీ సా॥ 4 గంటలలోగా చేరుట్లుగా కోరబడుచున్నవి. ఇతర వివరములను తిరుపతి దేవస్థానము సివిల్ ఇంజనీరుగారిదండి తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	అంచనా మొత్తము	ధరావతు సొమ్ము డిపాజిట్టు	పూర్తి చేయుటకు వ్యవధి	టెండరు డాక్యుమెంటు ఖరీదు
		రు.	రు.		రు.
1.	తిరుచానూరు తూర్పు, ఉత్తర మాడ వీధులకు (సీలవలుపు)4" మందం రాతి బండలు పఱుచుట	25,000	1,165	3 నెలలు	2
6.	తిరుచానూరు రోడ్లుకు కంకరవేయుట, అస్ఫాల్ట్ చేయుట, కాంక్రీటు చేయుట.	45,000	ప్రథమ ధరావతు రు. 1,020 అధనపు ధరావతు రు. 1,020	4 నెలలు	2

తిరుపతి 19-9-64
(సం) బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone: Madras:22244 & 21747 Hyderabad: 42703.